ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 132 పేజీలు : 10+4 వెల : 6.50

మరో 2, 3 రోజుల్లో రాష్ట్రంలోకి నైరుతి 3లో

ఎన్నో అవరోధాలు ఎదుర్కొంటున్నా: గవర్నర్

# 'చేతి'లోకి 'బలగం'!

## బిఆర్ఎస్, బిజెపి నుంచి కాంగ్రెస్ వైపు చూస్తున్న అసంతృప్త నేతలు



### కోమటిరెడ్డి ఇంట్లో పొంగులేటి, జూపల్లి చర్చలు

### మల్లు రవితో దామోదర్‌రెడ్డి, మేఘారెడ్డి భేటీ

### బెంగళూరు, హైదరాబాద్‌లో నేతలు బిజీబిజీ

### అధిష్ఠానంతో సంప్రదింపుల్లో కొందరు సీనియర్ నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్11:** తెలంగాణ కాంగ్రెస్‌లో చేరికలు క్లైమాక్స్ దశకు చేరుకున్నాయి. ఇటు బిజెపి నుంచి, అటు బిఆర్ఎస్ నుంచి అసంతృప్త నేతలు అంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. శనివారంనాడు మహబూబ్‌నగర్‌లో అదే రోజు సాయంత్రం బెంగుళూరులో ఆదివారంనాడు హైదరాబాద్‌లో వరుస సమావేశాలతో కాంగ్రెస్‌లో చేరే నేతలు బిజిబిజీగా ఉన్నారు. అసలే ప్రాధాన్యల లేకపోవడం వల్ల సొంత పార్టీకి గుడ్‌బై చెప్పి బయటి కొచ్చాం, ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరితే ఎలా ఉంటుంది? ఇలా అన్ని విషయాలు అచితూచి మరీ అడుగులేస్తున్నారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్‌లో చేరికపై దాదాపు క్లారిటీ వచ్చింది. ముహూర్తం ఫిక్స్ చేసుకోవడంలో తర్జనభర్జన పడుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే, తెలంగాణ రాజకీయాలు బెంగుళూరు చేరుకున్నాయి. తెలంగాణ రాజకీయాలు బెంగుళూరుతో సంబంధం ఏర్పడటం గమనార్హం. రెండు రోజులుగా కాంగ్రెస్‌లో చేరికలకు సంబంధించి కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇదే సమయంలో పాలమూరు నేత, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడం దాదాపు ఖాయం అయిపోయింది. శనివారంనాడు మహబూబ్‌నగర్ కీలక నేత మాజీ ఎంపీ మల్లురవితో జూపల్లి కృష్ణారావు, దామోదర్‌రెడ్డి, మరో నేత ఎంపీపీ మేఘారెడ్డి సమావేశమై కీలక మంతనాలు జరిపారు. పార్టీలో చేరితే ఇచ్చే ప్రాధాన్యత విషయాలపై ఉమ్మడి పాలమూరు జిల్లా నేతలు మల్లుతో చర్చించారు. అనంతరం అక్కడ్నుంచి నేరుగా బెంగుళూరుకు పిలుపు రావడంతో టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డితో కలిసి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు వెళ్లారు. వీరితో పాటు కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, ఆయన కుమారుడు రాజేష్ కూడా ఉన్నారు. అయితే బెంగుళూరు వేదికగా తెలంగాణ నేతలు కీలక భేటీలు జరుగుతుండటం,దీనికంతటికి కర్ణాటక కాంగ్రెస్ ట్రబుల్ షూటర్, డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌తో సమావేశం కావడం కీలక పరిణామమే. మొత్తం డికె సమక్షంలోనే చర్చలు జరిగాయి. అనంతరం ఈపరిణామాలన్నింటినీకాంగ్రెస్ హైకమాండ్‌తో ≫2

# నేటి నుంచే బడులు



## స్కూళ్లకు చేరిన పుస్తకాలు.. యూనిఫామ్స్

### 20 నుంచి విద్యార్థులకు రాగి జావ

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో నేటి(సోమవారం) నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. 50 రోజుల వేసవి సెలవుల అనంతరం సోమవారం నుంచి పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు అన్ని రకాల యాజమాన్యాలకు చెందిన పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 3 నుంచి 9 వరకు జరిగిన బడి బాటలో 1,36,537 మంది కొత్తగా ప్రభుత్వ పాఠశాలలోలన ప్రవేశాల పొందారు. ప్రతి ఏడాది విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్న పాఠ్యపుస్తకాలు.. కొత్త యూనిఫామ్స్ పాఠశాలలకు చేరాయి. సోమవారం నుంచి ప్రారంభం కానున్న స్కూల్స్‌లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతోపాటు కొత్త యూనిఫామ్స్‌ను కూడా సరఫరా చేయనున్నారు. పాఠ్యపుస్తకాలకు సంబంధించి ఇప్పటికే 87 శాతం బుక్స్‌ను జిల్లాలకు పంపించారు. ఈ నెల 20 లోపు మిగిలినవి కూడా జిల్లాలకు చేరుస్తామని టెక్స్ట్‌బుక్స్ ప్రెస్ డైరక్టర్ శ్రీనివాసాచారి తెలిపారు. మే 15 నుంచి సేల్ కాంపోనెంట్‌కు సంబంధించిన పాఠ్యపుస్తకాలను మార్కెట్‌లో అందుబాటులో ఉంచారు. ఇకకొత్త యూనిఫామ్స్‌కు సంబంధించిన సోమవారం మొదటి రోజు పాఠశాలలు ప్రారంభం అయిన రోజే చాలా వరకు ఒక జత కొత్త ≫2

# మోడీతో రాజ్యాంగానికి ప్రమాదం



ఆదివారం ఖమ్మం ప్రజాగర్జనలో మాట్లాడుతున్న నారాయణ

### సిపిఐ జాతీయ హోదా రద్దు వెనుక పెద్ద దురుద్దేశమే ఉంది

### అవకాశ వాదులకు బుద్ధి చెప్పాలి

### ప్రజాగర్జన సభలో కెసిఆర్, మోడీపై మండిపడ్డ ఎర్రదండు

### సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభలో నారాయణ

**కొత్తగూడెం, జూన్ 11 - ప్రభాతవార్త:** లెక్కలతో రాజకీయ సఖ్యత సాధ్యం కాదని, పరస్పర సహకారం అన్నింటికీ మించి అవగాహన ముఖ్యమని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.రాయాన అన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడే క్రమంలోనే బీఆర్ఎస్‌కు మద్దతు పలికామని, ఐక్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత కేసీఆర్‌దే అన్నారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన ప్రజాగర్జన బహిరంగ సభ విజయవంతం అయింది. ఈ సభకు లక్షకు పైగా తరలివచ్చారు. సభా ప్రాంగణమైన ప్రకాశం స్టేడియం ≫2

# కళ్లను పొడిచి.. గొంతు కోసి యువతి దారుణ హత్య

**పరిగి రూరల్, జూన్ 11 ప్రభాతవార్త:** ఓ యువతి దారుణ హత్యకు గురైన సంఘటన వికారాబాద్ జిల్లా పరిగి మండలము కాళ్లాపూర్ గ్రామములో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి కాళ్లాపూర్ గ్రామానికి చెందిన శిరీష (19) ఇంటర్‌మీడియట్ పూర్తి చేసి వికారాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో నర్సింగ్ చదువుతుంది. శనివారం రాత్రి ఇంటి నుండి బయటకు వెళ్లిన ≫2

# గ్రూప్-1 ప్రిలిమ్స్‌కు 13% తగ్గిన అభ్యర్థులు



### గతం కంటే కఠినంగా ప్రశ్నపత్రం

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. గతంలో నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ ప్రశ్నాపత్రం కంటే ఈ సారి కఠినంగా వచ్చినట్టు అభ్యర్థులు చెబుతున్నారు. హాజరు శాతం కూడా గతం కంటే తగ్గింది. గత ఏడాది అక్టోబర్‌లో నిర్వహించన పరీక్షకు 75 శాతం ప్రిలిమినరీ పరీక్షకు హాజరు కాగా.. ఆదివారం జరిగిన పరీక్షకు 61.37 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. మెయిన్స్‌కు అర్హత ఇవ్వడానికి ≫2




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes consumer offer, retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on select models/variants. *Terms and conditions apply. Creative Visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass shade on the vehicle is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Cumulative sales. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Maruti Suzuki Subscribe is available in Hyderabad only. Above offer is valid till 30th June 2023.



సివిల్ సర్వీసెస్ శిక్షణా కేంద్రాల్లో మౌలిక వసతులు, ఉత్తమ శిక్షణా విషయాలపై న్యూఢిల్లీలో ఆదివారం మొదటిసారి నిర్వహించిన 'నేషనల్ ట్రైనింగ్ కాంక్లేవ్'లో పాల్గొన్న ప్రధాని మోడీ

# ప్రిలిమ్స్‌కు 13% తగ్గిన అభ్యర్థులు

≫ గతంలో మాదిరిగానే కటాఫ్ మార్కుల ఆధారంగానే మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. గ్రూప్-1 ప్రిలిమినరీ ప్రశ్నాపత్రం కఠినంగా ఉన్నప్పటికీ సివిల్స్‌కి ప్రిపేర్ అయ్యే వారు 90 శాతం మార్కులను సాధించుకునే అవకాశం ఉన్నట్టు పరీక్షకు హాజరైన అభ్యర్థులు చెబుతున్నారు. ప్రిలిమినరీ పరీక్షకు లేటుగా వచ్చిన అభ్యర్థులను కొన్నిచోట్ల పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించ లేదు. పరీక్ష ఉదయం 10.30 గంటల నుంచి 1 గంటల వరకు జరిగింది. ఉదయం 8.30 గంటల నుంచి 10.15 గంటల వరకు పరీక్షా కేంద్రం లోనికి అనుమతించారు. 10.15 తరువాత వచ్చిన కొందరిని అధికారులు అనుమతించ లేదు. పరీక్షలకు చంటి బిడ్డలతో కొందరు తల్లులు హాజరయ్యారు. పరీక్షా కేంద్రానికి వచ్చిన తరువాత వారి బిడ్డను తమ భర్త, కుటుంబ సభ్యులకు అప్పగించి పరీక్షకు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను గత ఏడాది అక్టోబర్ 16న నిర్వహించిన సంగతి తెలిసిందే.. అయితే ఆ తరువాత గ్రూప్-1 ప్రశ్నాపత్రాలతోపాటు టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన మరికొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు లీకు కావడంతో అక్టోబర్‌లో నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేసి.. తిరిగి ఆదివారం(జూన్ 11)న నిర్వహించారు. పరీక్షాకేంద్రాలకు ఆలస్యంగా వచ్చిన వారిని లోనికి అనుమతించడం తప్ప మరే ఇతర ఘటనలు జరగకుండా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ప్రకటించింది. పరీక్షను పకడ్బందీగా నిర్వహించడానికి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) పకడ్బందీ చర్యలు చేపట్టింది. పరీక్షను ఓఎంఆర్ విధానంలో నిర్వహించింది. పరీక్షల నిర్వహణకు జిల్లా కలెక్టర్లను జిల్లా అథారిటీగా, అడిషనల్ కలెక్టర్లను చీఫ్ కోఆర్డినేటింగ్ అధికారులుగా నియమించారు. గతంలో నిర్వహించిన పరీక్షా కేంద్రాల కంటే ఈసారి తగ్గించారు. గత ఏడాది అక్టోబర్ 16న నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు 1019 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఈ సారి 994 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 33 జిల్లాల్లోనూ నిర్వహించారు. మొత్తం 503 పోస్టులకు గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది ఏప్రిల్‌లో జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌కు 3,80,081 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో అక్టోబర్‌లో జరిగిన ప్రిలిమినరీ పరీక్షకు 2,86,051 మంది(75శాతం) హాజరయ్యారు. ఆదివారం జరిగిన ప్రిలిమినరీ పరీక్షకు 3,80,081 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2,33,248 మంది(61.37శాతం) పరీక్షలకు హాజరయ్యారు.

## నేటి నుంచే బడులు

≫ యూనిఫామ్‌ను ఇవ్వనున్నారు. కొన్ని జిల్లాల్లో రెండు జతల యూనిఫామ్స్‌ను కూడా ఇవ్వడానికి సిద్ధం చేసినట్టు తెలిసింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 25,26,907 మంది విద్యార్థులకు రూ. 150 కోట్లతో ఒక్కో విద్యార్థికి రెండేసి జతల యూనిఫామ్స్‌ను అందించనున్నారు. రాష్ట్రంలోని 28,606 ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలల్లో సుమారు 25,26,907 మంది విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారు. ఇక 11వేల ప్రైవేటు స్కూల్స్‌లో సుమారు 31 లక్షల మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. ఈ నెల 20నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అల్పాహారంగా రాగి జావను అందించనున్నారు. రాష్ట్రంలోని 28,606 పాఠశాలల్లోని 25,26,907 మంది విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. ఈ ఏడాది కొత్తగా రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న 16,27,457 మంది విద్యార్థులకు మూడేసి చొప్పున వర్క్ బుక్స్‌ను, 6నుంచి10వ తరగతి వరకు చదువుతున్న 12,39,415 మంది విద్యార్థులకు సబ్జెక్టుకు ఒక్కో నోట్ బుక్‌ను అందించనున్నారు. రాష్ట్రంలోని 20వేల మంది ఉపాధ్యాయులకు లాప్‌ట్యాప్‌లను అందించనున్నారు.

## యువతి దారుణ హత్య

≫ శిరీష తిరిగి ఇంటికి కార పోవడంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించారు. ఆదివారం ఉదయం గ్రామ శివారులోని నీటి కుంటలో రక్తపు మరకలతో మృత దేహం కనిపించింది. దీంతో కుటుంబ సభ్యులను పర్గి పోలిసులకు పిర్యాదు చేశారు. ఎస్ఐ విఠల్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. దుండగులు యువతిని దారుణంగా ఇనుప రాడ్‌లతో కళ్లను పొడిచి గొంతు కోసి హత్య చేసి ఉంటారని పోటిసులు బావిస్తున్నారు. ఈ విషయంపై పరిగి డిఎస్‌పి కరుణసాగర్‌రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. హత్యపై దర్యాప్తు చేసి పూర్తి వివరాలు సేకరించి త్వరలో వెల్లడిస్తామని తెలియజేశారు.

# 'చేతి'లోకి 'బలగం'!

≫ చెప్పి డికె, రేవంత్ సంప్రదింపులు జరిపారు. ఇప్పటికే జూపల్లి, పొంగులేటి, దామోదర్‌ల చేరిక కాంగ్రెస్‌లోకి అని తేలిపోయింది. మరో రెండు రోజుల్లో ఈ ముగ్గురూ మీడియా ముందుకు వచ్చి కాంగ్రెస్ కండువా కప్పుకోవడంపై అధికారిక ప్రకటన చేయబోతున్నట్లు సమాచారం.

ఆదివారం ఇలా....

బెంగుళూరు సమావేశం ముగిశాక ఆదివారంనాడు హైదరాబాద్ వేదికగా కాంగ్రెస్ నేత సీనియర్ నేత, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారాబు భేటీ అయ్యారు. కాంగ్రెస్‌లో చేరే ముందు పార్టీ ముఖ్యనేతలను ఒక్కొక్కరిగా జూపల్లి కలుస్తున్నారు. కోమటిరెడ్డి నివాసానికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుతో పొంగులేటి కలిసి వచ్చారు. కోమటిరెడ్డితో చర్చలు చేశారు. అయితే మీడియా ఉండటంతో పొంగులేటి ముఖం చాటేసి వెళ్లిపోయారు.

సమావేశం అనంతరం జూపల్లి, శ్రీధర్, కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. 'టీ తాగడానికి మాత్రమే కోమటిరెడ్డి దగ్గరికి వచ్చాను. ఏ పార్టీలో చేరుతానో ఇంకా డిసైడ్ అవ్వలేదు. త్వరలోనే నిర్ణయం తీసుకుంటాను' అని జూపల్లి చెప్పారు. తాజా పరిణామాలు చూస్తుంటే... మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ గూటికి చేరడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. అనేక తర్జనభర్జనలు, చర్చల నడమ కాంగ్రెస్‌లో చేరేందుకు ఈ ఇద్దరు నేతలు మొగ్గు చూపిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా కె.దామోదర్‌రెడ్డి, పొంగులేటి, జూపల్లిని తమ పార్టీ చేర్చుకునేందుకు ఆసక్తి చూపిస్తోంది. వారికి పార్టీలో తగిన ప్రాధాన్యమివ్వడానికి కూడా సానుకూలంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. సునీల్ కనుగోలుతో జరిగిన చర్చల్లో, అభ్యర్థులు, నియోజకవర్గాల అంశాలు కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం.

**కోమటిరెడ్డి ఏమన్నారంటే...**

'నల్లగొండలో జూన్ 18 లేదా 19న ప్రియాంక గాంధీ సభ ఉంటుంది. ప్రియాంక సభ తర్వాత కాంగ్రెస్ ఎలా ఉంటుందో చూడండి. వైస్ షర్మిల పార్టీలోకి వస్తే మాకు మంచిదే. జూపల్లి నేను పాత మిత్రులం, కాంగ్రెస్‌లోకి వస్తే బాగుంటుందని జూపల్లికి నేను చెప్పాను. క్షేత్ర స్థాయిలో మా పార్టీ బలం చూసి కెసిఆర్ భయపడుతున్నారు. మా ప్రభుత్వం రాగానే ప్రజా దర్బార్ నిర్వహిస్తాం. జగదీశ్వర్‌రెడ్డి హైట్ ఎంత ఉంది? ఆయన ఏం మాట్లాడుతున్నారు? నేను శ్రీధర్‌బాబు ఎలా ఉన్నాం? జగదీష్‌రెడ్డి ఎలా ఉన్నాడు? మేం ప్రజల నుంచి వచ్చిన నాయకులం. జగదీష్‌రెడ్డి లాంటి వాళ్లు ఈ రోజు ఉంటారు... రేపు పోతారు' అని కోమటిరెడ్డి మీడియాకు వెల్లడించారు. మరోవైపు శ్రీధర్‌బాబు మాట్లాడుతూ వైస్ షర్మిల, డికె శివకుమార్‌లు వ్యక్తిగత పరిచయంతో కలిశారని, చేరికల విషయంలో అధిష్ఠానందే తుది నిర్ణయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లేదని కెసిఆర్ ఉద్దేశ్యపూర్వకంగానే ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



వారణాసిలో ఆదివారం జరిగిన జి-20 సదస్సులో కళాకారుల డోలు వాయిస్తున్న జపాన్ విదేశీ వ్యవహారాల మంత్రి టకెయ్ షన్‌కేసుకే

## వారం - వర్జ్యం

**12-6-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
నవమి మ.01-24; ఉత్తరాభాద్ర 04-49
వర్జ్యం రా.04-20 ల
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** వృథా కాలక్షేపం చేస్తారు. మానసిక ఆందోళన చెందుతారు.

**కర్కాటకం:** వివాదాలకు దూరంగా వుండండి. వ్యాపారులకు సామాన్యం.

**సింహం:** చోర భయం పొంచి వుంది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**కన్య:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వృథా కాలక్షేపం చేస్తారు.

**వృశ్చికం:** శ్రమ అధికం. ఆరోగ్య సమస్యలుంటాయి. చర్చలు వాయిదా.

**ధనుస్సు:** క్రయ-విక్రయాలు యథాతథం. స్వల్ప ధన లాభం.

**మకరం:** వ్యాపారులు రుణాలు చేయాల్సి వస్తుంది. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:** కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం. శుభ వార్తలు వింటారు.

**మీనం:** మానసిక వత్తిడి ఉంటుంది. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## నిమ్స్ శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్11:** ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం ఫినిషింగ్ పనులను ఆదివారం ఉదయం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణమంతా కలియ తిరిగారు. హెచ్‌ఎండిఏ కమిషనర్ అర్వింద్‌కుమార్‌కు నిర్మాణ ప్రాంగణ వెలుపల ఉన్న రోడ్డు, ఫుట్‌పాత్‌లు, పలు సుందరీకరణ అంశాలకు సంబంధించి పలు సూచనలు మంత్రి చేశారు. అనంతరం ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో నిర్మించే నిమ్స్ హాస్పిటల్ భవనానికి ఈనెల 14వ తేదీన సిఎం శంకుస్థాపన చేయనుండగా దానికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ప్రాంగణమంతా కలియ తిరిగారు. అధికారులకు పలు సూచనలు చేశారు. మంత్రి వెంట ఆర్ అండ్ బి ఈఎన్సీ గణపతిరెడ్డి, ఎస్ఈ హాఫీజ్, ఈఈ శశిధర్, డీఈ మోహన్, మాధవి, నిమ్స్ డైరెక్టర్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:11/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 389465
2nd Prize Rs.7000/- 05191
3rd Prize Rs.3500/-
00046 16951 21604 24022 28560
31043 37035 68709 73233 89557
4th Prize Rs.200/-
0045 4393 4670 5130 5658 5808 5944
7818 8731 9451
5th Prize Rs.100/-
0370 1331 2045 2055 3589 4970 5317
6010 7249 9336
6th Prize Rs.50/-
0066 1830 2993 4637 5537 7415 9152
0067 1856 3015 4638 5642 7465 9276
0087 1888 3127 4800 5876 7603 9305
0261 1903 3295 4862 6174 7616 9374
0487 1905 3516 4954 6207 7984 9421
0583 1910 3805 4958 6249 8072 9507
0669 1970 3955 5134 6348 8101 9635
0892 2001 4040 5161 6496 8458 9842
0956 2028 4325 5205 6689 8528 9947
0957 2054 4349 5213 6739 8669 9959
1109 2208 4365 5364 6912 8881
1137 2530 4394 5369 7100 8992
1388 2655 4546 5378 7189 9032
1727 2880 4550 5443 7302 9070
1808 2925 4601 5526 7350 9133

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 292876
2nd Prize Rs.7000/- 28480
3rd Prize Rs.3500/-
01251 01727 22127 22379 42439
43427 45249 46220 70682 97082
4th Prize Rs.200/-
4833 6292 7031 7643 8372 9467 9650
9922 9924 9940
5th Prize Rs.100/-
0216 0798 2211 2475 2879 2980 4085
6850 7883 9072
6th Prize Rs.50/-
0053 1615 3054 4128 5425 6968 8533
0062 1631 3071 4191 5678 7042 8607
0071 1790 3264 4410 5842 7143 9004
0228 1906 3269 4430 5940 7153 9155
0271 1978 3290 4634 6005 7234 9230
0398 2126 3460 4790 6028 7474 9312
0468 2219 3567 4837 6122 7805 9531
0620 2267 3643 4860 6411 8002 9564
0656 2301 3753 4899 6655 8072 9577
0723 2302 3794 4904 6702 8298 9748
0913 2307 3800 4912 6834 8365
0983 2410 3880 4953 6857 8400
1059 2442 3882 5187 6876 8417
1248 2493 3890 5203 6926 8435
1493 2968 4111 5359 6965 8486

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:11/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 117597
2nd Prize Rs.7000/- 71225
3rd Prize Rs.3500/-
10766 11124 23997 37547 38496
45810 56371 62341 71843 95473
4th Prize Rs.200/-
0093 2473 3424 4654 4875 5443 7305
7360 8213 8802
5th Prize Rs.100/-
0734 0867 1401 2740 4150 4947 7778
8960 9050 9443
6th Prize Rs.50/-
0006 0989 1983 3433 4695 7262 9043
0090 1126 2168 3460 4765 7347 9097
0118 1150 2377 3477 5231 7354 9137
0173 1343 2512 3553 5354 7381 9396
0209 1355 2666 3599 5555 7593 9542
0295 1446 2761 3601 5589 7829 9585
0380 1478 2821 3790 5863 7934 9587
0420 1504 2910 3903 5888 8084 9593
0461 1538 2989 4046 5934 8122 9642
0507 1707 3098 4100 6360 8314 9819
0534 1752 3176 4193 6417 8533
0805 1807 3198 4227 6864 8737
0809 1858 3235 4305 6907 8848
0894 1947 3242 4552 6984 8857
0912 1956 3334 4582 7121 9008

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 448822
2nd Prize Rs.7000/- 59933
3rd Prize Rs.3500/-
03823 07926 22560 34135 36988
63283 65669 68995 76295 87666
4th Prize Rs.200/-
0391 0518 1150 2062 4063 7413 8697
8917 9178 9784
5th Prize Rs.100/-
2065 2468 3975 4162 5311 5607 5977
6942 7077 7535
6th Prize Rs.50/-
0022 1264 2414 3830 5344 7163 8693
0044 1337 2444 3878 5381 7258 8944
0076 1429 2473 3992 5419 7757 8945
0328 1729 2552 4008 5609 7943 8990
0404 1891 2558 4521 5849 7977 9019
0509 1924 2644 4581 5945 8071 9238
0633 1939 2750 4612 6004 8317 9311
0745 1966 2834 4642 6055 8338 9324
0793 1977 2921 4802 6272 8409 9355
0870 2040 3050 5026 6480 8451 9488
0924 2057 3090 5029 6560 8453
0938 2095 3122 5078 6628 8498
0995 2123 3156 5120 6666 8544
1083 2233 3490 5178 6678 8668
1148 2299 3748 5315 6806 8670

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:11/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 362508
2nd Prize Rs.7000/- 55950
3rd Prize Rs.3500/-
03816 21980 27122 28051 31329
44406 49305 76809 79977 82005
4th Prize Rs.200/-
0698 2578 4250 5692 5845 7959 8111
8157 8753 9990
5th Prize Rs.100/-
0265 1208 2632 4007 4365 6512 7331
7498 7702 8273
6th Prize Rs.50/-
0128 1394 2477 4686 5930 7651 9243
0194 1434 2481 4741 6062 7856 9291
0307 1440 2881 4747 6124 7974 9322
0382 1497 2995 4978 6391 8015 9521
0500 1681 3186 5126 6444 8073 9558
0627 1719 3274 5187 6447 8140 9687
0657 1729 3283 5231 6469 8177 9726
0682 1782 3340 5394 6655 8188 9742
0790 1841 3503 5402 6988 8290 9796
0835 1921 3551 5416 7145 8507 9908
0865 2175 3568 5433 7233 8717
1110 2219 3570 5484 7386 8749
1125 2229 3598 5830 7437 8761
1139 2335 3724 5901 7518 8787
1312 2378 4663 5927 7542 9033

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 256410
2nd Prize Rs.7000/- 60985
3rd Prize Rs.3500/-
00145 24358 36174 74065 87414
90061 93212 93361 93535 99123
4th Prize Rs.200/-
3209 3392 4221 4840 6852 7402 8309
9227 9373 9755
5th Prize Rs.100/-
2928 3526 6078 6548 6562 7357 7748
8214 9092 9782
6th Prize Rs.50/-
0030 1740 3550 4469 5551 6960 9089
0137 1744 3580 4572 5552 7189 9153
0340 1950 3630 4601 5656 7195 9272
0391 2014 3657 4731 5800 7356 9333
0459 2070 3759 4781 6009 7384 9383
0542 2270 3781 4897 6047 8068 9465
0579 2285 3889 4919 6115 8085 9695
0602 2574 3951 4964 6247 8124 9710
0764 2581 3993 4985 6330 8271 9749
0801 2923 4034 5161 6336 8432 9918
0836 3144 4063 5183 6658 8469
1076 3159 4248 5200 6696 8673
1092 3253 4332 5221 6886 8710
1238 3372 4366 5316 6931 8713
1659 3482 4432 5363 6943 8934

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:11/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 938387
2nd Prize Rs.7000/- 41775
3rd Prize Rs.3500/-
00732 04566 09506 39064 51689
53918 59172 67609 67709 71518
4th Prize Rs.200/-
0395 2214 2415 3169 4090 4191 6782
8522 9423 9934
5th Prize Rs.100/-
0738 0981 3763 4755 5506 6119 7375
7608 9358 9494
6th Prize Rs.50/-
0023 1824 3297 5407 6553 8025 9077
0182 1915 3539 5469 6555 8104 9289
0388 2071 4122 5492 6663 8219 9448
0496 2156 4137 5496 6766 8255 9550
0533 2247 4431 5618 7000 8294 9656
0572 2257 4668 5877 7227 8363 9767
0655 2299 4753 5951 7538 8518 9839
0702 2467 4754 6003 7543 8564 9898
0816 2574 4863 6058 7627 8612 9924
0833 2661 4928 6129 7629 8667 9950
1176 2715 5103 6335 7642 8769
1195 2842 5161 6386 7695 8806
1629 3083 5237 6393 7742 8822
1674 3089 5294 6438 7773 8996
1793 3291 5345 6442 7829 9006

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 296259
2nd Prize Rs.7000/- 00844
3rd Prize Rs.3500/-
07797 32303 33887 50399 51668
58020 65716 66367 78722 86129
4th Prize Rs.200/-
0116 2462 2611 2747 2771 3230 3848
7110 9544 9978
5th Prize Rs.100/-
1787 3660 4493 5026 5513 5976 6251
6496 9055 9379
6th Prize Rs.50/-
0050 1227 2715 4214 6125 7430 9277
0102 1233 2730 4236 6159 7433 9302
0175 1304 2819 4249 6164 7697 9308
0348 1406 2972 4440 6206 7715 9438
0352 1407 3099 4464 6326 7720 9447
0365 1484 3117 4505 6400 7926 9458
0393 1544 3181 4606 6441 8097 9742
0493 1781 3289 4648 6443 8183 9861
0545 2000 3382 4688 6623 8215 9868
0723 2189 3594 4724 6669 8276 9916
0786 2316 3719 5000 6710 8674
0899 2383 3825 5004 6799 8688
0996 2441 4013 5054 6948 8697
1003 2489 4030 5160 6957 8751
1150 2571 4195 5383 7020 9147

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:11/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 939646
2nd Prize Rs.7000/- 32178
3rd Prize Rs.3500/-
18927 31421 38587 47144 54750
54831 55617 69512 96410 98585
4th Prize Rs.200/-
0429 3436 4248 4890 5179 5432 6989
7392 7618 9318
5th Prize Rs.100/-
1992 2567 2945 4132 6673 6781 7408
7773 7922 8846
6th Prize Rs.50/-
0004 1969 2896 3873 5648 7051 8309
0171 2027 2983 3901 5707 7396 8344
0189 2103 3143 3963 5755 7412 8579
0294 2157 3156 4001 6052 7483 8905
0467 2215 3170 4265 6097 7525 9121
0519 2330 3217 4394 6146 7704 9132
0621 2431 3341 4402 6259 7716 9583
0725 2456 3471 4447 6508 7793 9601
0952 2464 3535 4581 6547 7882 9881
1000 2584 3569 4621 6595 7977 9909
1106 2592 3691 4677 6679 7984
1452 2597 3719 4761 6696 7997
1568 2680 3737 4881 6744 8083
1903 2681 3761 5290 6778 8267
1930 2712 3786 5486 7018 8300

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 756422
2nd Prize Rs.7000/- 47651
3rd Prize Rs.3500/-
18943 41219 41990 45057 53430
55343 57288 81415 87495 98713
4th Prize Rs.200/-
0441 2058 2141 2516 3511 3623 4845
7144 7825 9805
5th Prize Rs.100/-
0125 0620 4355 4827 7245 7414 7531
7540 9736 9840
6th Prize Rs.50/-
0189 1854 3259 4969 6410 7599 9081
0427 1890 3432 5211 6438 7863 9126
0545 1900 3442 5308 6650 7900 9172
0559 1912 3955 5327 6758 7907 9189
0565 2075 3987 5361 6837 7993 9254
0875 2246 4184 5396 6878 8179 9363
1104 2526 4276 5472 6968 8263 9573
1139 2566 4340 5489 6971 8310 9745
1203 2579 4345 5543 7039 8450 9746
1269 2776 4560 5705 7097 8514 9772
1296 2806 4626 5756 7229 8528
1309 2831 4655 6083 7370 8638
1552 2934 4769 6144 7533 8639
1577 3014 4822 6370 7546 8683
1707 3235 4867 6389 7584 9051

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:11/06/23

SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 187804
2nd Prize Rs.7000/- 98618
3rd Prize Rs.3500/-
19610 21330 32515 32913 43749
54621 54828 65237 76413 87144
4th Prize Rs.200/-
1218 2160 2433 3219 3912 5688 6688
8568 9454 9631
5th Prize Rs.100/-
1158 1613 1636 2669 3068 4906 5320
5687 8133 9376
6th Prize Rs.50/-
0067 2250 3546 5423 6971 8175 9385
0081 2265 3684 5607 7105 8386 9473
0376 2344 3694 5624 7249 8421 9526
0570 2587 3750 5739 7271 8423 9576
0618 2591 4043 5878 7290 8439 9604
0696 2606 4454 5902 7337 8451 9606
1055 2680 4595 5906 7471 8464 9685
1093 2828 4641 6004 7501 8535 9696
1143 2871 4728 6249 7523 8606 9780
1180 2880 4802 6302 7593 8667 9799
1423 2938 4869 6419 7739 8767
1679 3073 5033 6493 7853 8851
1792 3305 5035 6740 7980 8945
1804 3361 5037 6744 8026 8997
2128 3486 5308 6787 8043 9237

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 564300
2nd Prize Rs.7000/- 75234
3rd Prize Rs.3500/-
18688 29338 31531 42620 53709
64580 75769 86561 97263 97618
4th Prize Rs.200/-
1108 1494 1568 1574 1772 5619 6552
7490 7982 8052
5th Prize Rs.100/-
0400 1808 2181 2353 3802 4961 7029
8453 8508 9428
6th Prize Rs.50/-
0091 1705 2886 4827 6368 8000 9247
0104 1773 2937 4885 6384 8015 9339
0118 1780 3082 4938 6500 8054 9365
0452 1833 3163 4994 6651 8186 9621
0495 1870 3216 5419 6881 8193 9693
0668 1905 3385 5466 7404 8292 9846
0672 2119 3413 5599 7439 8416 9871
0685 2133 3493 5624 7471 8437 9881
0773 2140 3700 5758 7501 8484 9935
0912 2244 3818 5782 7591 8681 9992
0921 2318 3844 5892 7616 8748
0997 2467 4299 6213 7733 8964
1054 2605 4380 6228 7787 9008
1132 2621 4408 6265 7871 9046
1233 2623 4489 6279 7915 9065

# మోడీతో రాజ్యాంగానికి ప్రమాదం

≫ జనంతో కిక్కిరిసి పోయిందఇ. ఎటు చూసినా జనమే కనిపించారు. కొత్తగూడెం పురవీధులు అరుణ వర్ణాన్ని సంతరించుకున్నాయి. సీపీఐ జిందాబాద్ నినాదాలతో మారుమోగింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన సభలో నారాయణ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో సీపీఐ వీరోచిత పాత్ర పోషించిందన్నారు. సీపీఐ తెలంగాణ సాయుధ పోరాటం లేకుండా అసలు తెలంగాణ ప్రాంతం దేశంలో ఉండేది కాదని, సీపీఐ మద్దతు లేకుండా తెలంగాణ రాష్ట్రం సాధ్యమయ్యేది కాదని నారాయణ అన్నారు. కేసీఆర్ తెలివిగల వాడే కానీ, అతి తెలివి ప్రదర్శిస్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. దళితబంధు తీరు ఊరికో కోటి.. ఇంటికో ఈక మాదిరిగా మారిందని, దళితులకు మూడెకరాలు భూమి సంగతి అసలే మర్చిపోయారని తెలిపారు. 11 లక్షల ఎకరాలు పోడు భూములకు పట్టాలివ్వాల్సి ఉండగా ఇప్పుడు కేవలం 4 వేల ఎకరాలకే ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికల్లోకి పోకుండా ఉండేందుకు తామేమీ సన్యాసం తీసుకోలేదన్నారు. సీట్లు అడగటం తమ రాజకీయ హక్కని నారాయణ స్పష్టం చేశారు. బీజేపీ విధానాలు ప్రాంతానికో తీరుగా ఉంటాయని, బీజేపీకి కట్టుబానిసగా ఉన్న జగన్‌ను ఇప్పుడు ఎందుకు తిట్టిపోస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. బీజేపీ స్క్యాంలు ఉన్నాయని, రాజధాని లేదని, దోచుకుంటున్నారని అనడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కర్ణాటక సందుల్లో గొందుల్లో బీజేపీ నేతల తిరిగినప్పటికీ ఫలితం రాలేదని, ఇప్పుడు మోడీ, అమీ, నడ్డా తెలంగాణ చుట్టూ తిరుగుతున్నారని, తెలంగాణలో బీజేపీకి అంత సీన్ లేదన్నారు. రాజ్యాంగ సంస్థ అయిన సీబీఐ, ఈడీలను పెంపుడు కుక్కలగా మార్చేసిందని, బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతోందని, కేసీఆర్ సమాయాలకు... ఎవరైనా లొంగితే మరింతగా ఒత్తిడి పెంచుతుందని నారాయణ అన్నారు. 2014లో రూ.400 గ్యాస్‌ధర ఉంటే గ్యాస్ బండ చూసి మహిళలు తనకు ఓటేయాలని చెప్పిన మోడీ ఇప్పుడు రూ.3150 ధర పెరిగిందని, దీనికి మోడీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. పప్పు, ఉప్పు, మిరపకాయతో సహా నిత్యావసరాల ధరలు భారీగా పెరిగాయని, ఇది మోడీ ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. సంపన్న వర్గాల వారికి 32 శాతం నుంచి 21 శాతానికి పన్ను తగ్గించి పేదల నుంచి రూ.1.5 మిలియన్ లక్షల కోట్లు జీఎస్‌టీ పేరుతో దోచుకున్నారని అన్నారు. అదానీ మోడీ కవల పిల్లలని, వీరిద్దరూ కలిసి దేశాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. దత్తపుత్రులకు దేశంసంపదను కారు చౌకగా కట్టబెట్టేందుకు ప్రధాని పదవి తీసుకున్నారని నారాయణ ఆరోపించారు. మోడీతో రాజ్యాంగానికి అత్యంత ప్రమాదం పొంచి ఉందని, మంత్రి వర్గంలో 24 మంది నేరస్తులు ఉన్నారన్నారు. మోడీ రాష్ట్రపతిని పిలవకుండా ఎందుకు పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించారని, దానికి సహేతుకమైన కారణం చెప్పగలరా అని సూటి ప్రశ్న వేశారు. మోడీ సహాయంతో న్యాయవ్యవస్థ కూడా తన పరపతిని కోల్పోతుందని, సాంకేతిక పరంగా సీపీఐ జాతీయ హోదాను రద్దు చేశారని, ఎన్నికల కమీషనర్ నియామకమే చట్ట విరుద్ధమన్నారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉంటే 20 రాష్ట్రాల్లో ఉన్న సీపీఐ జాతీయ హోదా రద్దు వెనుక పెద్ద దురుద్దేశం ఉందన్నారు. తమ పోరాటాన్ని ఆపేందుకు ఎవరు ప్రయత్నించినా ఫలితం ఉండదని, ప్రజల పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ అవకాశ వాదులకు బుద్ధి చెప్పాలని నారాయణ అన్నారు. ధనం బలం చూసికొని కొందరు మురిసిపోతున్నారని, ప్రజలు తగు రీతిలో వారికి సమాధానం ఇస్తారని, స్పష్టం చేశారు.

పోరాటాలకు ఓనమాలు నేర్పిందే కమ్యూనిస్టులని, వారి పోరాటాలు లేకుండా ఈ దేశంలో ఏ సమస్య కూడా పరిష్కారం కాలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కమ్యూనిస్టు పోరాటాలు త్యాగాలతో తెలంగాణ నేల పునీతమైందని, కొత్తగూడెంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజాగర్జన పేరిట జరిగిన భారీ బహిరంగ సభకు లక్ష మందికి పైగా హాజరయ్యారు. ఈ సభకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ... కమ్యూనిస్టుల సత్తా ఏమిటో ఈ బహిరంగ సభ ద్వారా నిరూపితమైందన్నారు. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా లక్ష మంది తరలివచ్చి కమ్యూనిస్టు పార్టీ ఖ్యాతిని ఇనుమడింపజేశారని అన్నారు. కమ్యూనిస్టులకు విమర్శలు కొత్తేమీ కాదని, యదనిండా గాయాలతోనే కమ్యూనిస్టు పార్టీ ఎదిగిందని, ఏసీ గదుల్లో కూర్చొని కొందరు కమ్యూనిస్టులను విమర్శిస్తున్నారన్నారు. కమ్యూనిస్టులు లేకుండా ఇప్పటి తెలంగాణ సాధ్యమయ్యేదా అని అసలు వారి పోరాటమే లేకుండా నాలుగున్నర వేల మంది అమరులు బలిదానాలు లేకుండా తెలంగాణ ఉండేదా అని ప్రశ్నించారు. దేశానికి స్వతంత్రం రాకముందే ప్రజల్లో సమానత్వాన్ని కమ్యూనిస్టులు తట్టిలేపారని, ఆ విషయాలనే బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చారని కూనంనేని చెప్పారు. దున్నేవానికే భూమి దక్కాలని, శ్రమకు తగ్గ ఫలితం రావాలని, రైతు, కార్మిక సంఘాలను కమ్యూనిస్టులు ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. కమ్యూనిస్టులు, దళితులు, గిరిజనులు ఇతరులు అన్న కులభావం లేకుండా సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారన్నారు. వందేళ్లైనా కమ్యూనిస్టులు నవ యవ్వనంతో పోరాడుతున్నారని ఈ బహిరంగ సభ సాక్ష్యం అన్నారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు భాగం హేమంతరావు, వాసిరెడ్డి సీతారామయ్యలు మాట్లాడుతూ... నాటి భగత్‌సింగ్, చేకువేరా, ఐలమ్మ, కొమరమ్మ, శేషగిరి తదితర నేటి త్యాగధనుల వరకు వారిచ్చిన స్ఫూర్తితో మరింత ముందుకు సాగుతామన్నారు.



ఆదివారం ఖమ్మంలో జరిగిన సిపిఐ ప్రజాగర్జన సభకు హాజరైన ఎర్రదండు

బీజేపీ ముస్లింలు మొదటి శత్రువులని, కమ్యూనిస్టులు రెండో శత్రువులు అని, క్రిస్టియన్లు మూడో శత్రువులని ప్రచారం చేస్తోందని, కానీ కమ్యూనిస్టులకు మాత్రం ఆది నుంచి బీజేపీనే ప్రథమ శత్రువన్నారు. బండి సంజయ్ లాంటి వ్యక్తులు సిగ్గులేకుండా ఉపన్యాసాలు చేస్తున్నారని, అవకాశ వాద రాజకీయాలకు ఆయన పెట్టింది పేరన్నారు. హిందూ మతాన్ని రక్షిసునతన్నట్లు నటిస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. బీజేపీ పుట్టుకకు ముందే ధర్మం పుట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పరిష్కారం కానీ సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలన్నారు. అర్హత గల ప్రతీ పోడు రైతుకు పట్టా ఇవ్వాలని, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని అన్నారు. సింగరేణి ప్రైవేటీ కరణను నిలుపుదల చేయాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. రైతు రుణ మాఫీని అమలు చేయాలని, సొంత స్థలాల్లో ఇటి నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించాలని, నిరుద్యోగ భృతిని అమలు చేయాలని చెప్పారు. సమస్యలు పరిష్కారం కాకుంటే ప్రజాపోరాటాలు తప్పవన్నారు. సీపీఐ జాతీయ కార్యదర్శి చాడా వెంకటరెడ్డి మాట్లాడుతూ... బీజేపీ విధానాలను ఎండగట్టడం కమ్యూనిస్టులకు అవసరమని, బీజేపీ దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశాన్ని నాశనం చేసేందుకు సంసిద్ధమవుతోందని, ఈ సమయంలో కమ్యూనిస్టులు మతోన్మాదాన్ని ఆపడం మన ధర్మం అని అన్నారు. కమ్యూనిస్టులు చట్ట సభల్లో ఉంటే జరిగే లాభాలు ప్రజలకు తెలుసని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లా వెంకటరెడ్డి, కుంజా మనీష్, పశ్య పద్మ, తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ఇట్టి నర్సింహం, సీతారామయ్య, కలివేని శంకర్, బాల మల్లేష్, బాల నర్సింహా, పోటు ప్రసాద్, సాబీర్‌పాషా, అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, మహ్మద్ మౌలానా, సురప్త్రతదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ హబ్‌గా తెలంగాణ.. గ్లోబల్ సిటీగా హైదరాబాద్



ఆదివారం ప్రగతిభవన్‌లో భారత జాగృతి సంస్థ ప్రచురించిన తెలంగాణ చరిత్ర పుస్తకం 5 సంపుటాలను ఆవిష్కరిస్తున్న సిఎం కెసిఆర్. చిత్రంలో ఎమ్మెల్సీ కవిత తదితరులు

## తెలంగాణ చారిత్రక వారసత్వం మహోన్నతం

### చరిత్ర పుస్తకాలను ఆవిష్కరించిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 11:** తెలంగాణ చారిత్రక వారసత్వం మహోన్నతమైనదనీ, కోట్లాది సంవత్సరాల చరిత్రకు తెలంగాణ సాక్ష్యంగా నిలవడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆనందం వ్యక్తం చేశారు. దాదాపు 20 కోట్ల సంవత్సరాల క్రితం చారిత్రక ఆనవాళ్లు తెలంగాణలో లభ్యం కావడం మనకు గర్వకారణమని సిఎం అన్నారు. ఈ దిశగా తెలంగాణ చరిత్రకారులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తెలంగాణ చరిత్రను భావితరాలకు తెలిపే విధంగా... భారత జాగృతి సంస్థ ప్రచురించిన, తెలంగాణ చరిత్ర పుస్తకం 5 సంపుటాలను... తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో తెలంగాణ సాహిత్యం దినోత్సవం సందర్భంగా... ఆదివారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆవిష్కరించారు. భారత జాగృతి చరిత్ర విభాగం గత 6 సంవత్సరాలుగా తెలంగాణలోని అనేక చారిత్రక ప్రదేశాలను, చరిత్రకారుడు రచయిత శ్రీరామోజు హరగోపాల్ ఆధ్వర్యంలో పలువురు చరిత్రకారులు సందర్శించారు. క్షేత్రస్థాయిలో పరిశోధన చేసి సేకరించిన సమాచారాన్ని, మామిడి హరికృష్ణ, వేముగంటి మురళీకృష్ణ సంపాదకత్వంలో పుస్తకాలను రూపకల్పన చేశారు. చరిత్ర రచన కోసం ఆయా ప్రదేశాలలోని శిలాజాలు, కట్టడాలు, శాసనాలు, నాణాలు, గ్రంథాలు సహా అన్ని రకాల చారిత్రక ఆధారాలను అధ్యయనం చేసినట్లు వారు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తెలిపారు.

## నేడు సిఎం కెసిఆర్ గద్వాల పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 11:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సోమవారం జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించనున్నారు. నూతన జిల్లలుగా ఏర్పడిన తర్వాత ప్రతి జిల్లాలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, జిల్లా పోలీస్ కార్యాలయం నిర్మాణాలు చేపట్టగా ఇటీవల ఆ నిర్మాణాలు పూర్తయ్యాయి. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కూడా చాలా రోజుల క్రితమే నిర్మాణం పూర్తయింది. ఈ నేపథ్యంలో సిఎం కెసిఆర్ సోమవారం వాటిని ప్రారంభించనున్నారు. సభకు సంబంధించి అన్ని ఏర్పాట్లను బిఆర్ఎస్ శ్రేణులు పూర్తి చేశాయి. 2018 తర్వాత మళ్లీ ఇక్కడ అధికారిక కార్యక్రమాల్లో సిఎం పాల్గొనున్నారు. 2018 జూన్ నెలలోనే గట్టు ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన, తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించగా దాదాపు ఐదేళ్ల తర్వాత గద్వాల జిల్లాలో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొననుండటంతో హామీలపై ప్రజాప్రతినిధులు, అధికారులు ఆశలు పెట్టుకున్నారు. గద్వాలకు మెడికల్ కాలేజీ, చేనేత పార్కు, పలు సాగునీటి పథకాలకు సంబంధించి నిధుల విడుదలపై ప్రత్యేకంగా హామీలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## అతితీవ్ర తుపానుగా బిపర్జోయ్

### మూడు రాష్ట్రాలకు హెచ్చరిక

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** బిపర్జోయ్ తుపాను మరింత తీవ్ర రూపం దాల్చి మరింత బలపడుతోందని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. ప్రస్తుతం తీవ్ర తుపానుగా మారిన బిపర్జోయ్ మరో 12 గంటల్లో అతి తీవ్ర తుపానుగా మారనుందని తెలిపింది. అరేబియా సముద్రంలో కేంద్రీకృతమైన ఈ తీవ్ర తుపాను మరింత తీవ్ర రూపం దాల్చనుందని హెచ్చరించింది. ఇది 24 గంటల్లో ఉత్తర-ఈశాన్య దిశగా కదులుతుందని వెల్లడించింది. వచ్చే 3 రోజుల్లో ఉత్తర-పశ్చిమ దిశగా తుపాను కదులుతుందని పేర్కొంది.

ప్రస్తుతం అది గుజరాత్‌లోని పోర్‌బందర్‌కు 600 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది పోర్‌బందర్‌కు 200 నుండి 300 కిలోమీటర్ల దూరం వరకూ వచ్చి అక్కడి నుండి వెళ్లిపోతుందని వాతావరణ శాఖ అధికారులు తెలియచేశారు. ప్రస్తుత అంచనాల ప్రకారం గుజరాత్‌ను తాకక పోవచ్చని అంచనా వేస్తున్నారు.

అయితే రానున్న 5 రోజుల్లో గుజరాత్ రాష్ట్రంలో భారీ వర్షాలు పడతాయని వివరించారు తుపాను ప్రభావంతో కర్నాటక, గోవా, మహారాష్ట్రలోని తీర ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు పడతాయని స్పష్టం చేశారు. బలమైన ఈఉదరు గాలులు వీస్తాయన్నారు. భారీ అలల కారణంగా గుజరాత్‌లోని ప్రముఖ పర్యాటక ప్రదేశం తితాల్ బీచ్‌ను ఈ నెల 14వ తేదీ వరకూ మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఈ ఐదు రోజుల పాటు చేపల వేటకు అరేబియా సముద్రంలో వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు.

## నేటి నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

### 22 వరకు కొనసాగనున్న పరీక్షలు

### ఉదయం ఫస్టియర్.. మధ్యాహ్నం సెకండియర్

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లి మెంటరీ పరీక్షలు నేటి(సోమవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 22 వర కు పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 933 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహించనున్నారు. మొదటి సంవత్సరం పరీక్షలకు 2,70,583 మంది.. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 1,41,742 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. మొత్తంగా 4,12, 325 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కానున్నారు. పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బంది పడకుండా టెన్షన్ లేకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరు కావాలని అధికారులు సూచించారు.

## ● రాజమౌళిని సత్కరించిన మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** హెల్త్ హబ్‌గా తెలంగాణ, గ్లోబల్ సిటీగా హైదరాబాద్ ఎదిగాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిఎం కెసిఆర్ మార్గనిర్దేశంలోనే హైదరాబాద్ అభివృద్ధి సాధ్యపడిందన్నారు. అంతేకాకుండా ఆరోగ్య రంగంలోనూ రాష్ట్రం గణనీయ పురోగతి సాధిస్తోందని పేర్కొన్నారు. బంజారాహిల్స్‌లోని ఒక ఆస్పత్రిని ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళితో కలిసి హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'ఆరోగ్యమే మహాభాగ్యం' అంటారు. ఆరోగ్యాన్ని మించిన సంపద లేదు. 10 వేల పడకల సామర్థ్యంతో సూపర్ స్పెషాలిటీ పడకలు అందుబాటులోకి తీసుకొస్తున్నాం. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం వైద్యరంగంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. సూపర్ స్పెషాలిటీ ఎంసిహెచ్‌లను గాంధీ, నిమ్స్‌లో ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే నెలలో గాంధీలో సేవలు ప్రారంభం అవుతుంది.

వైద్య సేవలు అందించే విషయంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రులు పోటీ పడుతున్నాయి. 2014లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు 30 శాతం ఉంటే ఇప్పుడు అది 70 శాతం పెరిగాయి. అవయవ మార్పిడి చికిత్సలో తెలంగాణ దేశంలో నెంబర్ వన్‌గా ఉంది. ఎనీమియా తగ్గించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 14 నుంచి కెసిఆర్ న్యూట్రిషన్ కిట్స్ అందించబోతున్నాం. మాతా శిశు మరణాలు తగ్గించడంలో తెలంగాణ ఎంతో పురోగతి సాధించింది. వంద శాతం ఆసుపత్రులలోనే ప్రసవాలు జరుగుతున్నాయి. అనవసర సి-సెక్షన్లు తగ్గించడంలతో ప్రైవేటు ఆసుపత్రులు తోడ్పాటు అందించాలి. అనవసర సి-సెక్షన్ల వల్ల అనేక ఇబ్బందులు ఉంటాయి." అని హరీశ్‌రావు అన్నారు.

**రాజమౌళి.. తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేశారు..**

ప్రముఖ దర్శకుడు రాజమౌళి తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేశారని మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. ఎంఎన్‌జె కేన్సర్ ఆసుపత్రిలో పేషెంట్ కేర్, సెక్యూరిటీ ఇతర సేవలకు సంబంధించిన ఖర్చులను రెండేళ్లపాటు భరించనున్నట్లు రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ ముందుకొచ్చారని.. ఇది అభినందనీయమన్నారు. బహుబలితో తెలుగు సినిమాను దేశవ్యాప్తం చేస్తే.. ఆర్ఆర్ఆర్‌తో విశ్వవ్యాప్తం చేశారని పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్ సినిమా ఆస్కార్ సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ..రాజమౌళిని మంత్రి హరీశ్‌రావు సత్కరించారు. భవిష్యత్తులతో కూడా మరిన్ని మంచి సినిమాలు తీసి, విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

**మంత్రి హరీశ్‌రావుకు ఫ్యాన్ అయ్యా: రాజమౌళి**

సిద్దిపేట అభివృద్ధి చూసినప్పటి నుంచి మంత్రి హరీశ్‌రావుకు తాను ఫ్యాన్ అయ్యానని దర్శకధీరుడు రాజమౌళి అన్నారు. సిద్దిపేటలో గతంలో చూసినప్పటికీ ఇప్పటికీ చాలా అభివృద్ధి జరిగిందని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధిలో మంత్రి హరీశ్‌రావు కృషి తెలిశాక.. తాను మంత్రి అభిమానిగా మారానని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి సిఎం కెసిఆర్ సైతం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.



ఆదివారం హైదరాబాద్‌లో దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళిని సత్కరించి జ్ఞాపికను అందజేస్తున్న మంత్రి హరీశ్‌రావు

## తెలంగాణలో ఎన్నో అవరోధాలు ఎదుర్కొంటున్నా

### ● కెసిఆర్ సర్కార్‌పై గవర్నర్ తమిళిసై మరోసారి విమర్శలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 11:** సిఎం కెసిఆర్ ప్రభుత్వంపై గవర్నర్ తమిళిసైసౌందరరాజన్ మరోసారి విమర్శలు చేశారు. తెలంగాణలో ఎన్నో అవరోధాలు ఎదుర్కొంటున్నానని.. అవరోధాలను అవకాశాలుగా మార్చుకోవడమే తన బలమని పేర్కొన్నారు. కీర్తిరెడ్డి ఫౌండేషన్, రెడ్‌క్రాస్ సొసైటీ ఆదివారం సంయుక్తంగా బోరబండలోని నాట్కో పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి గవర్నర్ తమిళిసై హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన గవర్నర్ తమిళిసై 'నేను తమిళనాడు డాక్టర్‌ను. అదే సమయంలో తెలంగాణ సోదరిని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రతిరోజు దేవుడిని పూజిస్తున్నా' అని పేర్కొన్నారు. మహిళలు తమ సమస్యలు బయటకు చెప్పడానికి ముందుకు రావాలి. లైంగిక వేధింపులపై ఆడపిల్లలకు బాల్యం నుంచి అవగాహన కల్పించాలి. మనం డబ్బును లెక్కబెడుతున్నాం కానీ క్యాలరీలు లెక్కిస్తున్నామా? అని ప్రశ్నించారు. ఒక్క మహిళ విజయం 1000 మంది పురుషుల విజయంతో సమానం. రెండేళ్లుగా ఆరోగ్యశాఖ అధికారులు నాకు అందుబాటులోకి లేరు. అవరోధాలను అవకాశాలుగా మార్చుకోవడమే నా బలం' అని పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని రాజకీయాలకు అతీతంగా ప్రతి రాష్ట్రంలో అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో ఎంతో మంది పేదలు ఈ పథకం ద్వారా లబ్ధిం పొందుతున్నారని గుర్తు చేశారు. సిఎం కెసిఆర్‌తో మాట్లాడి తెలంగాణలో ఆయుష్మాన్ భారత్ అమలు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజాసేవ విషయంలో నాయకులు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. మహిళలు తమ సమస్యలు చెప్పేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. బాల్యం నుంచే ఆడపిల్లలకు లైంగిక వేధింపులపై అవగాహన కల్పించాలని సూచించారు. తల్లిదండ్రులపై కాస్త సమయం కేటాయిస్తే... ఆడపిల్లలు అనేక సమస్యల నుంచి బయటపడేందుకు అవకాశం ఉందని గవర్నర్ అభిప్రాయపడ్డారు. జీవితంలో సవాళ్ల ఎదుర్కోవాలంటే సంపూర్ణ ఆరోగ్యం అవసరం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ఎంతో అవసరమని తెలిపారు. సాధారణ మెడికల్ షాపుల్లో ధరలు చూసి రోగులకు మరింత ఆరోగ్యం పాడవుతుందని వ్యాఖ్యానించారు. జనరిక్ మందులను ప్రభుత్వం చాలా తక్కువ ధరకే విక్రయిస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమెతో పాటు కీర్తిరెడ్డి ఫౌండేషన్ అధ్యక్షురాలు కీర్తిరెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డి హాజరయ్యారు. అనంతరం వైద్యశిబిరంలో పాల్గొన్న పలువురికి కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న ఉచిత కిట్లను పంపిణీ చేశారు.




కీర్తిరెడ్డి ఫౌండేషన్, రెడ్‌క్రాస్ సొసైటీ ఆదివారం సంయుక్తంగా బోరబండలోని నాట్కో పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, చిత్రంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డి తదితరులు

## ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించిన రుతుపవనాలు

### మరో 2,3 రోజుల్లో తెలంగాణలోకి నైరుతి

### తెలుగు రాష్ట్రాల్లో వడగాలులు, వర్షసూచన

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త :** తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు మరో రెండు, మూడు రోజుల్లో రానున్నాయి. ఇప్పటకే ఆంధ్రప్రదేశ్‌లోకి ఆదివారం రుతుపవనాలు ప్రవేశించాయి. ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతి జిల్లా శ్రీహర కోట సమీప ప్రాంతాలపై నైరుతి రుతుపవనాలు విస్తరించాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు ఉత్తరకోన శ్రీహరికోట, కర్నాటక, తమిళనాడులోని ధర్మపురి, రత్నగిరి, శివమొగ్గ, హసన్ తదితర ప్రాంతాలపై ఉన్నట్లు భారత వారతావరణ శాఖ(ఐఎండి) తెలిపింది. కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించేందుకు అనువైన వాతావరణ పరిస్థితులు ఉన్నట్లు స్పష్టం చేసింది. రాగల 24 గంటల్లో రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాల ప్రభావంతో జల్లులు పడే అవకాశం ఉందని ఐఎండి వెల్లడించింది. కాగా తెలంగాణలో రాగల రెండు రోజులకు వాతావరణ సమాచారాన్ని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురియనున్నట్లు వాతావరణ కేంద్రం తెలియచేసింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే వీలుందని పేర్కొంది. అంతేకాకుండా గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ నాగరత్న వెల్లడించారు. నైరుతి రుతుపవనాలు ఆదివారం కర్నాటక, పుదుచ్చేరి, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించాయని చెప్పారు. దిగువ స్థాయిలోని గాలులు ముఖ్యంగా పశ్చిమ దిశ నుండి తెలంగాణ వైపు వీస్తున్నాయని పేర్కొన్నారు. సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఆదివారం ఖమ్మం, కొత్తగూడెం, ఆదిలాబాద్, కుమురంభీమ్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో వడగాలులు వీచాయి.

## నేడు ఎడ్‌సెట్-2023 ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బిఇడి కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎడ్‌సెట్-2023 పరీక్ష ఫలితాలను నేడు(సోమవారం) విడుదల చేయనున్నారు. నేడు సాయంత్రం 4 గంటలకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేయనున్నారని ఎడ్‌సెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఏ రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 18న జరిగిన పరీక్షకు 86.60 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎడ్‌సెట్-2023కి 31,725 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 27,495 మంది పరీక్షకు హాజరయ్యారు. నల్గొండలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఎడ్‌సెట్ పరీక్షను నిర్వహించింది. ఎడ్ సెట్ పరీక్ష కోసం తెలంగాణ, ఏపీలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కర్నూల్, విజయవాడలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## పాల సేకరణ ధర పెంచిన అమూల్

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** గుజరాత్ కోపరేటివ్ మార్కెటింగ్ ఫెరేషన్‌కు చెందిన అమూల్ డెయిరీ రైతుల వద్ద నుండి సేకరించే పాల ధరను పెంచింది. లీటరు గేదె పాలపై 4.51 రూపాయలు, ఆవు పాలపై 1.84 రూపాయలు, కనిష్టంగా గేదె పాలపై 2.26 రూపాయలు, ఆవు పాలపై 0.11 పైసలు చొప్పున పెంచింది. అలాగే కిలో వెన్నపై 32 రూపాయలు, ఇతర ఘన పదార్థాలపై 11 రూపాయల మేర ధరను పెంచింది. ఈ తాజా పెంపుతో లీటర్‌కు గరిష్టంగా గేదె పాలకు 87.77 రూపాయలు, ఆవు పాలకు 42.38 రూపాయల చొప్పున రైతులకు చెల్లించనుంది.

## వడగాల్పులకు 15 రోజుల్లో 17 మంది మృతి

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎండల తీవ్రత ఎక్కడా తగ్గడం లేదు. మృగశిర కార్తె వచ్చినా ఉష్ణోగ్రతల్లో మార్పు రావడం లేదు. భానుడు భగ భగ మంటుండటంతో ప్రజలు ఠారెత్తిపోతున్నారు. అధిక ఉష్ణోగ్రతలతో రాష్ట్రం ఉడికి పోతోంది. కొన్ని ప్రాంతాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. రాష్ట్రంలో ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3.30 గంటల వరకూ అధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 40 నుండి 45 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీనికి తగినట్లుగా మరోపక్క వడగాల్పులు జనాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రాష్ట్రంలోని 13 జిల్లాల్లోని 57 మండలాల్లో వడగాలులతో వణికిపోతున్నారు. కాలు తీసి బయటపెట్టాలంటేనే భయపడాల్సిన పరిస్థితి కలుగుతోంది. ఉష్ణోగ్రతలకు తోడు ప్రస్తుతం తీవ్ర మైన వడగాలులు వీస్తుండటంతో పలువురు మృత్యువాత పడుతున్నారు. వడదెబ్బకు గురవుతున్న వారిలో క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న రైతులు, కూలీలు ఎక్కువగా ఉంటుండగా, వీరితో పాటు వాహన డ్రైవర్లు, హమాలీలు కూడా అస్వస్థలకు గురవుతున్నారు. కేవలం 5 రోజుల్లో 17 మంది ప్రాణాలు కోల్పోవడం పరిస్థితులకు అద్దం పడుతోంది. మే నెల 25వ తేదీ నుండి ఈ నెల 10వ తేదీ వరకూ తెంగాణ వ్యాప్తంగా 17 మంది వడదెబ్బకు గురై ప్రాణాలు వదిలారు. రాష్ట్రంలోనే ఎక్కువగా ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో ఎక్కువ వడదెబ్బ మరణాలు సంభవించాయి. ఈ నెలలో భూపాలపల్లి, మహబూబాబాద్, మెదక్, హన్మకొండ జిల్లాల్లో దాదాపు 6 గురు వడదెబ్బతో మృతి చెందినట్లు అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. అలాగే ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలో 17 ఏళ్ల వయస్సు కలిగిన యువకుడు, జనగామ జిల్లా పాలకుర్తిలో 11 బాలుడు, సిరిసిల్లా జిల్లా చందుర్తిలో 17 ఏళ్ల యువకునికి వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురై ప్రణాలు వదిలారు. ఈ బాలుడు ఆరుబయట ఆటలాడటంతో సాయంత్రం పూట వాంతులు అయి అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబీకులు పాలకుర్తి ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకువెళ్లగా శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉందని తెలిపారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేసి తదుపరి మెరుగైన వైద్యానికి వరంగల్‌కు తరలిస్తుండా మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబీకులు కన్నీరుమున్నీరు అయ్యారు.

## తొలకరి ఆశలు ←

# వానకాలం సాగులో రైతన్న

### దుక్కులు దున్ని పొలాలు సిద్ధం
### ఇప్పటికే పలు చోట్ల వరి నారుమళ్లు
### పెట్టుబడి కోసం అన్నదాతల అగచాట్లు

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** నైరుతి రుతుపవనాలు మరో నాలుగు రోజుల్లో ప్రవేశించనున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఇప్పటికే అడపాదడపా వర్షాలు కురుస్తుండటంతో తొలకరి ఆశలతో అన్నదాతలు సాగు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పలువురు రైతులు నేల పదునెక్కిన తమ పొలాల్లోన దుక్కులు దున్ని సాగుకు అనువుగా సిద్ధంగా ఉంచుతున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో కొందరు రైతులు బోర్లు, బావుల కింద నార్లు పోసుకోగా, మరికొన్ని ప్రాంతాల్లో నారు మడుల కోసం పొలం మడి సిద్ధం చేసుకుంటున్నారు. దీంతో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో వానాకాలం సీజన్ సాగు పనులు ఊపందుకుంటున్నాయి. కొన్ని జిల్లాల్లో ఇప్పటికే వేసవి దుక్కులు సిద్ధం చేసుకున్న రైతులు విత్తనాలు వేసుకుంటున్నారు. ఇంకొందరు రైతులు పత్తి గింజలు నాటుతుండగా, మరికొందరు నారుమడుల కోసం పొలం మడిని సిద్ధం చేశారు. మరోపక్క భారీగా పెరిగిన పెట్టుబడుల కోసం వెతుకులాట ప్రారంభించారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొనుగోళ్ల నిమిత్తం అవసరమైన పెట్టుబడి కోసం ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. గత నాలుగేళ్లగా ఊరిస్తున్న రుణ మాఫీ అమలు కాకపోవడంతో రైతులు బ్యాంకుల వద్దకు వెళ్లేన పరిస్థితి లేదు.

పాత బకాయిలు చెల్లించక పోవడంతో యాసంగి పంటలకు సంబంధించి ధాన్యం, మొక్కజొన్న, కంది, పత్తి తదితర ఉత్పత్తులు అమ్మకోగా వచ్చిన నగదును సైతం బ్యాంకులు రైతులకు ఇవ్వకుండా రుణాలకు జమ చేసుకుంటున్నాయి. మరోవైపు రైతు బంధు నిధులు ఇంకా ప్రభుత్వం ఇంకా విడుదల చేయ లేదు. దీంతో రైతులు పెట్టుబడుల కోసం అవసరమైన అప్పులను ప్రైవేటు వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరిగుతున్నారు.

కాగా తెలంగాణలో ఈ వానాకాలంలో 1 కోటి 40 లక్షల ఎకరాల్లో సాగు చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. అలాగే మరో 10 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు కలిపి మొత్తం 1 కోటి 50 లక్షల ఎకరాల్లో వానాకాలం పంటలు పండించాలని లక్ష్యంగా కలిగి ఉంది.

ఇందులో అత్యధికంగా 60 లక్షల ఎకరాల్లో వరి పంటను సాగు చేయనున్నారు. రెండో అతి పెద్ద పంటగా 55 లక్షల ఎకరాల్లో పత్తిని పండించనున్నారు. మిగిలిన విస్తీర్ణంలో మొక్కజొన్న 8 లక్షల ఎకరాలు, కంది 8 లక్షల ఎకరాలు, సోయాబీన్ 5 లక్షల ఎకరాలు, పెసర లక్ష ఎకరాలు, మినుములు 50 వేల ఎకరాల్లో సాగు చేయాలని వ్యవసాయ శాఖ ప్రతిపాదించింది. ఇందుకు గాను వరి, మొక్కజొన్న, పప్పు ధాన్యాలు, నూనె గింజలు వంటి ఆహార, వాణిజ్య పంటలు నిమిత్తం 18.47 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయని అంచనా వేసినా, 1 కోటి 82 లక్షల ఎకరాలకు సరిపడా 22.50 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉంచింది. వీటిలో 135 రోజుల మధ్యస్థలం, 125 రోజుల తక్కువ కాలపరిమితి కలిగిన వరి వంగడాలను వేసుకునేలా చర్యలు తీసుకుంది. అలాగే ఈ సీజనులో దాదాపు 60 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయనున్నారు. ఇందుకు గాను ఎకరానికి రెండు నుండి మూడు ప్యాకెట్ల విత్తనాలు వినియోగిస్తారు.

ఈ లెక్కన సుమారు 1.50 కోట్ల ప్యాకెట్ల విత్తనాలు అవసరం ఉంటుంది. మరోపక్క గత మూడేళ్లుగా విత్తనాలపై సబ్సిడీని ఎత్తేసింది. వరి, జొన్న తదితర ఆహార ధాన్యాలు, కంది, పెసర, మినుము తదితర పప్పు ధాన్యాలు, వేరుశెనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు, సోయా వంటి నూనెగింజల విత్తనాలపై 2019 సంవత్సరం వరకూ రైతులకు 33 శాతం సబ్సిడీ ఇచ్చేది. అయితే తదుపరి 2020 నుండి విత్తనాలన్నింటిపైనా సబ్సిడీని ఎత్తివేసింది. అప్పటి నుండి రాష్ట్రంలోని అన్ని పంటల విత్తనాలకూ సబ్సిడీలు అమలు చేయకపోవడంతో రైతులపై పెట్టుబడి భారం భారీగా పెరిగింది.

# గ్రూప్-1 పరీక్ష ప్రారంభానికి ముందే సిద్దిపేటలో బయటికి వచ్చిన అభ్యర్థి!

- మాల్‌ప్రాక్టీస్ కేసు నమోదు చేసిన పోలీసులు
- రంగారెడ్డి జిల్లా బాలాపూర్‌లో అరగంట ముందే జవాబుపత్రాలను తీసుకున్న ఇన్విజిలేటర్
- సమయం ఉన్నందున తిరిగి జవాబుపత్రాలు ఇవ్వాలని అభ్యర్థుల ఆందోళన: స్పష్టత ఇవ్వని టిఎస్‌పిఎస్‌సి

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆదివారం జరిగిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలో ఒక అభ్యర్థి పరీక్ష ప్రారంభం కాకముందే పరీక్షా కేంద్రం నుంచి బయటికి వచ్చాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లాలో జరిగింది. ఆదివారం ఉదయం పరీక్ష 10.30 గంటలకు ప్రారంభం కావల్సి ఉండగా.. అంతకంటే ముందుగానే ప్రశాంత్ అనే అభ్యర్థి పరీక్షా కేంద్రంలోనికి చేరుకొని ఓఎంర్ షీట్‌లో తన వివరాలను భర్తీ చేశాడు. అయితే ఓఎంఆర్ షీట్‌లో తన హాల్ టికెట్ నంబర్‌ను తప్పుగా రాశాడు. దీంతో తన ఓఎంఆర్ షీట్ వాల్యుయేషన్ కాదని భావించిన అతను పరీక్ష ప్రారంభం కంటే అంటే 10.30 గంటల కంటే ముందుగానే పరీక్షా కేంద్రం నుంచి బయటికి వచ్చేశాడు. దీంతో పోలీసులు ప్రశాంత్‌ను అరెస్టు చేశారు. తరువాత అతనిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశారు. మరోఘటనలో పరీక్షా సమయం ముగియక ముందే అరగంట ముందుగానే ఇన్విజిలేటర్ నఓఎంఆర్ షీట్‌ను తీసుకున్నాడు. అయితే జవాబు పత్రాలను ఇచ్చి బయటికి వచ్చిన తరువాత అభ్యర్థులు టైం చూసుకుంటే ఇంకా అరగంట(30 నిమిషాల) సమయం ఉన్నట్టుగా గుర్తించారు. దీంతో తమ పేపర్లను తిరిగి ఇవ్వాలని ఇన్విజిలేటర్‌ను కోరారు. పేపర్లను తిరిగి ఇచ్చేది లేదని ఇన్విజిలేటర్ చెప్పాడు. దీంతో తమకు న్యాయం చేయాలంటూ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష రాసిన అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోనే ఆందోళనకు దిగారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా బాలాపూర్‌లోని ఒక పరీక్షా కేంద్రంలో జరిగింది. అయితే ఈ రెండు ఘటనలపై టీఎస్‌పీఎస్‌సీ ఎటువంటి స్పష్టత ఇవ్వలేదు.




వార్త

మానవాళికి అద్భుతాలపైన గల అభిలాషయే మూఢనమ్మకాలకు హేతువు.

-డేవిడ్ హ్యూమ్

# ఆత్మహత్యలపై నిషేధం!

దేశంలో దుర్భిక్ష వాతావరణం నెలకొని నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం, సామాన్యుడు జీవించలేని పరిస్థితులు ఏర్పడిన తరుణంలోనే ఆత్మహత్యలు ఎక్కువ కొనసాగుతాయి. ఏదేని కుటుంబంలో ఏర్పడిన వివాదాలు, ఆస్తుల తగాదాల్లో అమాయకంగా బలయిన ప్రాణులు కూడా విధిలేని పరిస్థితుల్లో తమ సమస్యలకు పరిష్కారం ఆత్మహత్యలేనన్న నిర్ధారణకు వచ్చి బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఏదేశంలో అయినా సరే దుర్భర దారిద్ర్యం, కడుపేదరిక జీవనమే భవిష్యత్తు అంధకారం అవుతుందన్న ఆక్రోశం ఈ కుటుంబాలను ఆత్మహత్యల వైపు పురిగొలుపుతోంది. ఏదేశంలో అయినా సాధారణంగా జరిగే ఆత్మహత్యలు ఆర్థిక బాధలే ప్రధానంగా కనిపిస్తాయి. కానీ ఉత్తర కొరియాలో ప్రజలకు జీవనం మరింత దుర్భరంగా ఉంటుంది. నియంతపాలనలో ఉత్తరకొరియా ప్రజలు ఆ దేవుడు చెప్పిందే వినాలి. అదే ఆచరించాలి. ఫలితంగా వారి జీవనశైలి దుర్భరంగా మారుతోంది. ఈ నియంత ఆంక్షలు, నియంత్రణలో బతుకు దుర్భరం అయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నిత్యం అణుపరీక్షలు, క్షిపణుల తయారీలో నిమగ్నం అయి అగ్రరాజ్యాలకు సవాలుగా మారుతున్న కిమ్ ఇపుడు దేశంలో ఎదుర్కొంటున్న పరిస్థితులకు జవాబు దారీ కావాల్సి వచ్చింది. ఈ పరిస్థితిని అధిగమించాలంటే ఒక్కటే మార్గం అనుకున్నారోఏమో కానీ ప్రపంచంలో మరే ఇతర దేశాధినేత చేయలేని విధంగా కొత్త ఉత్తర్వులు తీసుకువచ్చారు. ఆత్మహత్యలపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీచేసి ప్రపంచదేశాలను విస్తుపోయేలా చేసారు. దేశంలో గత ఏడాది కంటే 40శాతం ఆత్మహత్యలు పెరిగాయని అందువల్లనే హడావిడిగా తన కేబినెట్ సహచరులతో చర్చించి అధినేత కిమ్‌జాంగ్ ఉన్ దేశంలో ఆత్మహత్యలపై నిషేధం ప్రకటించారని రేడియోఫ్రీ ఆసియా ప్రకటించింది. అంతేకాకుండా పొరుగుననే ఉన్న దక్షిణకొరియా జాతీయ నిఘా సేవల సంస్థ కూడా ఈ నివేదికను ప్రకటించింది. ప్రస్తుతం కిమ్ రాజ్యంలో అంతర్గత సమస్యలతో ప్రజలు సతమతం అవుతున్నారు. నేరాలు ఘోరాలు పెరుగుతున్నాయి. క్రైమ్‌రేటు కూడా పెరిగింది. ఇదంతా కూడా సులభతర జీవనవ్యవస్థలు లేకపోవడం వల్లనేనని పొరుగుదేశం చెపుతోంది. ఉత్తర హాంగ్యాంగ్‌లో అధికారులతో నిర్వహించిన సమావేశంలో 35 ఆత్మహత్యల కేసులు నమోదయినట్లు కిమ్‌దృష్టికి తెచ్చారు. కొన్ని కుటుంబాలయితే సమిష్టిగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు కూడా అధికారులు కిమ్‌దృష్టికి తెచ్చారు. ఈ సమస్యకు పరిష్కారం వెతకలేకపోయిన అధికార యంత్రాంగం ఈపరిస్థితికి కారణం తీవ్రస్థాయి పేదరికం, ఆకలి దప్పులేనని మాత్రం తేల్చింది. వీటన్నింటికీ పరిష్కారం నిషేధం విధించడమే అని భావిస్తున్న ఈ యువ నియంత దేశంలో ఎక్కడికక్కడ స్థానిక ప్రభుత్వాలే ఈ ఆత్మహత్యలు నిలిపివేతకు బాధ్యతలు తీసుకోవాలని కూడా హుకుం విధించారు. ఆకలి మంటలు భరించలేక కొన్ని కుటుంబాలు ఎలుకల మందులు తిని ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు అధినేత దృష్టికి వచ్చింది. అంతే కాకుండా ఆత్మహత్యలు అనేది సోషలిజానికి వ్యతిరేకం అని దేశద్రోహ నేరంగా కిమ్ అభివర్ణించి ఉత్తర్వులు కఠినంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసారు. ఈ రహస్య ఉత్తర్వులతో దేశంలో ఆత్మహత్యలు ఆగుతాయా అంటే సందేహమే. కిమ్ విధానాల కారణంగా నిత్యావసర వస్తువులు చుక్కలనంటే స్థాయికి చేరింది. ద్రవ్యోల్బణం పతాకస్థాయికి చేరడంతో నిత్యం వినియోగించే ఆహార ఉత్పత్తులు సైతం దొరకని పరిస్థితి ఏర్పడింది. ఆర్థికవ్యవస్థ పూర్తిగా దెబ్బతింటున్నా కిమ్ మాత్రం తన అణుపరీక్షల్లో నిమగ్నం అవుతూ ప్రజలను పట్టించుకోవడంలేదన్నది నగ్నసత్యం. కొన్నేళ్లుగా ఆహార ధాన్యాల ఉత్పత్తి మందగించింది. ఈ ఏడాది సుమారు ఎనిమిది లక్షల టన్నుల బియ్యం కొరతను ఎదుర్కొంటున్నట్లు దక్షిణకొరియా వేగుల సంస్థ ఎన్ఐఎస్ ప్రకటించింది. దేశంలో కరవు పరిస్థితులు మరింతగా విజృంభించడంతో ప్రజలు గత్యంతరం లేక చావును కోరుకుంటున్నారు. ఈ ఆహార కొరత వల్లనే దేశ జనాభాలో 42 శాతం మందికి పౌష్టికాహారం అందడంలేదని ఐక్యరాజ్య సమితి మానవహక్కుల కమిటీ కూడా నిర్ధారించింది. ప్రతి లక్ష మంది జనాభాలో 8.2 ఆత్మహత్యలు నమోదవుతున్నట్లు సర్వేలు చెపుతున్నాయి. ఆత్మహత్యల రేటింగ్‌లో ప్రపంచ దేశాల్లో ఉత్తరకొరియా 45వ స్థానంలో నిలిచింది. ఈ పరిస్థితిని అధిగమించి ప్రజలకు ఆహార కొరత లేకుండా చూడాల్సిన కిమ్ తన నియంతృత్వ వైఖరిని మరోసారి బయటపెట్టుకున్నారు. ఏకంగా ఆత్మహత్యలపైనే నిషేధం విధించారు. ఆపడం ఎలా సాధ్యం అన్నది పక్కనపెడితే ఇపుడు కిమ్ రాజ్యంలో అధికారులకు ఈ ఉత్తర్వులు అమలు చేయడం కూడా చావును కొనితెచ్చుకోవడం లాంటిదే. గడచిన 12 ఏళ్లుగా ఉత్తర కొరియాను ఏకఛత్రాధిపత్యంగా ఏలుతున్న కిమ్ చెప్పిందే వేదం, పలికిందే శాసనం అన్నట్లుగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. కిమ్‌జాంగ్ ఏ నిర్ణయం ప్రకటించినా కూడా అది ప్రపంచదేశాల్లో విస్తృతస్థాయిలో చర్చనీయాంశంగా మారుతుంది. పొరుగున ఉన్న చైనా నుంచే కొవిడ్ వచ్చే ప్రమాదం ఉందని తెలిసిన కిమ్ ఏకంగా సరిహద్దులన్నింటినీ మూసివేసి నిత్యావసరాలకు కొరతను తెచ్చిపెట్టారు. ఇలాంటి దుందుడుకు చర్యల్లో భాగమే ఇపుడు కొత్తగా వచ్చిన ఆత్మహత్యలపై నిషేధం. ఈ ఉత్తర్వులపై ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ వేదికలు ఎలా స్పందిస్తాయో ఆదేశ ప్రజలకు ఎలాంటి పరిస్థితులు ఏర్పడతాయి అన్న ప్రశ్నలకు కాలమే సమాధానం చెపుతుంది.

> వివేకశూన్యుడైన మిత్రుడు వివేకవంతుడైన శత్రువు కంటే ప్రమాదకరం.
>
> 
>
> షేక్స్పియర్

> ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులో నుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.
>
> 
>
> స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### బాధ్యులెవరు?

విజయవాడ, గుంటూరు, ఏలూరు నగరపాలక సంస్థల్లో చెత్త తరలింపునకు 8 నెలలక్రితం తెప్పించిన ఆటోలను ఇంతవరకు వినియోగించకుండా ఉంచడంతో వాటిలో చాలా వరకు పని చేయని స్థితిలోకి వెళ్లాయి. ప్రజల నుంచి వసూలు చేస్తున్న పన్నులు ఈ విధంగా దుర్వినియోగం అవ్వడం చాలా బాధాకరం. ప్రజలు పన్నులు కడుతుంటే మీడియాకు బాధేంటి అని తుంటరి ప్రశ్నలు వేసిన సదరు అధికారి ఇప్పుడు ప్రజలకు తమ నిర్వాకంపై ఏమి సంజాయిషీ ఇస్తారు? భారీ వేతనాలు, సకల సౌకర్యాలతో ఏసి గదుల్లో కూర్చుని ప్రజలకు చేస్తున్న సేవలు ఏమిటో ఆత్మవిమర్శ చేసుకోవాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కల్తీలపై నిఘా పెట్టాలి

కేకులు, స్వీట్లు, ఐస్‌క్రీములు, వంటనూనెలు ఇలా నిత్యావసరాలన్ని కల్తీచేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు కొందరు వ్యాపారులు. ఇలాంటి కేటుగాళ్లపై నిఘా ఉండాలి. ప్రతి రెండు నెలలకొకసారైనా ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలుచేపట్టాలి. హోటళ్ల రెస్టారెంట్లల్లో వినియోగించే నూనెలు, ఇతర ఆహారపదార్థాలు నాణ్యమైనవో లేవోతనిఖీ చేపట్టాలి. హోటళ్లలోపరిశుభ్రమైన వాతావరణంఉండేలా చర్యలు తీసుకునేలా నిఘా ఉంచాలి. కిరాణా షాపులలో ఇటీవల కాలంలో నూనె ప్యాకెట్లు,సబ్బులు తదితర వస్తువులను కాలం చెల్లిన తరువాత కూడా విక్రయిస్తున్నారు. ఇలాంటివి జరగకుండా ఆహారపదార్థాల కల్తీలు చేసేవారిపై కఠిన చర్యలు చేపట్టాలి.

-తోట యోగేందర్ మిర్యాలగూడ, నల్గొండ జిల్లా

### సఖ్యతతో పనిచేయాలి

కర్ణాటకలో చిత్తుగా ఓడి అధికారాన్ని కోల్పోయిన బిజెపి నాయకులు చేతులు కట్టుకుని కూర్చోరు. అవకాశం కోసం గోతికాడి నక్కల్లాగా ఎదురు చూస్తుంటారు. అసమ్మతి నాయకులని రెచ్చగొట్టి రాజకీయ సంక్షోభం సృష్టించాలని చూస్తారు. ఏమాత్రం అలసత్వంవహించినా 2019పరిణామాలు పునరావృతం అవుతాయి. ఆరాష్ట్రంలోని కాంగ్రెస్‌నాయకులతో కలిసి తెలంగాణకు చెందిన నాయకులు కూడా కర్ణాటకలో ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కష్టపడ్డారు. ఇద్దరి కష్టం బూడిదలో పోసిన పన్నీరు కాకూడదు. 135 స్థానాలలో ఘనవిజయం సాధించామన్న సంతోషం మూడునాళ్ల ముచ్చట కాకూడదు ఇద్దరు బలమైన నాయకులు ఎన్నికలకు ముందు ఎలా కలిసిమెలిసి సఖ్యతతో పనిచేసారో ఇప్పుడు కూడా అలానే పనిచేయాలి.

-మిథునం, హైదరాబాద్

### మహిళా రిజర్వేషన్‌కు మోక్షం ఎప్పుడు?

చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల అంశం గత మూడు దశాబ్దాలుగా నలుగుతున్నా, ఇప్పటికీ దానికి మోక్షం లేకపోవడం బాధాకరం. దీనికి సంబంధించి రాజ్యసభలో 2010లో 108వ రాజ్యాంగ సవరణ ఆమోదం పొందినా కూడా ఎలాంటి ఫలితం లేకుండాపోయింది. 2014, 2019లో రెండు లోక్‌సభల గడువు తీరి రద్దయి ఉనికిలోకి వచ్చిన మూడవ సభలో కూడా ఇంత వరకు ఆమోదం పొందలేదు. 2008లో యుపిఎ ప్రభుత్వం రాజ్యసభలో బిల్లునుఆమోదం తెలిపింది. తరువాత లోక్‌సభ, సగానికిపైగా రాష్ట్రాలు ఆమోదం తెలిపి ఉంటే అది చట్టరూపం దాల్చి ఉండేది. ఇంతవరకు అది జరగలేదు. దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్చ కూడా జరగకపోవడం ఈ దేశంలో మహిళలు చేసుకున్న దురదృష్టం. మహిళలకు రిజర్వేషన్లు కల్పించకపోగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలో కేవలం తొమ్మిది శాతమే సగటున ఉండడం చూస్తుంటే మహిళలకు రాజకీయ స్వయం ప్రతిపత్తి కల్పించడంలో అన్ని ప్రధాన పక్షాలు ఎంతటి వివక్షతను చూపిస్తున్నాయో ఇట్టే అర్థం అవుతుంది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### తిరుమలను నోఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలి

ప్రపంచంలో హిందూ భక్తులందరూ కొలిచే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామికొలువుండే తిరుమల గగనతలంపై నుండి విమానాలు వెళ్తున్నాయి. ఆగమశాస్త్రం ప్రకారం తిరుమలపైనుండి విమానాలు సంచరించకూడదు. నిఘావర్గాల హెచ్చరికల నేపథ్యంలో తిరుమల భద్రత, రక్షణ రీత్యానే కాకుండా హిందువుల మనోభావాలను కూడాదృష్టిలో పెట్టుకొని తిరుమల గగనతలాన్నినోఫ్లయింగ్ జోన్‌గా కేంద్రప్రభుత్వం ప్రకటించాలి.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

### మంత్రుల వ్యాఖ్యలు అర్థరహితం!

అకాలవర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు గగ్గోలు పెడుతున్నారు. ముఖ్యమంత్రి కానీ, మంత్రులుకానీ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వం ఎన్ని విధాలా ఆదుకుంటుందని మనోధైర్యం రైతులకు కల్పించవలసిన తరుణంలో మొహం చాటేశారు. గత మార్చిమాసంలో అకాలవర్షాలకు జరిగిన పంటనష్టం అంచనాలు ఇంతవరకు పూర్తికాలేదు. రైతుల కష్టనష్టాలు అన్ని దినపత్రికల్లో పతాక శీర్షికలతో వస్తున్నాయి. అయినా మంత్రులు, అధికారులు నిమ్మకునీరెత్తినట్లు చోద్యంచూశారు. ధాన్యం కొనుగోలుచేయడంలేదు, చేసినదానికి చెల్లింపులు లేవు. చంద్రబాబుపై ఎదురుదాడికి మాత్రం అత్యుత్సాహం చూపిస్తారు.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి!

**అన్నిప్రభుత్వ పాఠశాలలో యోగ, ధ్యానం, క్రీడలు వంటివి తప్పనిసరి నిర్వహించాలని ఆదేశించింది. నియామక పరీక్షల్లో నెగ్గి, ఇంటర్వ్యూలలో ప్రతిభను కనబరచి ఉపా ధ్యాయ వృత్తిలోచేరి తరుచుగా వృత్యంతర శిక్షణతో బోధనలో మెలకువలు కనబరిచే సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉండేది కేవలం ప్రభుత్వపాఠశాలలోనే. మీరు నివసించే ఊరు మీదైనప్పుడు ఆ ఊరులో ఉండే బడి కూడా మీదే అవుతుంది. కాబట్టి ప్రతి పేరెంట్ తమ పిల్లల ఉజ్వలమైన భవిష్యత్ కోసం ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించి వారి ఎదుగుదలకు తోడ్పడాలి. ప్రభుత్వ పాఠశాలలు పూర్వవైభవం పొందాలంటే ఉపాధ్యాయుల కృషితోపాటు సమాజ భాగస్వామ్యం తప్పనిసరి.**

నరేందర్ రాచమల్ల

వేసవి సెలవులు పూర్తవుతూ బడులు తెరుచుకోనుండడంతో పిల్లలంతా ఆటపాటలకు స్వస్తిపలుకుతూ సందడి చేస్తుంటే ప్రభుత్వ బడుల నుండి అభ్యసన పట్ల హామీ లభించడం లేదంటూ పేరెంట్స్ అందరూ ప్రైవేట్ పాఠశాలలవైపు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించాలంటే భారీ ఫీజులు. ఈ ఫీజుల వివరాల విషయంలో తల్లిదండ్రుల గుండెల్లో అలజడి చెలరేగి వారిని ఏ పాఠశాలలో చేర్పించాలో సంకటస్థితి ఎదుర్కొంటున్న సందర్భం. సమాజం ఆలోచనా ధోరణి పూర్తిగా మారిపోవడంతో దేశ విద్యారంగంలో గత రెండు దశాబ్దాలుగా ఎనలేని మార్పులు చోటు చేసుకున్నాయి. సమాజంలో నానాటికీ చిన్న కుటుంబాల సంఖ్య పెరగడం, వారి పిల్లలకు ప్రాథమిక స్థాయి నుంచే నాణ్యమైన విద్యను అందించాలనే తపనతో అవకాశాలను అందిపుచ్చుకుంటూ ప్రపంచస్థాయి విద్యనుతమ పిల్లలకు అందించాలనే స్పృహ కూడా తల్లిదండ్రులలో బాగా పెరిగిపోయింది. ఈ ఆలోచనను పునాదిగా చేసుకొని కొందరు నిరుద్యోగులైన విద్యావంతులు ప్రైవేట్ పాఠశాలలను ఏర్పాటు చేసుకుని తమ జీవితాలను వెలిగించుకోవాలని భావిస్తున్న తరుణంలో విద్యారంగంలోకి పెద్ద పెద్ద కార్పొరేట్ గ్రూపులు ప్రవేశించి వ్యాపార దృక్పథంతో కోట్లు గడించే కామధేనువుగా మార్చేశారు. ప్రాథమిక స్థాయి నుండే కాన్సెప్ట్ స్కూళ్లు, కార్పొరేట్ స్కూళ్లను స్థాపించి మధ్యతరగతి వారిని, ఆ పైస్థాయి వర్గాన్ని కూడా విశేషంగా ఆకర్షిస్తున్నారు. దీంతో ఇన్నాళ్లుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద వర్గాలు కూడా కార్పొరేట్ విద్యకు వెంపర్లాడటం ప్రారంభించారు. ఇందుకు కారణం భిన్న నేపథ్యాలున్న కార్పొరేట్ పాఠశాలలతో పోటీపడి ప్రభుత్వపాఠశాలల్లో విద్యా ప్రమాణాలు సరిలేవన్న నమ్మకం సన్నగిల్లడమే. కానీ ఇది అభిలషణీయం కాదు. ఆంగ్లభాషా వ్యామోహం, పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయుల కొరత వంటి కారణాలతో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత లోపించిందని దుష్ప్రచారం చేస్తూ పేద, మధ్యతరగతి పిల్లల తల్లిదండ్రులను భయాందోళనకు గురి చేస్తున్నారు. కానీ నేటికి కూడా పేదవర్గాలకు చాలా వరకు అండగా నిలుస్తున్నవి ప్రభుత్వ పాఠశాలలే. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధిస్తున్నా వాటివైపు చూసేందుకు జనం జడుస్తున్నారంటేకారణం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయ లోపంతో ప్రభుత్వ పాఠశాలల నుండి జవాబుదారీతనం లేకపోవడం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు అలంకారప్రాయంగా మారడం, ప్రతిరెండు సంవత్సరాలకు జరిగే స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఎలక్షన్స్ సకాలంలో నిర్వహించకపోవడం, వనరులు, మౌలిక వసతులతోపాటుగా విద్యాశాఖ సకాలంలో ప్రమోషన్స్ నిర్వహించకపోవడం, పర్యవేక్షణ లోపించడం కూడా ప్రధానమైన కారణాలుగా అంగీకరించకతప్పదు. విద్యాబోధన అంటే విద్యార్థిని అక్షరాస్యుడిగా మార్చడమే కాదు. సర్దుబాటు, సమతుల్యం, సమగ్ర మూర్తిమత్వం గల పౌరునిగా రూపాంతరం చెందడం అనే ముఖ్యమైన అంశాన్ని విద్యాబోధనలో విస్మరించి కేవలం అంకెలు, అక్షరాలు నేర్పే యంత్రాలుగా మారుస్తున్నారు. తత్ఫలితంగా సమాజంలో ఊహాజనిత పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అంటే కారణం కొఠారి కమిషన్ చెప్పినట్లు పాఠశాలలో సరైన విధంగా నైతిక విద్య, విలువల విద్యను అందించకపోవడమే. కాబట్టి కొఠారి కమిషన్ సూచనలు పరిగణనలోకి తీసుకోవడం తప్పనిసరి. అప్పుడే ఊహాజనిత పరిణామాలకు చెక్‌పెట్టవచ్చు. కాబట్టి ఆ




దిశలో విద్యాబోధన జరగాలి. సమాజం అంచనాలకు అనుగుణంగా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు ప్రారంభించినా సామాన్యులు సైతం వాటివైపు మొగ్గు చూపడంలేదంటే జరుగుతున్న పొరపాటు ఎక్కడా అని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ప్రభుత్వంతోపాటు ఉపాధ్యాయులపైన కూడా ఉంది. అందుకని ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులకు సరైన మార్గదర్శకం చేస్తూనే ప్రభుత్వంతో సానుకూల చర్చలు జరిపి ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీచేసి ఇన్‌ఛార్జీల పాలనకు స్వస్తి పలకాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో నేడు అత్యధిక లాభాలు అందించే పరిశ్రమగా విద్యావ్యాపారం నడుస్తున్న తరుణంలో తమకున్న ఒకరిద్దరు పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే తల్లిదండ్రుల తపనే అవకాశంగా ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. కళ్లముందుఅందాల బృందావనాలు చూపిస్తూ ఎక్కడికక్కడ లెక్కకుమించి ప్రకటనలతో ఆకర్షిస్తున్నారు. వాస్తవానికి నాణ్యమైన వసతులతో, సుశిక్షితులైన ఉపాధ్యాయులతో ఉన్న ప్రమాణాలతో నడిచే పాఠశాలలు కొద్దిమాత్రమే ఉన్నాయి. అత్యధిక పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల ముక్కుపిండి వేలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యావ్యాపారంలో లాభాలు గడిస్తున్నాయి. బాగా చదివే విద్యార్థులను ఎంచుకొని తమతమ పాఠశాలల్లో చేర్చుకొని దండన, శిక్షలతో వారికి కాస్త మెరుగుపెడుతున్నాయి. విద్యార్థి సామర్థ్యాన్ని తమ ప్రతిభగా చెప్పుకుంటూ మా పాఠశాలలో చేరితే అందరిని ఇలాగే మార్చేస్తామంటూ లక్షలు ఖర్చు చేసి ప్రకటనలు గుప్పిస్తూ కోట్లు ఆర్జిస్తున్నారు. ఇదే వాస్తవమని భ్రమపడుతూ మనో విజ్ఞానశాస్త్రపరంగా అసాధ్యమనే విషయాన్ని పిల్లల తల్లిదండ్రులు గుర్తించడం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యా వ్యవస్థలో నూతన పోకడగా ఆటస్థలమనేది లేకుండా, అపార్ట్‌మెంట్‌లలో తరగతి గదులలోనే ప్రార్థన నిర్వహిస్తూ మానసిక ఉల్లాసానికి ఆటలు, వ్యాయామ విద్య ఇతర సహపాఠ్య కార్యక్రమాలకు అవకాశం లేకుండా ఉదయం 8నుంచి రాత్రిపూట8వరకు పాఠశాలలు నిర్వహిస్తున్నారు. పైతరగతుల పాఠాలు కింది తరగతిలోనే బోధిస్తుండడంతో విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెరుగుతోంది. వేలాది రూపాయలు చెల్లించి తమ పిల్లలను బట్టి పట్టే యంత్రాలుగా తల్లిదండ్రులే మార్చుకుంటున్నారు. పక్కింటి వాళ్ల అబ్బాయో, అమ్మాయో టెక్నో స్కూళ్లలో చేరారని సమాజంలో తమ స్టేటస్ తగ్గకూడదు అంటే మా పిల్లలను కూడా కార్పొరేట్ పాఠశాలలో చేర్పించాలనే మనస్తత్వాన్ని విడిచిపెట్టాలి. స్థానికంగా ఉన్న ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించి స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాలకు హాజరై విద్యార్థుల అభ్యసన విషయంలో ప్రశ్నించడం మొదలు పెట్టినప్పుడు ఆటోమేటిక్‌గా ఉపాధ్యాయులు జవాబుదారీతనం వస్తుందని గ్రహించాలి. ప్రభుత్వం ప్రతి ప్రభుత్వపాఠశాలలో పౌష్టికాహారంతోపాటు వారానికి మూడు గుడ్లను కూడా అందిస్తుంది. అంతేకాదు ఈ విద్యాసంవత్సరం నుండే రోజు తప్పించి రోజు ఉదయం పిల్లలకు రాగిజావ అందించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. ప్రతి విద్యార్థికి ఉచితంగా రెండు జతల బట్టలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఈ విద్యాసంవత్సరం నుండి 1–5 తరగతుల విద్యార్థులకు ఉచిత వర్క్‌బుక్‌లు 6–10 తరగతి విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్‌ను కూడా అందించనుంది. అన్నిప్రభుత్వ పాఠశాలలో యోగ, ధ్యానం, క్రీడలు వంటివి తప్పనిసరి నిర్వహించాలని ఆదేశించింది. నియామక పరీక్షల్లో నెగ్గి, ఇంటర్వ్యూలలో ప్రతిభను కనబరచి ఉపాధ్యాయ వృత్తిలోచేరి తరుచుగా వృత్యంతర శిక్షణతో బోధనలో మెలకువలు కనబరిచే సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉండేది కేవలం ప్రభుత్వపాఠశాలలోనే. మీరు నివసించే ఊరు మీదైనప్పుడు ఆ ఊరులో ఉండే బడి కూడా మీదే అవుతుంది. కాబట్టి ప్రతి పేరెంట్ తమ పిల్లల ఉజ్వలమైన భవిష్యత్ కోసం ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించి వారి ఎదుగుదలకు తోడ్పడాలి. ప్రభుత్వ పాఠశాలలు పూర్వవైభవం పొందాలంటే ఉపాధ్యాయుల కృషితోపాటు సమాజ భాగస్వామ్యం తప్పనిసరి. ●

# బాలకార్మిక వ్యవస్థ అంతమే పంతం కావాలి!

బుర్ర మధుసూదన్ రెడ్డి

కరోనా వాతావరణ ప్రతికూల విపత్తుల ఫలితంగా బాలకార్మికుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా 217 మిలియన్ల బాలకార్మికులు (ప్రతి పది మందిలో ఒకరు) ఉన్నారని గమనించాలి. బాలకార్మిక వ్యవస్థ ముఖ్య దుష్ఫలితాల్లో బాలికల లైంగిక వేధింపులు, విద్యకు దూరం కావడం, శరీరక మానసిక ఎదుగుదల మందగించడం, అసంఘటిత కార్మికుడిగా బతుకు భారం కావడం లాంటివి వస్తాయి. 5–14 లోపు వయస్సు కలిగిన బాలల్ని పనిలో వినియోగించడం చట్టపరంగా నేరంగా చూడబడుతుంది. కౌమారదశలో 14–18 ఏళ్లలోపు యువతను పరిమిత గంటలు సురక్షిత పనులకు మాత్రమే వినియోగించవచ్చని ప్రమాదకర వాతావరణం, రసాయనాలు లాంటి పరిశ్రమల్లో పనికి వినియోగించవద్దని చట్టం చేయబడింది. విపత్తుల విజృంభణతో పేదలందరూ నిరుపేదలుగా, ఉద్యోగులు నిరుద్యోగులుగా మారడం చూస్తుండగానే జరిగిపోయింది. ఆర్థిక అభద్రత, కుటుంబ ఆదాయం తగ్గడం, సాంఘిక భద్రత కొరవడడం, పాఠశాలలు లేకపోవడం లాంటి కారణాలతో పేదకుటుంబాల పిల్లలు కార్మికులుగా అవతారమెత్తడం మినహా మరోమార్గం లేకుండాపోయింది. లాక్‌డౌన్‌లు పేదలపాలిట అశనిపాతంగా మారిన విషయం మరిచిపోలేదు. పని లేకపోవడంతో ఆకలి చావులకు ఆస్కారం ఏర్పడింది. విద్యాలయాల మూసివేతతో కనీసం మధ్యాహ్న భోజన వసతులకు కూడా దూరం కావడం జరిగింది. బాలల హక్కులను, స్వేచ్ఛను హరించే బాలకార్మిక వ్యవస్థ అనే దురాచారాన్ని రూపుమాపడానికి 2002 నుంచి ఐరాస, యూనిసెఫ్, అంతర్జాతీయ కార్మిక సంస్థసంయుక్తంగా ప్రతియేటా జూన్ 12న ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినం పాటించడం ఆనవాయితీగా మారింది. ఐరాస తీర్మానం ప్రకారం2021 యేడాదిని అంతర్జాతీయ బాలకా ర్మికవ్యవస్థ నిర్మూలన సంవత్సరంగా కూడా జరుపుకోవడం చూశాం. ఐరాస రూపొందించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2025 నాటికి




బాలకార్మిక వ్యవస్థను అంతం చేయాలని సంకల్పించి తగు కార్యాచరణను అమలు పరుస్తున్నారు. ఆఫ్రికా, ఆసియా, పసిఫిక్ ప్రాంతాల్లోనే 90 శాతం బాలకార్మికులు ఉన్నారని అర్థం అవుతున్నది. ఆఫ్రికాలో 72 మిలియన్లు (20 శాతం) ఆసియా–పసిఫిక్‌లో 62 మిలి యన్లు (7 శాతం,) అమెరికాలో 11 మిలియన్లు (5 శాతం,) యూరప్ సెంట్రల్ ఆసియాలో 1 మిలియన్ (4 శాతం) అరబ్ ప్రాంతంలో 3 శాతం బాలకార్మికులు ఉన్నారని అంచనా. సహజంగానే పేద ఆర్థికంగా వెనుకబడిన దేశాల్లో చిన్నారి చేతులకు కార్మిక సంకెళ్లుపడుతున్నాయి. పేద, మధ్య ఆదాయ దేశాల్లో 9 శాతం ఉన్నత మధ్యతరగతి ధనికదేశాల్లో 7శాతం బాలకార్మి కులు ఉన్నారు. 5–17ఏళ్లలోపు వయస్సు ఉన్న 73మిలియన్ల బాలలు ప్రమాదకర విషవలయంలో మగ్గుతున్నారు. బాలకార్మికుల్లో 5–11ఏళ్ల వారు 48 శాతం, 12–14 ఏళ్లవారు 28 శాతం, 15–17 ఏళ్లలోపు వారు 24 శాతం ఉన్నారు. బాలకార్మికులు ముఖ్యంగా 71శాతం వ్యవసాయం, వ్యవసాయానుబంధ రంగాల్లోనే పనిచేస్తున్నారని, 17 శాతం సేవారంగంలో, 12శాతం పారిశ్రామికరంగంలో గడుపుతున్నారని తేలింది. ప్రపంచ బాలకార్మికవ్యవస్థ వ్యతిరేకదినం2023 నినాదంగా వీక్ ఆఫ్ ఆక్షన్ అగెనెస్ట్ చైల్డ్ లేబర్ అనే అంశాన్ని తీసుకున్నారు. విపత్తులతో నిరుపేద కుటుంబాలకు చెందిన అభాగ్యబాలలు అక్రమ రవాణా, అమ్మాయిలు, బలవంతపుకార్మిక సంకెళ్లు, పేదల అవసరాన్ని ఆసరాగా చేసుకొని లొంగదీసుకోవడం లాంటి వాటికి లోనయ్యారు. ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేకదినం వేదికగా వారంరోజులపాటు పలు కార్యక్రమాలను నిర్వహించతలపెట్టారు. ఇటుకబట్టీలు, మట్టి తట్టలు, బాణసంచా తయారీలు, వ్యవసాయ కూలీలు, గృహసం బంధపనులు, వెట్టి చాకిరీలు, శ్రమదోపిడీ, అమానవీయ చర్యలు, వలసలు, గృహవసతి లేమి లాంటిప్రమాదకర పనుల్లో చిన్నా రులు బతుకులు చితికిపోవడం అమానవీయం. దీనిని గమనించి ప్రభుత్వాలు, స్వచ్ఛందసంస్థలు, కార్మిక సంఘాలు, పౌరసమాజం సమన్వయంతో నడుంబిగించి బాలలకువేసిన కార్మిక సంకెళ్లనుతొలగించే ముమ్మర ప్రయత్నాలుచేయాలి. బాలల్ని శారీరక, మానసిక, సాంఘిక, మానవీయ కోణంలో ఎదిగేలా పటిష్టచర్యలు చేపట్టాలి. ●

# మాతాశిశు సంక్షేమమే ప్రగతికి గీటురాయి!

డా.మధుపాళి

ప్రతి వెయ్యి మంది జన్మించిన ఐదు యేళ్లలోపు శిశువుల్లో మరణించిన వారి సంఖ్యను శిశుమరణాల రేటు (ఇన్ఫాంట్ మోర్టాలిటీ రేట్, ఐయంఆర్)గా వర్ణిస్తారు. దేశ శిశుమరణాల రేటు ఆధారంగా ఆ దేశ ప్రజల ఆరోగ్య సంక్షేమం ఉంటుందని మనకు తెలుసు. ఇటీవల విడుదల చేసిన రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం ప్రస్తుత శిశుమరణాల రేటు 28 (ప్రతి వెయ్యి శిశు జననాల్లో 28 మరణాలు) ఉందని తెలుస్తున్నది. గత వివరాల ప్రకారం భారతదేశ శిశుమరణాల రేటు 44 నుంచి నేడు 28కి తగ్గించడం కొంత విజయమే అయినా ఈ సమస్యను ప్రధానమైందని తలచి మరింత కృషి చేయాల్సి ఉందని గమనించాలి. యూనిసెఫ్- 2020 నివేదిక ప్రకారం శిశుమరణాల రేటు అతి తక్కువగా ఉన్న దేశాల జాబితాలో 1.54తో ఐస్‌లాండ్, 1.56తో సాన్ మరీనో, 1.65తో ఎస్టోనియా, 1.76తో స్లోవియా, 1.79తో నార్వే, 1.82తో జపాన్, 1.85తో సింగపూర్, 1.88తో ఫిన్‌లాండ్, 1.95తో మాంటెనిగ్రో, 2.15తో స్వీడెన్‌లు ఆదర్శంగా నిలుస్తున్నాయి. 2022లో ప్రపంచ దేశాల సగటు శిశుమరణాల రేటు 27 ఉంది. అత్యధిక శిశుమరణాల రేటు నమోదైన దేశాల జాబితాలో సియెరా లియోన్‌లో 80 సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లికన్‌లో 76, సోమాలియాలో 73, నైజీరియాలో 72, కాంగోలో 64, సౌత్ సూడాన్‌లో 63, మాలిలో 59 అగ్రభాగాన నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా ఐదేళ్ల లోపు వయస్సు ఉన్న శిశువుల్లో యేడాదికి నాలుగు మిలియన్ల (75 శాతం) మరణాలు నమోదు అవుతున్నాయి. 2020లో తొలి మాసంలోనే 2.4 మిలియన్లు 1 మిలియన్ తొలి గంటలో (ఐదేళ్లలోపు మరణాల్లో 47 శాతం) శిశు మరణాలు నమోదు కావడం విచారకరం. ఆఫ్రికన్ ప్రాంతంలో యేడాదిలోపు శిశువుల మరణాల రేటు 52 ఉండగా, యూరోప్ ప్రాంతంలో ఏడు ఉన్నది. గ్రామీణ భారతంలో ఐయంఆర్ 48 నుంచి 31వరకు, పట్టణాల్లో 29 నుంచి 19 వరకు తగ్గడం గమనించారు. అంతర్ రాష్ట్రాలు, పట్టణాలు, గ్రామాల మధ్య శిశుమరణాల రేటులో వ్యత్యాసాలు కొన్ని ప్రమాదకర వాస్తవాలను వెల్లడిస్తున్నాయి. గత కొన్ని దశాబ్దాలుగా శిశుమరణాల రేటు తగ్గినా ప్రతి 36 మంది శిశువుల్లో ఒకరు యేడాదిలోపు మరణించడం గమనించారు. భారతదేశంలో క్రమంగా శిశుమరణాల రేటు తగ్గినప్పటికీ మన ఇరుగుపొరుగు దేశాలతో పోల్చితే మనం వెనుకబడి ఉన్నామని తెలుస్తున్నది. బంగ్లాదేశ్, నేపాల్‌లో ఐయంఆర్ 24, భూటాన్‌లో 23, శ్రీలంకలో ఆరు ఉండగా పాకిస్థాన్‌లో మాత్రం 56 వరకు ఉండడం గమనించాలి. పెద్ద దేశాలైన బ్రెజిల్, చైనాల కన్నా భారత శిశుమరణాల రేటు ఎక్కువగా ఉందని తెలుస్తున్నది. భారత రాష్ట్రాల్లో అత్యల్ప ఐయంఆర్ మిజోరాంలో 3, కేరళలో 6 నమోదైంది. చిన్న రాష్ట్రాల్లో శిశుమరణాలు తక్కువగా నమోదు



కావడం గమనించారు. యంపిలో 43, యూపిలో 38, ఛత్తీస్‌గఢ్‌లో 38, బీహార్‌లో 27, జార్ఖండ్‌లో 25 శిశుమరణాల రేటు అధికంగా ఉండడం విచారకరం. దేశంలో తొలిపుట్టిన రోజు ఉత్సవాలు జరుపుకోకుండానే శిశువులు తుదిశ్వాస విడవడం గర్హనీయం. డబ్ల్యూహెచ్ఓ వివరాల ప్రకారం భారతీయ శిశువుల్లో పోషకాహారలోపం అధికంగా ఉండడంతో సాధారణ బాల్య జబ్బులైన డయేరియా, న్యూమోనియా, మలేరియా లాంటి అనారోగ్యాలకు కూడా శిశు బలికావడం శోచనీయం. పోషకాహారలోపంతో వ్యాధినిరోధకశక్తి పడిపోవడం, మరణాల రేటు పెరగడం సహజంగా జరుగుతోంది. 2022లో ఆంధ్రాలో 24, తెలంగాణలో 21 శిశుమరణాల రేటు ఉండడం విచారకరమే. 2021లో దేశంలో ఐయంఆర్ 30 ఉండగా, పట్టణాల్లో 20, పల్లెల్లో 34గా నిర్ధారించబడింది. తెలంగాణలో శిశుమరణాల రేటు 23 (గ్రామీణంలో 26, పట్టణాల్లో 18) ఆంధ్రప్రదేశ్‌లో25 (గ్రామీణంలో 28, పట్టణాల్లో 19గాన మోదైంది. 2018లో ఐయంఆర్ దేశంలో 32, తెలంగాణలో 27, ఆంధ్రప్రదేశ్‌లో 29గా నిర్ధారించబడిన విషయం మనకు తెలుసు. 2014లో తెలంగాణలో ఐయంఆర్ 39 ఉండేదని గమనించాలి. తెలంగాణలో మాతాశిశు సంక్షేమశాఖ చేపట్టిన చర్యలతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరగడం, మాతాశిశు ఆరోగ్యం కొంత మెరుగుపడడం గమనించబడింది. శిశు సంబంధ ఔషధాల కొరత, నైపుణ్యం కలిగిన వైద్యసిబ్బంది లేమి, తాగేనీటి అలభ్యత, పోషకాహారలోపం లాంటి సమస్యలు ప్రజారోగ్యాన్నే కాకుండా శిశుమరణాల రేటును ప్రభావితం చేస్తున్నాయని విధితమవుతోంది. తీవ్రాతితీవ్రమైన పోషకాహారలోపం (సివియర్ అక్యూట్ మాల్‌న్యూట్రిషియన్, యస్ఏయం) భారతీయ బాలల్లో ప్రమాదకరంగా మారింది. ఒక మోస్తారు పోషకాహారలోపం (మాడరేట్ మాల్ న్యూట్రిషియన్, యంఏయం)తో బాధపడుతున్న భారత బాలలు కూడా మరణాల అంచున ఉన్నారని అర్థం అవుతున్నది. భారత్‌లో తక్కువ బరువు కలిగిన శిశు జననాలు మరో తీవ్ర సమస్యగా నిలుస్తున్నది. ఇండియాలో ఆస్పత్రి ప్రసవాలు కొంత పెరిగినా, అన్ని ఆస్పత్రుల్లో సమాన అవసర వసతులు లేవని, నైపుణ్యం కలిగిన వైద్య సిబ్బంది కొరత కూడా ఐయంఆర్ సమస్యాగ్నికి ఆజ్యంపోస్తున్నది. భారతీయ మాతల్లో పోషకాహార సమస్య కూడా శిశు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నది. తాజా నేషనల్ ఫామిలీ హెల్త్ సర్వే వివరాల ప్రకారం 15–49 ఏళ్ల వయస్సు గల భారత గర్భిణీ స్త్రీల్లో 52శాతం రక్తహీనతతో బాధపడుతున్నట్లు తెలుస్తున్నది. తల్లీబిడ్డల్లో రక్తహీనతతో మాతాశిశు ఆరోగ్యం దెబ్బతింటున్నది. ప్రభుత్వాలు జిడిపిలో ఒక్క శాతం మాత్రమే వైద్య ఆరోగ్యాలకు వెచ్చించడం సమస్య తీవ్రతను జటిలం చేస్తున్నది. ఢిల్లీ, త్రిపుర, లాంటి రాష్ట్రాలు జిడిపిలో 10 శాతం వరకు వైద్య ఆరోగ్యాలకు వెచ్చించడం హర్షదాయకం. అనుసరణీయం. నేటి శిశువులే రేపటి పౌరులు. నేటి శిశు ఆరోగ్యమే రేపటి దేశ సౌభాగ్యం. శిశురక్షణ మనందరి బాధ్యత. శిశు ఆరోగ్య యజ్ఞంలో ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు తమతమ కర్తవ్యాలను నిర్వహించాలి. పోషకాహార భద్రత ప్రాథమిక మానవ హక్కు కావాలి. శిశు మరణాలు జాతికి మాయని మచ్చలని, పోషకాహార లభ్యతే సరైన ఔషధమని గుర్తిద్దాం. మాతాశిశు ఆరోగ్య పరిరక్షణ ప్రథమ కర్తవ్యమని ప్రభుత్వాలు కళ్లుతెరవాలి. కుటుంబాలకు పోషకాహార భద్రత కల్పిద్దాం. చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు విరబూసేలా ప్రతి ఒక్కరం కంకణబద్ధులం కావాలి. మన పిల్లలే మనదేశ భవ్యభవిత వెలుగులని నమ్ముదాం. ●

# ఆనాడు అవినీతి వ్యతిరేక ఉద్యమం

## నేడు నియంతృత్వానికి వ్యతిరేక పోరాటం: రామ్‌లీలా మైదాన్ మహార్యాలీలో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,జూన్ 11:** అవినీతికి వ్యతిరేకంగా 12 ఏళ్లక్రితం ఇదే మైదానంలో ఉద్యమించామని, ఇపుడు కొత్తగా ఒక నియంతను తొలగించేందుకు మళ్లీ ఉద్యమిస్తున్నామని, ఆనాడు అవినీతికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఫలితాలు సాధించామని, నేటి ఉద్యమంలో కూడా ఖచ్చితంగా విజయం సాధిస్తామని ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్ ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలామైదాన్‌లో వేలాదిగా హాజరయిన పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఎన్నికైన ప్రజాప్రభుత్వం అధికారాలను కేంద్రం దోపిడీచేస్తోందని, ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తెచ్చి అధికారాలపై ఆంక్షలు విధిస్తోందన్నారు. ఆనాడు అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండే ఆమ్ ఆద్మీపార్టీ ఆవిర్భవించిందని, ఇపుడు ఒక నియంత పరిపాలననుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి కల్పించేందుకు మళ్లీ పోరాటం ప్రారంభించినట్లు వివరించారు. కేంద్రం తీసుకువచ్చిన ఆర్డినెన్స్ నియంతృత్వ పోకడలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రామ్‌లీలామైదాన్ ఒక పవిత్రమైన వేదిక అని అదే వేదికపైనుంచి మళ్లీ ఒక నియంతను తొలగించేందుకు పోరాటం ప్రారంభించామన్నారు. తిరిగి మళ్లీ ప్రజాస్వామ్య వ్యవస్థను తీసుకువచ్చేందుకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ కేంద్రం ఆర్డినెన్స్‌ను తీసుకురావడంపై ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. ఎన్నికల్లో గెలిచిన ఏపార్టీ అయినప్పటికీ ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికే అధికారాలు ఉంటాయని స్పష్టంగా చెప్పినప్పటికీ కేంద్రం న్యూఢిల్లీ అధికారాలన్నీ తమవద్దనే కొనసాగేటట్లు ప్రత్యేకార్డినెన్స్‌ను తెచ్చిందని కేజ్రీవాల్ దుయ్యబట్టారు. ఇపుడు సుప్రీంకోర్టు తప్పుచేసిందా? అని ఆయన ప్రశ్నించారు. ప్రధానమంత్రి నిబంధనలకు కట్టుబడి పనిచేస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. ఆయన ఏ ఒక్కరిమాట పట్టించుకోకుండా ఆర్డినెన్స్‌ను తెచ్చారన్నారు. ప్రధానిమోడీ తెచ్చిన ఆర్డినెన్స్‌తోనే ఢిల్లీలో నియంతృత్వం కొనసాగుతున్నదని తేలిందని, ఈ ఆర్డినెన్స్‌ద్వారా ప్రజలే అత్యున్నత వ్యక్తులు కాదని ప్రధానిమోడీ సర్కారు తేల్చిచెప్పిందని, లెఫ్టినెంట్ గవర్నర్ మాత్రమేనని చెపుతోందని ఆయన ఎద్దేవాచేసారు. ఢిల్లీలోప్రజలు వారికి ఇష్టం వచ్చిన పార్టీకి ఒట్టువేసి గెలిపించుకోవచ్చని, అయితే ఢిల్లీని మాత్రం కేంద్రమే పరిపాలిస్తుందని విమర్శించారు. కేవలం ఢిల్లీతోనే ఆగిపోదని, దేశంలోని ఇతర ప్రాంతాలు రాష్ట్రాలకు కూడా ఇటువంటి ఆర్డినెన్స్‌లు వస్తే ప్రమాదం ఉందన్నారు. ఈ ఆర్డినెన్స్‌లు రేపు మహారాష్ట్ర, రాజస్థాన్, పంజాబ్, మధ్యప్రదేశ్‌లలో వచ్చినా ఆశ్చర్యం లేదని ఆయన అన్నారు. గడచిన 21 ఏళ్లగా ప్రధానిమోడీ అధికారంలో ఉన్నారని, గుజరాత్ సిఎంగా 12ఏళ్లు, ప్రధానిగా తొమ్మిదేళ్లు పనిచేసారని, కానీ తాను కేవలం ఎనిమిదేళ్లపాటు ఢిల్లీ సీఎంగా పనిచేస్తున్నానని అన్నారు. ఢిల్లీలో ఎనిమిదేళ్ల సిఎంగా తాను ఎక్కువచేసానో లేక 21 ఏళ్లలోప్రధానిమోడీ ఎక్కువచేసారో అధ్యయనంచేయాలని కోరారు. పాఠశాలలు, ఆసుపత్రులు ఎన్నో ఏర్పాటుచేసానని, ప్రజలకు ఉచితంగా వైద్యం అందించానని, చిన్నారులకు ఉత్తమ విద్యను చేరువ చేసామని, ఉచిత విద్యుత్ అందించామని గుర్తుచేసారు. అయితే మోడీ మాత్రం తాను ఉచితాలను అనుచితంగా పంపిణీచేస్తున్నట్లు విమర్శించారన్నారు. మోడీజి మొత్తం దేశాన్ని, మొత్తంకేంద్ర ప్రభుత్వాన్ని ఆయన స్నేహితునికి అప్పగించారని ఆరోపించారు. దేశరాజధాని సంక్షేమం కోసం వారుచేస్తున్న కృషిని అడ్డగించేందుకే డిప్యూటిసిఎం మనిష్ సిసోడియా, సత్యేంద్రజైన్‌ను అరెస్టుచేసారన్నారు. కానీ పార్టీకి వందమంది సిసోడియాలు, వందమంది జైన్లు వస్తారన్నారు. త్వరలోనే వారు విడుదలవుతారని, ప్రజలకు మంచిచేస్తారన్నారు.

అలాగే ర్యాలీలో ప్రధానిమోడీ డిగ్రీపైనా ఆయన ప్రస్తావన చేసారు. కొందరు సాధువులు ఆయన కుటుంబీకులకు చెప్పారని మీవాడు పెద్దరాజు అయిపోతాడని చెప్పారని ఆయన ఎద్దేవాచేసారు. ఇపుడు ఆరాజు పెద్దనోట్లరద్దుతెచ్చి దేశ ఆర్థికవ్యవస్థను దెబ్బతీసా రన్నారు. కొందరు రెండువేల నోట్లు తీసుకురమ్మని కోరితే తెచ్చారని, ఇపుడు కొందరు అడిగారని రెండువేల నోట్లను రద్దుచేసారని, కొన్నాళ్ల తర్వాత మరికొన్ని నోట్లు రద్దుచే యాలనికోరితే అవికూడా చేస్తారని ఆయన ఎద్దేవాచేసారు. రాజ్యసభ ఎంపి కపిల్ సిబాల్ కూడా ఆప్ మహార్యాలీలో పాల్గొన్నారు. ప్రధాని మోడీకి, కేంద్రం చర్యలకు వ్యతిరేకంగా సమిష్టిగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.



## ఇమ్రాన్‌పై మరో భూ ఆక్రమణకేసు

### మాజీ ప్రధానిపై ఇప్పటివరకూ 140 కేసులు

**ఇస్లామాబాద్, జూన్ 11:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్‌పై మరో భూకుంభకోణం కేసు నమోదయింది. ఐదువేల కానాల భూమి అంటే 625 ఎకరాల భూమిని అత్యంత తక్కువధరలకే చట్టవిరుద్ధంగా దేశంలోని పంజాబ్ ప్రావిన్స్‌లో కొనుగోలుచేసారని ఆరోపణలు వచ్చాయి. దీనితో 70 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్‌పై మొత్తం 140 కేసులు నమోదయ్యాయి. ప్రధానిగా ఇమ్రాన్ ఉద్వాసనకు గురయిన తర్వాత గత ఏడాది ఏప్రిల్‌నుంచి ఇప్పటివరకూ భారీ సంఖ్యలోకేసులు నమోదుకావడం గమనార్హం. ఖాన్‌పై నమోదయిన కేసుల్లో ఎక్కువశాతం ఉగ్రవాదం, ప్రజల్లో హింసాత్మక వాదం రెచ్చగొట్టడం, ఆరాచకం దాడులు, దైవదూషణలు, హత్యాయత్నం, అవినీతి, మోసం వంటి కేసులే ఎక్కువ నమోదుచేసారు. పంజాబ్‌లోని అవినీతి వ్యతిరేకసంస్థ ఈకేసులు ఎక్కువభాగం నమోదయ్యాయి. ఇమ్రాన్ సోదరి ఉజమా ఖాన్ ఆమె భర్త పంజాబ్ మాజీ సిఎం ఉస్మాన్ బుజదార్‌లను కూడా ఈకేసులో నిందితులుగా నమోదుచేసారు. ఖాన్‌తోపాటు ఇతర అనుమానితులు 625 ఎకరాలబూమిని కారుచౌక ధరలకు కొనుగోలుచేసారని, పాకిస్థాన్ రూపాయిల్లో 13కోట్లకే కొనుగోలుచేసారని వాస్తవ ధర 600 కోట్ల రూపాయలుగా ఉందని అవినీతినిరోధకశాఖ ఏస్ వెల్లడించింది. రాజకీయ పరపతిని ఉపయోగించి 500కానాల భూమిని స్థానికులనుంచి లాక్కున్నారని, మూడేళ్లనుంచి అక్కడే ఉంటున్నవారిని ఖాళీచేయించి మరీ ఆక్రమించారని ఆరోపించింది. ఈ కేసులో ఉజ్మా,ఆమెభర్తను లాహోర్‌లోని జమన్‌పార్క్‌ప్రాంతంనుంచి అరెస్టు చేయాలని చూసారు. అయితే వారు తప్పించుకున్నారని, ఈకేసులో కీలక నిందితురాలు ఉజ్మా పేరిట ఐదువేల ఎకరాలభూమి ఉందని ఏస్ వెల్లడించింది. క్రికెట్ నుంచి రాజకీయాల్లోకివచ్చిన ఇమ్రాన్‌ఖాన్‌ప్రధానిగా పదవిచేపట్టి అనేక ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఆయనపై ప్రవేశపెట్టిన అవిశ్వాసతీర్మానం కేవలం అమెరికా నేతృత్వంలో జరిగిన కుట్ర అని రష్యా, చైనా, ఆఫ్ఘనిస్థాన్‌లపై స్వతంత్ర విదేశాంగ విధానం అవలంభించడంవల్లనే తనను గద్దెదించారని ఇమ్రాన్ అప్పట్లో ఆరోపణలు చేసారు.



## మళ్లీ కైసర్‌గంజ్ నుంచే ఎంపిగా పోటీచేస్తా

## కేంద్రంలో బిజెపికే మళ్లీ అధికారం

### కొందరు తిడుతున్నారు..మరికొందరు పొగుడుతున్నారు

### గోండా ర్యాలీలో రెజ్లింగ్‌చీఫ్ ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్

**గోండా(యుపి), జూన్ 11:** లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ రాజకీయ జీవితంలో బిజీ అయ్యాడు. ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో నరేంద్రమోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్లపాలన విజయంతంగా పూర్తిచేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన మహాసంకల్ప్ దివస్ ర్యాలీలో ఆయన మాట్లాడారు. 2024లో కూడా తాను ఉత్తరప్రదేశ్‌లోని కైసర్‌గంజ్‌నియోజకవర్గంనుంచే పోటీచేస్తానని చెప్పారు. బాధ, కన్నీరు, మోసం, ప్రేమలపై ఒక కవితను కూడా చెప్పిన బ్రిజ్‌భూషణ్ ఆయనకు వ్యతిరేకంగా నిరసనలు చేస్తునన రెజ్లర్ల పేర్లు ప్రస్తావించకుండానే పరోక్షంగా మాట్లాడారు. కొన్నిసార్లు కన్నీళ్లనే తాగాల్సి రావచ్చని, బాధను అనుభవించాల్సి ఉంటుందని, విషాన్నే మింగాల్సిన పరిస్థితి ఎదురవుతుందని, అన్నీభరిస్తేనే సమాజంలో మనుగడ సాగించగలమని నాప్రేమకు దక్కిన ప్రతిఫలం ఇదే అన్నారు. కొందరు నన్ను తిడుతున్నారు. పొగుడుతున్నారు. నాపేరే నిత్యం పలుకుతున్నారు అంటూ సాగిన ఈ కవితను 2024 ఎన్నికలకోసం బిజెపి నిర్వహించిన మహాసంపర్క్ అభియాన్‌సభలో బ్రిజ్‌భూషణ్ వినిపించారు. 2024లోకూడా కేంద్రంలో అధికారంలోకి వచ్చేది బిజెపియేనని బ్రిజ్‌భూషన్ చెప్పారు. కాంగ్రెస్ పాలనలో దేశం కోల్పోయిందంతా ప్రధాని మోడీ తీసుకువస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో 78వేల చదరపు కిలోమీటర్ల భారత భూమి పాకిస్థాన్ ఆక్రమించిందని, ఆనాడు జవహర్‌లాల్‌నెహ్రూ ప్రధానిగా ఉన్నారన్నారు. చైనా 1962లో దాడిచేసి 33వేల చదరపు కిలోమీటర్లు ఆక్రమించిందని, 19072లో పాకిస్థానీ ఖైదీలు సుమారు 92వేలమందిని భారత్ పట్టుకుందని బ్రిజ్‌భూషణ్ గుర్తుచేసారు. వీరందరిని అప్పగించేందుకు మాభూమిని మాకు అప్పగించాలన్న డిమాండ్‌పెడితే ఖచ్చితంగా మన భారత భూమి మనకు లభించేందని అనానరు. కాంగ్రెస్‌కు బదులుగా ప్రధానిమోడీ ఉండి ఉంటే కచ్చితంగా భారత్‌నుంచి ఆక్రమించిన భూమి మళ్లీ తిరిగి వచ్చేదన్నారు. కాశ్మీర్‌లో ప్రత్యేక అధికరణాలు రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం భవనాలు, రోడ్లు, వైద్యకళాశాలలు, యూనివర్సిటీలు, దేశీయంగానే రక్షణరంగ ఉత్పత్తి వంటివి వృద్ధిచెందుతున్నాయని పేర్కొన్నారు. అంతకుముందు ఐదో తేదీ ర్యాలీని నిర్వహించతలపెట్టినా భద్రతా కారణాల రీత్యా పోలీసులు అనుమతులు నిరాకరించడంతో గోండాలో ఈ ర్యాలీని నిర్వహించారు.

## ఒకే వేదికపై 2153 జంటలకు వివాహాలు

### మహావీర్ గోశాల సంస్థాన్ మహా కార్యక్రమం

**జైపూర్, జూన్ 11:** రాష్ట్రంలోని బారన్‌జిల్లాలో మహావీర్ గోశాల కల్యాణ్ సంస్థాన్ నిర్వహించిన సామూహిక వివాహాలు గిన్నిస్‌బుక్ ప్రపంచ రికార్డులకెక్కింది. ఒకేరోజు ఒకే వేదికపై 2153 జంటలకు సామూహిక పద్ధతిలో వివాహాలుజరిపించారు. సమాజంలోని పేద వర్గాలకు చెందిన వధూవరులను ఒకే వేదికపై ఒక్కటి చేసారు. వీరిలో అత్యధికశాతం 12 గంటల్లోనే జంటలు కాగా మరికొందరు 24 గంటల్లోనే దంపతులుగా మారారు. గతనెల 26వ తేదీ జరిగిన ఈ వివాహ వేడుక ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది. మొత్తం 2143 జంటలు వివాహం జరిపించినట్లు సంస్థాన్ తెలిపింది.



రాజస్థాన్ ముఖ్య మంత్రి అశోక్‌గెహ్లోత్, రాష్ట్ర మంత్రి గోసంరక్షణ శాఖ పర్యవేక్షకుడు ప్రమోద్‌జైన్ భయా లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మొత్తం 4286 మంది హిందూ, ముస్లిం మతాలకు చెందినవారు వివాహాలుచేసుకునేందుకు ఇక్కడకు వచ్చారు. వధూవరులు ఇద్దరూ పూలదండలు మార్చుకోవడంద్వారా ఈ వేడుకలు ప్రారం భం అయ్యాయి. వాటిలోపసుపు, ఎరుపు, గులాబీ పూలనను కూడా దండలుగా పంపిణీచేసారు. పూలదండలు మార్చుకున్న తర్వాత వీరిని రక్షణగా మండపం ప్రాంతానికి తీసుకువచ్చారు. ఆ తర్వాత వారు ఏడడుగులు నడిచి పెళ్లిప్ర మాణాలు చేసారు. ప్రతి జంటకు ఒక పురాణ వేదపండితుడి ఆధ్వర్యంలో వారి వారి ఆచారాలకు అనుగుణంగా పెళ్లి జరిపించారు. హిందూ పురోహితులు గాయత్రి పరివార్‌నుంచి రాగా ముస్లిం వధూవరులకోసం సమీప ప్రాంతాల్లోని ఖ్వాజీలను ఆహ్వానించారు. పెళ్లి పూర్తయిన తర్వాత రాజస్థాన్‌ప్రభుత్వం వీరికి సర్టిఫికేట్లు జారీ చేసింది. వారికి ప్రభుత్వం తరపుననే కాకుండా జైన్‌సంస్థాన్ తరపున ఆభరణాలు, టెలివిజన్, వంటపాత్రలు, రిఫ్రిజిరేటర్ వంటివి బహు మతులుగా వచ్చాయి. ఎక్కువమంది బారన్ జిల్లానుంచే వచ్చారు. 2002 నుంచి మహావీర్‌గోశాల కల్యాణ్‌సంస్థాన్ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. కేవలం ఆరుగంటల్లోనే ఈ సామూహిక వివాహాల తంతును పూర్తిచేసారు. 24 గంటల్లో అత్యధికసంఖ్యలో వధూవరులు దంపతులుగా మారడం జరిగింది. గతంలో 963 మందికి ఇదే తరహాలో వివాహాలుజరిపించారు.



## నాలుగునెలల్లో నాలుగువేలకు పైగా మహిళల కిడ్నాప్

### పెరూలో అంతుచిక్కని అదృశ్యాలు

**లిమా,జూన్ 11:** పెరూ దేశంలో ఈఏడాది జనవరినుంచి ఏప్రిల్ మధ్యకాలంలోనే 3400 మంది మహిళలు అదృశ్యం అయ్యారని ఆదేశ అంబుడ్స్‌మన్ కార్యాలయం ప్రకటించింది. ఆమహిళలకు ఏమయింది, వారంతా ఎక్కవ ఉన్నారు. 2023 మొదటి నాలుగునెలల్లోనే 3406 మంది ఆచూకీ తెలియడంలేదని ఫిర్యాదులు అందినట్లు అంబుడ్స్‌మన్ కార్యాలయం ప్రకటించింది. వారిలో కేవలం 1902 మంది ఆచూకీ మాత్రమే తెలిసిందని, ఇప్పటికీ 1504 మంది ఆచూకీ లభించలేదని ఒక నివేదిక ప్రకటించారు. పెరూలో ఈ మహిళల గల్లంతు అంశం ఇపుడు తీవ్రస్థాయిలో ఉంది. దేశంలో మహిళలపరిస్థితి ప్రమాదకరంగా ఉందని ఈ అదృశ్యం సంఘటనలు స్పష్టంచేస్తున్నట్లు అంబుడ్స్‌మన్ డిప్యూటీ ఇసాబెల్ ఓర్టిజ్ వెల్లడించారు. ఇలాంటి వాటిని పునరావృతంకాకకుండా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ప్రతి ఏటా ఇలాగే మహిళలు కనిపించకుండాపోతున్నారని డిప్యూటి వివరించారు. 33 మిలియన్ల జనాభా ఉన్న దేశంలో మహిళలపైనే ఎక్కువ అరాచకాలు జరుగుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆచూకీ తెలియని మహిళల్లో ఎక్కువభాగం కిడ్నాప్‌కు గురవుతున్నారని అన్నారు. 2022లో 5380 మంది మహిళలు ఎక్కువమంది టీనేజర్లు, బాలికలే దృశ్యం అయ్యారని, 2021లో నమోదయిన కేసులకంటే 9.7శాతం తక్కువ నమోదయి కొంత ఉపశమనం కలిగించిందని, అయినా కూడా ఇప్పటికీ మహిళల కిడ్నాప్‌లు అత్యంత ఎక్కువ సంఖ్యలోపెరూలో చోటుచేసుకుంటున్నాయన్నారు. వివిధ మహిళా ఎన్‌జిఒల వివరాలను బట్టిచూస్తే పోలీసులు, ప్రాసిక్యూటర్ కార్యాలయం అదికారులు దర్యాప్తులు సక్రమంగా చేయడంలేదని, పైగా ఈ మహిళలు వారంతట వారే స్వచ్ఛందంగా వెళుతున్నట్లు చెపుతున్నారని ఆరోపించారు.

## బ్రిటన్‌లో మండిపోతున్న ఎండలు

### సైనిక కవాతులో స్పృహతప్పిన ముగ్గురు సైనికులు

**లండన్, జూన్ 11:** బ్రిటన్ రాజధాని లండన్‌లో ఎండలు మండిపోతున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలకు చేరుకోవడంతో సైనికులు కూడా ఆ వేడికి తాళలేక స్పృహ తప్పి పడిపోతున్నారు. బ్రిటన్‌లో వార్షిక ట్రూపింగ్ ది కలర్ సందర్భంగా యువరాజు విలియమ్స్ ఎదుట సైనికులు పరేడ్ రిహార్సల్స్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ముగ్గురు సైనికులు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. చక్రవర్తి అధికారిక పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏటా జూన్‌లో లండన్‌ట్రూపింగ్‌ది కలర్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందుకోసం వార్షిక కవాతును కూడా నిర్వహిస్తారు. అందులోభాగంగానే ప్రిన్స్ విలియమ్స్ ఎదుట రిహార్సల్స్ చేస్తున్నారు. అదేసమయంలో వేడి ఎక్కువ ఉండటంతో ఆ వేడికి తాళలేక ముగ్గురుసైనికులు కుప్పకూలినట్లు బ్రిటన్‌మీడియా ప్రకటించింది. ప్రిన్స్ విలియం సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఒక ట్వీట్‌చేసారు. ఈ ఉదయం కల్నల్ రివ్యూలో పాల్గొన్న ప్రతి సైనికుడికి కృతజ్ఞతలు అని ట్వీట్‌చేసారు.



సైనికులు విధినిర్వహణలోభాగంగా కవాతు సమయంలో ఉన్ని ట్యూనిక్స్, బేర్ స్కిన్ టోపీలు ధరించడంతో ఎండకు తాళలేకపోయారు. దీనితో స్పృహకోల్పోయిన ఆసైనికులకు వైద్యులు తక్షణ చికిత్స అందించారు. కాగా జూన్17న అంగరంగవైభవంగా జరిగే ఈ కార్యక్రమాన్ని కింగ్ ఛార్లెస్3 పర్యవేక్షిస్తారు.

## మణిపూర్ అల్లర్లలో 50 వేలమంది నిరాశ్రయులు

### 349 శిబిరాల్లో ఆవాసం, ఇప్పటికీ ఇంటర్నెట్ బంద్, మిలిటెంట్ల ఏరివేత కొనసాగింపు

**ఇంఫాల్, జూన్ 11:** మణిపూర్‌లో రెండుజాతులమధ్య రగులుతున్న వైరం కారణంగా విధ్వంస కాండ పతాకస్థాయికి చేరింది. రంగంలోకి ఆర్మీ దళాలు, అస్సాం రైఫిల్స్ దిగి హింసాకాండనున అదుపులోకి తీసుకువస్తున్నా నాలుగైదు జిల్లాల్లో ఇప్పటికీ కొనసాగుతోంది.ఇప్పటివరకూ సుమారు 50వేలమందికిపైగా నిరాశ్రయులయ్యారు. 349 పునరావాస శిబిరాలను వీరికోసం ఏర్పాటుచేసినట్లు రాష్ట్ర సమాచార మంత్రి డా.ఆర్‌కెరంజన్ వెల్లడించారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, కీలక ప్రాంతాలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా మిలిటెంట్ల ఏరివేత కొనసాగుతోందన్నారు. 53 ఆయుధాలు, 39 బాంబులను రికవరీచేసామన్నారు. అల్లర్లకారణంగా జాతీయ రహదారులు స్తంభించి పోయి నిత్యావసర సరుకులు రావడం గగనం అయినందున ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది. ధరలను అదుపుచేసేందుకు తక్షణ కార్యాచరణ అమలు చేస్తున్నామని,ఎన్‌హెచ్37ద్వారానే నిత్యావసరాలను రవాణాచేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకూ 35 వేల మెట్రిక్ టన్నుల నిర్మాణరంగ సామగ్రి, ఇంధనం, ఇతర నిత్యావసర ఉత్పత్తులను మణిపూర్‌కు తెచ్చామన్నారు. 2376 ట్రక్కుల్లో వీటిని రవాణా చేసినట్లు తెలిపారు. మొత్తం 242



బ్యాంకుశాఖల్లో 198శాఖలు పనిచేస్తున్నాయన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌లు ఇచ్చిన పిలుపుమేరకు ఇప్పటివరక 990 ఆయుధాలు, 13,526ఆయుధ సామగ్రి ఇతర ఉత్పత్తులను ప్రభుత్వానికి అప్పగించినట్లు రంజన్ తెలిపారు. ఆయుధా లఅప్పగింతకు డ్రాప్‌బాక్స్‌లు ఏర్పాటుచేసామని ఇంఫాల్ ఈస్ట్ ఎమ్మెల్యే ఇంటివద్దనే డ్రాప్‌బాక్స్ ఏర్పాటుచేసారన్నారు. దీనితో గుట్టుచప్పుడు కాకుండా మొత్తం 130 ఆయుధాలను అధునాతన ఆటోమేటిక్ రైఫిళ్లను కూడా అప్పగించినట్లు రంజన్ వెల్లడించారు. ఎమ్మెల్యే ఎల్‌సుశీంద్రో మైటీ ఇంటి వద్దనే ఒక పెద్ద షెడ్డు ఏర్పాటుచేసారని, తస్కరించుకుపోయిన ఆయుధాలన్నింటినీ ఇక్కడే ఉంచినట్లు తెలిపారు. మైటీతెగలు తమను ఎస్టీజాబితాలో చేర్చాలన్న డిమాండ్‌తోనే ఘర్షణలు మొదలయ్యాయి. కుకీ తెగలు వీరిని చేర్చడంపై తీవ్ర అభ్యంతరాలను వ్యక్తంచేస్తున్నారు. అక్కడినుంచే హింసతో మణిపూర్ మొత్తం అట్టుడికిపోతోంది.

## అణువనరులు శక్తివంతమైతేనే ఒప్పందాల అమలు సాధ్యం

### ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖొమైనీ

**దుబాయి, జూన్ 11:** దేశంలోని అణు వనరులు పటిష్టంగా ఉంటేనే టెహరాన్ వివాదాస్పద అణు వ్యవహారంపై పశ్చిమదేశాలతో ఒప్పందం ఆచరణ సాధ్యమవుతుందని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖొమైనీ అన్నారు. పశ్చిమ దేశాలతో అణుఒప్పందం చేసుకోవడంలో తప్పేమీ లేదని, మన దేశంలోని అణు ఉత్పత్తిరంగ మౌలికవనరులు శక్తివంతంగా ఉంటేనే అది సాధ్యం కాగలదని ఆయన అన్నారు. ఐక్యరాజ్య సమితి అణుభద్రత వలయంలోనే టెహరాన్ అణు కార్యకలాపాలు కొనసాగించాల్సి ఉంటుందని ఖొమైనీ అన్నారు. గత యేడాది సెప్టె ంబరు నుంచి ప్రతిష్టంభనలో ఉన్న అణుసంపన్న ఆరుదేశాలతో కూడిన 2015 నాటి ఇరాన్ అణుఒప్పందాన్ని పునరుద్ధరించే విషయమై ఇరాన్-అమెరికా మధ్య పరోక్ష చర్చలు జరుగుతున్నాయి. అయితే ఈ విషయంలో అసమంజసమైన డిమాండ్లతో రెండువైపులా పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయే తప్ప ఆశించిన ఫలితాలు లేవన్నారు. అమెరికా అప్పటి అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నేతృత్వంలో 2018లో అమెరికా అణు ఒప్పందం ఉపసంహారణకు ప్రతిచర్యగా 2019లో ఇరాన్ కూడా అణు ఒప్పందంలోని నియమనిబంధనల ను ఉల్లంఘించడం మొదలుపెట్టింది. అంతర్జాతీయ ఆంక్షలను ఎత్తివేయడానికి బదులుగా టెహరాన్‌లో అణ్వాయుధాలను అభివృద్ధిని కష్టతరం చేసేలా 2015నాటి ఇరాన్ అణు ఒప్పందం ఇరాన్‌ను చెందిన యురేనియం శుద్ధి కార్యకలాపాలకే పరిమితం చేసింది.

అయితే తాము అణ్వాయుధాలను సమకూర్చుకోవాలనుకుం టున్నట్లు వచ్చిన ఆరోపణలను ఇరాన్ తోసిపుచ్చింది. అమెరికా, ఇరాన్ మధ్యంతర ఒప్పందానికి చేరువవుతున్నట్లు వచ్చిన ఓ నివేదికను కూడా ఈసందర్భంగా రెండు దేశాలు నిరాకరించాయి. ఇరాన్‌పై ఉన్న అంతర్జాతీయ ఆంక్షల ఉపసంహారణకు బదులుగా టెహ్రాన్ తన అణుకార్యకలాపాలను నియంత్రించుకుంటుందని, ఈ మేరకు ఆ రెండు దేశాల మధ్య తాత్కాలిక ఒప్పందం జరిగిందన్న నివేదికలు, ప్రచారాన్ని రెండు దేశాలు కూడా ఖండించాయి.

## నాభార్యపై వందమందికిపైగా దాడిచేసి హింసించారు

### జిల్లా ఎస్‌పికి జమ్ముకాశ్మీర్ నుంచి ఆర్మీజవాను ఫిర్యాదు

**చెన్నై, జూన్ 11**: రాష్ట్రంలోని తిరువన్నామలై జిల్లాలో తన భార్య నడుపుకుంటున్న షాపుపై కొందరు ఆగంతకులు దాడిచేసి విధ్వంసంచేసారని, అంతేకాకుండా తన భార్యను అర్ధనగ్నంగా చేసి సుమారు వందమందికిపైగా ఆమెపైకి లంఘించి విపరీతంగా కొట్టారని ఒక ఆర్మీజవాను తమిళనాడు డిజిపి, జిల్లా ఎస్‌పిలకు ఫిర్యాదుచేసాడు. అంతేకాకుండా ఆర్మీజవాను రూపొందించి విడుదలచేసిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఒక రిటైర్డ్ ఆర్మీ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎన్ త్యాగరాజన్, ఈ విడియోను షేర్‌చేసారు. ఆర్మీజవాన్ హవల్దార్ ప్రభాకరన్ తన భార్యకు జరిగిన ఘోర అవమానాన్ని ఈ విడియోలో వివరించాడు. ప్రస్తుతం ఆతడు జమ్ముకాశ్మీర్‌లో విధులునిర్వహిస్తున్నాడు. యతమిళనాడులో తన భార్య ఒక షాపును నిర్వహిస్తోందని, 120 మందికిపైగా అకారణంగా ఆమెను దాడిచేసి అర్ధనగ్నంచేసి మరీ కొట్టారని ఆరోపించారు. తాను ఇప్పటికే ఎస్‌పికి ఫిర్యాదుచేసానని, ఈకేసులో తాను న్యాయంచేస్తానని హామీ ఇచ్చారన్నారు. దుండగులు కత్తులతో వీరంగంచేస్తూ నా కుటుంబసభ్యులను బెదిరిస్తున్నారని తమిళంలో రికార్డుచేసిన విడియోలో స్పష్టంచేసాడు. కందవాసాల్‌పోలీసులు ఈసంఘటనలో ప్రాథమిక దర్యాప్తును పూర్తిచేసారు. ఈ సంఘటనను పూర్తిగా ఎక్కువచేసి చూపిస్తున్నారని అన్నారు. జవాన్ భార్యతో వీరికి ఒక భూమి లీజు వివాదంపై ఘర్షణ జరిగిందని, రేణుగంబాల్ దేవాలయంకు చెందిన ఈభూమిలో లీజుపై ఈతని భార్య షాపును నిర్వహిస్తోందన్నారు. సొమ్ము తీసుకుని ఈ భూమిని తిరిగి ఇచ్చే ఒప్పందం ఫిబ్రవరిలోనే జరిగిందని,



జవాను భార్య, ఆమె తల్లి ఈ స్థలాన్ని ఖాళీచేసేందుకు తిరస్కరించారని, దీనితో ఘర్షణ జరిగిందని పోలీసులు తెలిపారు. అయితే ఈ మహిళను జవాను చెపుతున్నరీతిలో హింసించలేదన్నారు. అలాగే బిజెపి తమిళనాడు చీఫ్ కె అన్నామలై ఒక ప్రకటన విడుదలచేస్తూ తాను హవల్దార్‌తో మాట్లాడానని, జమ్ముకాశ్మీర్‌లో దేశరక్షణ విధులు నిర్వహిస్తున్న జవాను కుటుంబానికే రక్షణ లేకుండాపోయిందని ఆరోపించారు. వెల్లూరు ఆసుపత్రిలో చేరిన ఆమెనుపరామర్శించి ఆకుటుంబానికి తమపార్టీఅండగా నిలుస్తుందని ప్రకటించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 140, మృతి జీరో

### దేశంలో మొత్తం బాధితులు 4,49,92,788

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్11:** భారత్‌లో కరోనా వైరస్‌వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 140 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,92,788కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,58,447మంది కోలుకోగా 2450 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,891 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,512కి చేరగా,80,20,803మంది వరకు కోలుకున్నారు.1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,719కి చేరింది.అందులో 68,33,476మంది కోలుకున్నారు.71,935మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 40,88,524కిచేరింది.అందులో 40,48,091మంది కోలుకున్నారు. 40,356 మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,540కి చేరింది. అందులో 35,72,439మంది కోలుకున్నారు. 38,080మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో 69.02 కోట్లమందికి వైరస్

### 68.90 లక్షలమంది మృతి

**జెనీవా, జూన్ 11**: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు క్రమేపీ పెరుగుతున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచం మొత్తం 69.02 కోట్లమందికి కరోనాసోకి 68.90 లక్షలమంది చనిపోయారు. మరో 37,616 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 66.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 24.95 కోట్లమందికి వైరస్‌సోకి 20.64 లక్షలమంది చనిపోయారు. మరో 5640 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.31 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.68 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.35 లక్షలమంది చనిపోయారు. మరో 6014 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.12 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా బాధితులుంటే 15.47 లక్షలమందిచనిపోయారు. మరో 15,211 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.14 కోట్లకుపైగా నమోదయ్యాయి. వీరుకాకుండా మరో 1.47 కోట్ల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.46 లక్షలమంది చని పోయారు. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.30 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,782 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,80,564 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.44 కోట్లకుపైగా నమోదుకాగా 28,511 మందిచనిపోయారు. రికవరీలు 1.43 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1,38,314 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతూ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# రాష్ట్రంలో కళాకారులకు సమున్నత ప్రోత్సాహం



కవులను సన్మానించి జ్ఞాపికలను అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయిచందు, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**500 మంది కవులతో రచించిన సురవరం తెలంగాణం**

**మూడో కవితా సంపుటి ఆవిష్కరించిన మంత్రి**

**సాహిత్యం ద్వారా ఉద్యమస్ఫూర్తిని అందించిన సాహితీవేత్తలు, కవులు, రచయితలు**

**కవి సమ్మేళనంలో మంత్రి నిరంజన్‌రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, జూన్ 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం కవులకు, కళాకారులకు సమున్నత స్థానం కల్పించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. తెలంగాణరాష్ట్రఅవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కవి సమ్మేళనం కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... క్రియాశీల ఉద్యమకారుడు , గొప్ప కవి రచయిత బహుముఖ ప్రజ్ఞాశాలి మన సురవరం ప్రతారెడ్డి అని మంత్రి కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కవులకు, కళాకారులకు ప్రభుత్వం సమున్నత స్థానం కల్పించిందని, అందుకే మన కవులు, కళాకారులను గుర్తుంచుకుని వారిని సన్మానం చేసుకోవడానికి నేడు సాహిత్య దినోత్సవం జరుపుకుంటున్నామని, తెలంగాణలో కీర్తిశేషులైన దిగ్గజ కవులు, రచయితలతో పాటు సమకాలిన కవులను సన్మానం చేసుకోవడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎందరో సాహితీవేత్తలు, కవులు, రచయితలు వాటి సాహిత్యం ద్వారా ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని అందించారన్నారు. రాజకీయ సాంఘీక సంపాదకుడిగా, పరిశోధకుడిగా, పండితుడిగా రచయితగా క్రియాశీల ఉద్యమకారుడుగా బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతారెడ్డి అని మంత్రి పేర్కొన్నారు. ప్రాథమిక హక్కుల గురించి పోరాడాడని, అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేశారని ఆయన అన్నారు. తెలంగాణలో కవులే లేరు అన్న నిందావ్యాఖ్యలను సవాలుగా తీసుకుని గోల్కొండ కవుల సంచిక గ్రంథాన్ని రచించారన్నారు. తెలుగు కవి, సాహితీవేత్త, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సి.నారాయణరెడ్డి అని ఆయన రచించిన విశ్వంభరా కావ్యం ప్రసిద్ధి చెందిందని, ప్రాచీన నాగరికత నుండి ఆధునిక నాగరికత వరకు విశ్వంభరా కావ్యంలో పొందుపరిచి ఉన్నట్లు మంత్రి సూచించారు. అంతకుముందు ఉదయం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,ఇతర ప్రముఖులతో కలిసి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం 500 మంది కవులతో రచించిన సురవరం తెలంగాణం 3వ కవితా సంపుటిని మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ... సాహితీవేత్తలు, రచయితలు, కవులు భాషకు గుర్తింపుచేస్తు, అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ.. ఆర్థిక సామాజిక రంగాల అభివృద్ధికి సాహితీవేత్తలు తమ కవితలతో రచనలతో ప్రజల్లో చైతన్యాన్ని కల్పిస్తారని ఆయన అన్నారు. ఆంధ్రుల సాంఘిక చరిత్ర రచనలు సురవరం ప్రతారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ నుండి అవార్డు లభించినట్లు ఆయన తెలిపారు. అనంతరం కూచిపూడి నృత్య ప్రదర్శన, బాల భవన్ చిన్నారులతో వ్యవసాయ కళాశాల విద్యార్థులతో, వైద్య కళాశాల విద్యార్థులతో నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. అంతకుముందు కవులు తమ కవితా గానంతో అలరించారన్నారు. 55 మంది కవులు కవి సమ్మేళనంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కవులకు ప్రశంసపత్రాలను, జ్ఞాపికలను అందజేసి వారిని సన్మానించినట్లు తెలిపారు.

ముందుగా బతుకమ్మ , డప్పు వాయిద్యాలు చెక్క భజన, గంగిరెద్దు వంటి వివిధ కళా ప్రదర్శనల ద్వారా మంత్రికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయిచందు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, డీఈవో గోవిందరాజులు, డీఐఈవో జాకీర్ హుస్సేన్, డాక్టర్ వీరయ్య, బలరాం, సురవరం ప్రతాపరెడ్డి, సి.నారాయణరెడ్డి, కుటుంబ సభ్యులు కృష్ణమోహన్‌రెడ్డి, కృష్ణవర్ధన్ రెడ్డి, సూరి పేట వెంకటేశ్వర్‌రెడ్డి, చెన్నయ్య, రావుల పాటి సీతారం, సాహితీవేత్తలు , కవులు, రచయితలు, జిల్లా అధికారులు, వైద్య, వ్యవసాయ కళాశాలల విద్యార్థులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదేళ్లు గడిచినా ఆర్‌టిసి కార్మికుల కష్టాలు తీరలేదు

**మహిళా ఉద్యోగులకు ప్రత్యేక ఏర్పాట్లు హామీ నెరవేర్చలేదు**

**సిఎం కెసిఆర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ బహిరంగ లేఖ**

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త :** రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న, ఈ తొమ్మిది సంవత్సరాలలో ఆర్‌టిసి కార్మికులు కష్టాలు ఇంకా పోలేదని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్‌టిసి కార్మికుల కష్టాలపై సిఎం కెసిఆర్ పొన్నన ప్రభాకర్ బహిరంగ లేఖ రాసారు. 2019 డిసెంబరులో తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ ఆర్‌టిసి కార్మికులు ఉద్యమం చేపట్టగా, కాంగ్రెస్‌తో పాటు అన్ని పార్టీలు మద్దతు పలికారన్నారు. హైదరాబాద్ ప్రగతిభవన్ వేదికంగా ఆర్‌టిసి కార్మిక ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి బిర్యాని భోజనం పెట్టించి, ఉద్యమంలా సాగిన ఆర్‌టిసి కార్మికుల సమ్మెను శాంతిప చేయడానికి మహిళా ఉద్యోగులకు డిపోలో ప్రత్యేక ఏర్పాట్లు, ఆర్‌టిసి కార్మికులు ఫీజు రీయంబర్స్‌మెంట్, గృహ నిర్మాణ, తల్లిదండ్రులకు ఉచిత వైద్య, లక్షల రూపాయల బోనస్, పదివేల కొలువులు అంటూ హామీలు కురిపించారన్నారు. నెలల ఒకసారి మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఆర్‌టిసి బస్సులలో ప్రయాణించాలని ఇలా మాటల కోటలు దాటి ప్రసంగాలు ఉపనస్యాసాలు చేశారని, ఇలా ఆర్‌టిసి కార్మికులతో జేజేలు కొట్టించుకుని పాలాభిషేకం చేయించుకుని ఇప్పటి వరకు ఆర్‌టిసిని, ఆర్‌టిసి ఉద్యోగులను ఆర్‌టిసి వ్యవస్తను పట్టించుకోలేదన్నారు. ఆర్‌టిసి కార్మికులు తమ సమస్యలను, కష్టాలను, గోడును మాతో చెప్పుకుని కన్నీటి పర్యంతమవుతున్నారన్నారు.

ఆసియాలతోనే మొదటి స్థానంలో ఉన్న ఆర్‌టిసి సంస్తను నిర్వీర్యం కాకుండా చూడడంతోపాటు, ఆర్‌టిసి, తమ జీవితాలను బాగు చేయాలని కోరుతున్న ఆర్‌టిసి కార్మికుల న్యాయమైన డిమాండ్‌ల మేరకు మీరు ఇచ్చిన హామీల అమలులపై స్పష్టమైన ప్రకటన విడుదల చేయాని కోరడంతో పాటు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైల్వేశాఖలో ఉద్యోగ నియామకాలు చేయకపోవడం వల్ల ఉద్యోగస్తుల కొరతతో ప్రమాదాలు జరుగుతున్నాయని మాజీ ఎంపి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ వ్యాఖ్యానించారన్నారు. మరి ఆర్‌టిసి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఆర్‌టిసికి మీరు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని అన్నారు. తక్షణమే ఆర్‌టిసి కార్మికులకు సంబంధించి న్యాయబద్దమైన హామీలను నెరవేర్చాలని సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

## ప్రజాదర్బార్ ప్రచార ఆర్భాటమనడం మంత్రి కెటిఆర్ అవివేకానికి నిదర్శనం

- టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త :** ప్రజాదర్భార్ ప్రచార ఆర్భాటమని దాని అవసరం ఏమిటని, దాంతో ప్రజలకు ఒరిగేది ఏమిటి ఉండదని మంత్రి కెటిఆర్ వ్యాఖ్యానించడం ఆయన అవివేకానికి, అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. ఈ మేరకు గాంధీభవన్‌లో ఒకన ప్రకటన విడుదల చేశారు. మంత్రి కెటిఆర్ దుందుడుకు తనంతో మాట్లాడటం మానుకోవాలన్నారు. కెసిఆర్ ఒక ఆకు చదివితే, తాను రెండు ఆకులు చదివినట్లు మాట్లాడటం ఆయనకు అలవాటు అన్నారు. ప్రజాదర్భార్‌లో ప్రజలు కేవలం తమ పనులకే వస్తారనుకోవడం తప్ప దురభిప్రాయం అన్నారు. మిడిమిడి జ్ఞానముంతో మాట్లాడటం కంటే తగతంలో పిఎం, సిఎంల ప్రజా దర్భార్ల ద్వారా జరిగిన మేలను పరిగణలోకి తీసుకుని మాట్లాడాలన్నారు. ఎంతో మంది మేధావులు, వివిద రంగాలలోని నిష్ణాతులు ప్రజా దర్భారులో తమ సూచనలు, సలహాలు సిఎంకు ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. గతంలో ఉన్న సిఎంలకు ప్రజా దర్భారుల ద్వారా ప్రజల నాడీ తెలుసుకోవడానికి, తమ ప్రభుత్వాల పనితీరు తెలుసుకోవడానికి, సరిదిద్దుకోవడానకి తద్వారా నూతన విధానాల అంకురార్పణ చేయడానికి దోహదపడేదన్నారు. కెసిఆర్ తనకు తాను సర్వజ్ఞుడిగా సర్వాంతర్యామిగా భావిస్తారు. ప్రజా దర్భారులు, అన్యుల సూచనలు అవసరం లేదని, ఆయన భావించవచ్చు. ఇది ఆయన అహంకారానికి నిదర్శనం అన్నారు. గత జిహెచ్‌ఎంసి ఎన్నికల ముందు ప్రతివెయ్యి మందికి ఒక మరుగుదొడ్డి నిర్మించాలని, తాను ఆదేశిస్తే ఎక్కడిపడితే అక్కడ మరుగుదొడ్లు నిర్మాంచారని, అందులో 70శాతం పనిచేయడంలేని వంత్రి కెటిఆర్ ఇటీవల ఒక సమావేశంలో వెల్లడించారన్నారు. మున్సిపల్ మంత్రి ఆదేశించినా తాను వాటి నిర్మాణాన్ని ఎందుకు పర్యవేక్షించలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. జంట నగరాల రహదారులపై హడావుడిగా వెలిసిన నాణ్యత లేని ఆ మరుగుదొడ్లు కెటిఆర్‌కు కనిపించడంలేదా? మంత్రిగా ఆయనకు బాధ్యతలేదా అంటూ ప్రశ్నించారు.

# మహావీర్ ఆస్పత్రికే స్థలం హక్కు పత్రాలు

**అందించిన మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్‌అలీ**

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త :** పేద ప్రజలకు మహావీర్ హాస్పిటల్ ద్వారా అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రశంసించారు. ఆదివారం మాసాబ్‌ట్యాంక్‌లో మహావీర్ హాస్పిటల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ లీజు స్థలంలో నిర్వహిస్తున్న హాస్పిటల్ స్థలాన్ని ఆ హాస్పిటల్‌కే కేటాయిస్తూ ప్రభుత్వం జారీచేసిన పత్రాన్ని మంత్రులు తలసాని, మహ మూద్ అలీలు హాస్పిటల్ చైర్మన్ మహేందర్ రాకాజీ, వైస్ చైర్మన్ సునీల్ కపాడియాలకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ 1974లో ప్రారంభించిన ఈ హాస్పిటల్‌లో పేదప్రజలకు అతి తక్కువ చార్జీలతో వైద్యపరీక్షలు, ఆపరేషన్‌లు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఒక్క ఈ హాస్పిటల్ మాత్రమే కాకుండా జైనసంఘ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎంతోమందికి అండగా నిలుస్తున్నారని చెప్పారు. మహావీర్ హాస్పిటల్‌లో దేశంలో ఎక్కడా లేనివిధంగా 62 డయాలసిస్ మిషన్‌లు ఉన్నాయని, ఇక్కడ కేవలం 300 రూపాయలు మాత్రమే చార్జీ చేయడం జరుగుతుందని, ప్రైవేటులో 2వేల వరకు ఛార్జీ చేస్తారని పేర్కొన్నారు.



లీజు స్థలాన్ని మహావీర్ ఆస్పత్రికే కేటాయిస్తూ ప్రభుత్వం జారీచేసిన పత్రాన్ని ఆస్పత్రి చైర్మన్ మహేందర్ రాకాజీ, వైస్‌చైర్మన్ సునీల్ కపాడియాలకు అందజేస్తున్న మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్‌అలీ

ఈ విధంగా ఎంతో సేవ చేస్తున్న మహా వీర్ హాస్పిటల్ సేవలను గుర్తించి ముఖ్యమంత్రి 30 సంవత్సరాల నుండి లీజు చెల్లిస్తూ వస్తున్న మహావీర్ హాస్పిటల్ నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు ఈ స్థలాన్ని వారికే కేటాయించామని మంత్రి వివరించారు. అదేవిధంగా జైన సంఘ్‌కు ఆత్మ గౌరవ భవనం నిర్మాణం కోసం ఉప్పల్ భగాయత్‌లో 2 ఎకరాల భూమిని కూడా కేటాయించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తమ విజ్ఞప్తిని మన్నించి హాస్పిటల్‌కు స్థలం కేటాయించడం పట్ల హాస్పిటల్ నిర్వాహకులు సిఎం కెసిఆర్, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు, సికిందరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్‌యాదవ్, హాస్పిటల్ చైర్మన్ మహేంద్ర రాకాజీ, వైస్‌చైర్మన్ సునిల్ కపాడియా, సునిల్ వహేడే, మోతీలాల్, ఆశ, గిందిలాల్ జైన్, సుశీల్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రక్ షీట్ల పేరుతో ధాన్యం దోపిడీ

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు విషయంలో ట్రక్ షీట్లను అడ్డం పెట్టుకుని కొందరు మిల్లర్లు రైతులను దోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాంటా అయిన ధన్యం మిల్లులకు వెళ్లి అక్కడ అన్‌లోడింగ్ జరిగిన వెంటనే రైతులకు ట్రక్ షీట్ ఇవ్వాల్సి ఉంటుంది. అయితే మార్కెట్ యార్డులకు వెళుతున్న రైతులను మధ్యపెట్టి క్వింటాళ్ల కొద్ది ధాన్యంలో అనధికారిక కోతకు కొందరు మిల్లర్లు పాల్పడుతున్నారని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కాంటా పెట్టిన వేలాది మంది రైతులకు ఇప్పటికీ కనీసం ట్రక్ షీట్లు ఇవ్వలేదని తెలియవచ్చింది. దీంతో ఈ రైతులంతా ప్రతీ రోజూ ధాన్యాం కొనుగోలు కేంద్రాలైన వ్యవసాయ మార్కెట్ యార్డులు, ఐకేపీ సెంటర్ల నిర్వాహకుల చుట్టూ తిరుగుతున్నారు. మరోపక్క వానాకాలం సీజను సాగు ప్రారంభమైన నేపధ్యంలో వాటి పనులు వదులుకుని ట్రక్ షీట్ల కోసం తిరగాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. కాంటా పెట్టిన వెంటనే వ్యవసాయ మార్కెట్ యార్డుల్లోనే రైతులకు ట్రక్ షీట్లు ఇస్తే ఈ దోపిడీకి చెక్ పెట్టే వీలుంటుందని పలువురు రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వాటిని పట్టించుకోవడం లేదంటున్నారు.

## నిప్పులు చెరుగుతున్న పప్పులు

**భారీగా పెరిగిన ధరలు**

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త :** సామాన్యులపై పప్పులు నిప్పులు చెరుగుతున్నాయి. కొంటే చేతులు కాలేటట్టు చేస్తున్నాయి. పప్పన్నం తిందామంటే మంట రేపుతోంది. వంట నూనెల ధరలు తగ్గు ముఖం పట్టాయని సంతోషిస్తున్న సగటు జీవిపై ఇప్పుడు పప్పుల భారం భారీగా పడుతోంది. రిటైల్ మార్కెట్‌లో 20 రోజుల క్రితం వరకూ కిలో 120 రూపాయలు ఉన్న కంది పప్పు ధర ఇప్పుడు ఏకంగా 140 రూపాయల నుండి 150 రూపాయలకు పెరిగింది. అలాగే మినప గుండ్ల ధర కిలోకు 130 రూపాయలకు చేరగా, మినపప్పు రేటు మరింత పెరిగింది.

మసూర్ దాల్ కూడా కిలో 70 రూపాయల నుండి ఏకంగా 100 రూపాయలకు పైగా పలుకుతోంది. వేరుశెనగ (పల్లీలు) రేటు కూడా 90 రూపాయల నుండి 130 రూపాయలకు ఎగబాకింది. ఇక సూపర్ మార్కెట్లు, ఆన్‌లైన్ షాపింగ్‌ల ద్వారా ప్యాకేజ్డ్ కంది పప్పు ధర అర కిలోకే 90 రూపాయల నుండి 95 రూపాయల ధర పలుకుతోంది. అంటే అటు ఇటుగా కిలో 200 రూపాయలుగా ఉంటోంది. అలాగే ఆర్గానిక్ పేరుతో ప్యాక్ చేసిన కంది పపుపన ధర 250 రూపాయల వరకూ అమ్ముడు పోతోంది. ఈ విధంగా పప్పు ధాన్యాలు, పల్లీల ధరలు పెరిగిపోవడంతో వంటింట పప్పులు ఉడకని పరిస్థితి ఏర్పడిందని సామాన్యులు వాపోతున్నారు.

# సాహిత్యం, సాహితీవేత్తలకు పెద్దపీట

- సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- కన్నులపండువగా తెలంగాణ సాహిత్య దినోత్సవ కవిసమ్మేళనం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జూన్ 11, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నిరంగాల్లో అభిరుచి, పట్టు కలిగివుండడమే కాకుండా ఎంతో సాహిత్యప్రియుడని, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ సాహిత్య అకాడమీని ఏర్పాటుచేసి సాహిత్యానికి, కవులు, రచయితలు, సాహితీమూర్తులు, వాగ్గేయకారులకు ప్రాచుర్యం, ప్రోత్సాహం అందిస్తూ భాషా ప్రాంతీయత, కుల మతాలకు అతీతంగా సాహిత్యానికి, సాహితీవేత్తలకు పెద్దపీటవేస్తూ పురస్కారాలతో ప్రముఖులను ఘనంగా సన్మానించి గౌరవించుకోవడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడా, ఆబ్కారీ శాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ గుర్తుచేశారు. మూడువారాల తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో తెలంగాణ సాహిత్య దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, రవీంద్రభారతిలో రాష్ట్రస్థాయిలో సాహిత్య దినోత్సవం సందర్భంగా తెలుగు, ఉర్దూ కవిసమ్మేళనం నిర్వహిస్తున్నట్లు, ఆయా జిల్లాల్లోని కవుల కవితల ఆధారంగా ఉత్తమ కవులను ఎంపికచేసి త్వరలో హైదరాబాద్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఉత్తమ కవులను సన్మానించడం జరుగుతుందని ప్రకటించారు.




ప్రఖ్యాత కవులు ఆచార్య ఎన్.గోపి, సలావుద్దీన్ నయ్యలను ఘనంగా సన్మానిస్తున్న మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, మహమూద్‌అలీ, మామిడి హరికృష్ణ, గౌరీశంకర్, గోరటివెంకన్న, దీపికారెడ్డి తదితరులు

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ సాహిత్య దినోత్సవం-తెలుగు, ఉర్దూ కవిసమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్, విశిష్ట అతిథి తెలంగాణ రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి మహ్మద్ మహమ్మద్‌అలీ, గౌరవ అతిథులు ప్రముఖ కవి, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్ షఫీ ఉల్లా, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఖాజా ముజీబుద్దీన్, రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు దీపికారెడ్డి, తెలంగాణ అధికార భాషా సంఘం చైర్మన్ మంత్రి శ్రీదేవి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనం చేసి తెలుగు, ఉర్దూ పద్యకవితా, వచన కవితా గానాలతో కవిసమ్మేళానాన్ని, ఉర్దూ ముషాయిరాలను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించిన అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మహమ్మద్‌అలీ తదితర అతిథులతో కలిసి ప్రముఖ తెలుగు కవి కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రఖ్యాత సాహితీవేత్త ఆచార్య ఎన్.గోపి, ఉర్దూకవి సలావుద్దీన్ నయ్యర్‌లను ఘనంగా సన్మానించారు. అలనాటి నుండి నేటివరకున్న మహాకవులను జిల్లాలవారీగా పేరుపేరునా గుర్తు చేసు కుని నివాళులర్పించారు. గంగా జమున తహజీబ్‌గా సాగిన ఆయా వందమంది తెలుగు, ఉర్దూ కవులు కవితాగానాలతో కవిసమ్మేళనం కన్నుల పండువగా వెల్లివిరిసి వీనులవిందుచేసి ఆహుతులను తన్మయుల్ని చేశాయి.

## సోషల్ మీడియాలో అప్సర పెళ్లి ఫొటోలు వైరల్

**గతంలోనే ఆమెకు వివాహమైంది!..**

**భర్తతో విభేదించి విడిపోయింది**

**ఆ దిశగా పోలీసుల విచారణ**

**హైదరాబాద్ (ఎల్.బి. నగర్), జూన్ 11, ప్రభాత వార్త :** సరూర్‌నగర్‌లో జరిగిన అప్సర హత్య కేసు మరో మలుపు తిరిగింది. బంగారు మైసమ్మ దేవా లయ పూజారి వెంకట సాయికృష్ణ ఈ నెల 3న అప్సరను హత్య చేసి సరూర్‌నగర్ ఎమ్మార్వో వెనక ఉన్న సెప్టిక్ ట్యాంకులో మృతదేహాన్ని పడేసిన విషయం విదితమే. అప్సర గర్భవతి అని నిందితుడు వెంకట సాయికృష్ణ పోలీసుల విచారణలో తెలిపారు. కాగా, వైద్యుల రిపోర్టు కోసం ఎదురు చూస్తున్నారు. అప్సర గర్భవతియా, కాదా అనే కోణంలో పోలీసులు విచారణ ప్రారంభించగా, మృతురాలు అప్సరకు గతంలోనే వివాహమైందని సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్ కావడం పోలీసులకు తలనొప్పిగా మారింది. తమిళనాడుకు చెందిన వ్యక్తితో పెళ్లి జరిగిందని, భర్తతో విభేదాల వల్ల హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నివాసం ఉంటున్నది. ఈ నేపథ్యంలోనే పూజారి వెంకటసాయికృష్ణతో ప్రేమాయణం నడిపి వివాహం చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో నిందితుడు ఆమెను హత్య చేసేందుకు పూనుకున్నట్లు పోలీసుల విచారణలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సోషల్ మీడియా ద్వారా వస్తున్న వివిధ రకాల ఫొటోలు నిజమైనవా, సృష్టించినవా అనేది ప్రశ్నార్థకంగా మారింది. పెళ్లయిన పూజారితో అప్సర మళ్లీ పెళ్లికి ఎందుకు సిద్ధపడిందనేది స్థానికంగా చర్చనీయాంశమైంది. అప్సర పెళ్లికి సంబంధించిన ఫొటోల గురించి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.



భర్తతో అప్సర (ఫైల్)

**సైకోలావ్యవహరించేవాడు..**

దేవాలయంలో పూజారి వెంకటసాయికృష్ణ సైకోగా వ్యవహరించేవాడని దేవాలయం సిబ్బంది తెలిపారు. రామాలయంలో, శివాలయంలో పూజారిగా పనిచేసిన సమయంలోనూ దేవాలయ యజమానులకు తెలియకుండా అక్రమ వసూళ్లకు పాల్ప డ్డారని వారు తెలిపారు. అక్రమాలకు పాల్పడుతున్నారనే రామాలయంలో అతన్ని వెళ్లగొట్టారని వివరించారు.

**హత్య చేయడం సరైనది కాదు: అరవింద్**

తమ దేవాలయంలో విధులు నిర్వర్తిస్తున్న పూజారి వెంకటసాయికృష్ణ భక్తురాలు అప్సరను హత్య చేయడం సరైనది కాదని ఆలయ చైర్మన్ ఆకుల అరవింద్‌కుమార్ తెలిపారు.పూజారి ఇటువంటి తలవంపు పనిచేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు.

## హిమాలయాలకు పాకిన మంత్రి కెటిఆర్ తల పొగరు

**వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త :** చిన్నదొర కెటిఆర్‌కు తలపొగరు హిమాలయాలకు పాకిందని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం ట్వీట్ చేశారు. ప్రజాదర్బార్ పెట్టవద్దట! ప్రజల సమస్యలు ముఖ్యమంత్రికి చెప్పుకోవద్దట! అంటూ మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అట్లా చేస్తే వ్యవస్థలో లోపం ఉన్నట్లే అన్నారు. లోపం వ్యవస్థలో కాదు కెటిఆర్, మీ చేతకాని పాలనే తెలంగాణకు పెద్ద లోపం అన్నారు. ప్రజాదర్బారు చేయాలంటే ప్రజలకు మంచి చేస్తామన్న నమ్మకం ఉండాలన్నారు. ప్రజా సమస్యలు తీర్చాలని మంచి మనస్సు ఉండాలన్నారు. ప్రజల మధ్య దర్బార్ పెట్టాలంటే దమ్ముధైర్యం ఉండాలన్నారు. అది లేకనే తొమ్మిది సంవత్సరాలుగా ఫాంహౌజ్‌కు పాలనకు పరిమితమైందన్నారు. అందుకే మీరు ఎక్కడ పర్యటికే అక్కడ మీ కార్లు వెంబడించి జనం కొడుతున్నారన్నారు. ఎక్కడి మీటింగ్ పెడితే అక్కడ నిల దీస్తున్నారు, మీరు చేతగాని దద్దమ్మలు అని తిడుతున్నారన్నారు. రాష్ట్ర సంపదను పందికొక్కులా మొక్కతూ, జనం ఏమైపోతే మాకెందని చూస్తే దద్ద మ్మలు అన్నారు. పెన్షన్, రేషన్ కార్డు, పాస్‌బుక్‌లో పేరుమార్పుకోసం ముఖ్య మంత్రి వద్దకు రావొద్దట అన్నారు. దర్బారు పెడితే మీ దోపిడీలు బయట పడతాయని భయమని, మీ అవినీతిపై ప్రజలు ప్రశ్నిస్తారని వణుకు అందుకే ప్రజాదర్బారుకు మొహం చాటేసి, దొర ఫాంహౌజ్‌కే పరిమితం అయ్యాడన్నారు.

# తొమ్మిదేళ్ల మోడీ పాలనలో దళితులకు పెద్దపీట

- ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు బాషా

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త :** తొమ్మిది సంవత్సరాల మోడి పాలనలో దళితులకు పెద్ద పీట వేశారని ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు బాషా అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 75 సంవత్సరాల స్వతంత్ర దేశ చరిత్రంలో ఎప్పుడూ లేని విధంగా ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం 12 మంది ఎస్సీ ఎంపిలకు కేంద్ర మంత్రి వర్గంలో చోటు కల్పించిందని, ఎస్సీ సమాజాన్ని అధికారంలో భాగస్వామ్యం చేసిందన్నారు. ఎస్సీలను వ్యాపారవేత్తలుగా చేసే లక్ష్యాలతో నరేంద్రమోడి ప్రభుత్వం స్టాండప్ ఇండియా పథకం ద్వారా 31.12.2022 నాటికి రూ.472కోట్ల రూపాయలను రుణాలు మంజూరు చేయగా, 1823 మంది స్సీలను దిగ్గజ వ్యాపారవేత్తలను చేసిందన్నారు. ఉపాధి అకవాశాలను మెరుగుపరిచి ఎస్సీల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ముద్ర యోజన పథకం దనఖవరా రూ.209.65కోట్ల రూపాయల ముద్ర రుణాలు అందించి 12, 466 మంది ఎస్సీ యువకులను వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. దళిత బంధు పథకంలో అవినీతి జరిగిందని ఎమ్మెల్యేలు ఎవరెవరు కమిషన్లు తీసుకున్నారో వారే పేర్లు తన దగ్గర ఉన్నాయని స్వయంగా ప్రకటించి కెసిఆర్ అవినీతిఎమ్మెల్యేల లిస్టు ఇప్పటికీ ఎందుకు బయట పెట్టలేదన్నారు. ఈ రాష్ట్రంలో నేటికి 18లక్షల దళిత కుటుంబాలలో ఇంకా సుమారు 11 లక్షల కుటుంబాలు అంగుళం భూము లేకుండా దుర్భర జీవితాన్ని గడుపుతున్నాయని మూడు ఎకరాల భూమి ఇస్తే ఎస్సీలు సమాజంలో గౌరవం పొందుతారని ఎస్సీలను అగౌరపరచాలనే ఉద్దేశ్యంతో కెసిఆర్ దళితులకు మూడు ఎకరాల భూమి పథకాన్ని అంతం చేశారన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ప్రతి దళిత కుటుంబాన్ని మేల్కొలుపుతూ మోడి సుపరిపాలన, కెసిఆర్ విధానాలు తెలియజేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్, ఉపాధ్యక్షులు గటూరు అంబేద్కర్, గద్దల అంజిబాబులు పాల్గొన్నారు.



ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాషా

# నేడు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రన్

## ఏర్పాట్లపై కలెక్టర్లతో సిఎస్ టెలికాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 11:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల కేంద్రాల్లో అత్యంత ఘనంగా తెలంగాణ రన్ నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం నిర్వహించే తెలంగాణ రన్, తదుపరి రోజుల్లో నిర్వహించాల్సిన మహిళా దినోత్సవం, వైద్య ఆరోగ్య దినోత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరింటెండెంట్లతో ఆదివారం సాయంత్రం ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ రన్‌లో ప్రజాప్రతినిధులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రారంభోత్సవ వేదిక వద్ద మంచి డయాస్ వేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. టీ-షెర్టులు, జెండాలు, క్యాంపులు అందించాలని పండుగగా నిర్వహించాలని సూచించారు. కాగా, సోమవారం హైదరాబాద్‌లో నెక్లెస్‌రోడ్, బిఆర్ అంబేడ్కర్ విగ్రహం పక్కనే ఉన్న మైదానం నుంచి ఉదయం 6 గంటలకు రన్ ప్రారంభమవుతుంది. ఈ రన్‌లో దాదాపు నాలుగు నుంచి ఐదు వేల మంది పాల్గొంటారు. రన్‌లో పాల్గొనే వారికి టీ షర్ట్స్, క్యాపులను అదించాలి, ఈ రన్‌కు హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహించే మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరువుతారు.

### జెడ్పీ చైర్మన్ మరణంతో ములుగు జిల్లాలో తెలంగాణ రన్ వాయిదా

ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్ ఆకస్మిక మరణంతో ఆ జిల్లాలో సోమవారం ఉదయం నిర్వహించాల్సిన తెలంగాణ రన్ వాయిదా వేయాలని జిల్లా కలెక్టర్‌కు సిఎస్ శాంతికుమారి ఆదేశించారు. కాగా సిఎస్ నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో డిజిపి అంజనీకుమార్, యువజన సంక్షేమం, సాంస్కృతిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బిజెపిలో ఏం జరుగుతోంది?

**మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి ఇంట్లో నేతల సమావేశం**

**రాష్ట్ర అధ్యక్షుడి మార్పు ఉంటుందన్న లీకులపై చర్చించిన నేతలు**

**అసంతృప్తి లేదు.. పార్టీ బలోపేతంపై చర్చించామని వెల్లడి**

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్ర బిజెపిలో ఏం జరుగుతుంది? ఒక్కసారి పార్టీలో హీట్ రావడానికి కారణం ఏమిటి? బిజెపి నేతల రహస్య సమావేశం వెనుక ఏం జరుగుతుంది? వీటిపిపై రకరకాలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిని ఉన్న బండి సంజయ్‌ను ఆ పదవిని తప్పించి ఆ పదవికి డికె అరుణకు ఇస్తున్నారని, అదేవిధంగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు ప్రచార కమిటీ పదవి ఇస్తున్నారు, బండి సంజయ్‌కి కేంద్ర మంత్రి పదవి ఇస్తున్నారన్న ఊహాగానాలు ఒక్కసారికిగా బయటకు రావడంతో పార్టీలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. పార్టీ అధ్యక్ష పదవిపై బండి సంజయ్ శనివారం క్లారిటీ ఇచ్చినప్పటికీ కేడర్‌లో మాత్రం అనుమానాలు కలుగుతున్నాయి. ఈ ఊహాగానాల నేపథ్యంలో ఆదివారం సీనియర్లు అందరూ భేటి అయ్యారు. బిజెపిని పట్టించుకోకుండా కాంగ్రెస్‌ను మాత్రం సిఎం కెసిఆర్ టార్గెట్ చేస్తుండడంతో బిజెపికి ఊహించని విధంగా షాక్ తగులుతుందని చెప్పొచ్చు. మరోవైపు గత కొంత కాలంగా బిజెపిలోకి చేరేందుకు సిద్ధమైన నేతలు, ఇప్పుడు రూటు మార్చి కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతుందన్నారు. బిఆర్‌ఎస్‌లోని అసంతృప్తి నేతలతో పాటు బిజెపిలోని నేతలు సైతం కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతుందన్నారు.

ఇదంతా ఒకవైపు అయితే సీనియర్‌లకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ పలువురు బిజెపి నేతలు మాజీ ఎంపి జితేందర్‌రెడ్డిన నివాసంలో భేటి అయ్యారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. విఠల్, విజయశాంతి, వివేక్, రవీంద్రనాయక్, బూరనర్సయ్యగౌడ్, దేవయ్య, కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు నేతలు సమావేశం అయ్యారు. వీరితో పాటు తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న వారు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో చర్చించారు. పలువురు పార్టీలో సీనియర్లుగా ఉన్నప్పటికీ తమకు ఎందుకు అవకాశాలు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఉద్యమంలో తాము కీలకంగా పనిచేసామని నేతలు అంటున్నారు. పార్టీ అధ్యక్షులు హైదరాబాద్‌లో ఉండగా ఢిల్లీకి వెళ్లి లీకులు ఇవ్వాల్సిన అవసరం ఏమిటంటూ ప్రశ్నిస్తున్నారు. జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఉన్న తమకు పార్టీలో ఏం జరుగుతుందన్న విషయాలు, పరిణామాలు తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటక ఫలితాల ప్రభావం రాష్ట్రంపై పడింది. కాంగ్రెస్ విజయం సాధించడంతో, ఇక్కడి నేతలు ప్రజలు తమ మనసులు మార్చుకుని కాంగ్రెస్‌వైపు చూడటం, బిజెపి నేతలకు మింగుడు పడటంల లేదు. దీంతో పాటు అధ్యక్షపదవి మార్పుపై నేతలు తీవ్రస్థాయిలో అసంతృప్తిలో ఉన్నారరు.

### పార్టీ బలోపేతంపై చర్చించాం: జితేందర్‌రెడ్డి

వచ్చే ఎన్నికలలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ పొత్తుపెట్టుకోవడం ఖాయం అని బిజెపి నేత జితేందర్‌రెడ్డి అన్నారు. బిఆర్‌ఎస్‌ను ఢీ కొట్టే దమ్ము బిజెపికి మాత్రమే ఉందన్నారు. తన నివాసంలో బిజెపి నేతల కీలక భేటి నిర్వహించిన అనంరతం ఆయన మీడియాతో మాట్లాడారు. బండి సంజయ్ నాయకత్వంలో రాష్ట్రంలో బిజెపి ఈ స్థాయికి చేరిందన్నారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. పార్టీలో ఎలాంటి అసంతృప్తి లేదని, పార్టీకి సంబంధించిన ఏ నిర్ణయమైన ఢిల్లీలో జరుగుతుందన్నారు. పార్టీ అధ్యక్ష మార్పు అంటూ సిఎం కెసిఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి జూపల్లి, మాజీ ఎంపి పొంగులేటి ఏ పార్టీలో చేరుతారన్నది వారి ఇష్టం అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి సింగిల్‌గానే పోటీ చేస్తుందన్నారు. సిఎం కెసిఆర్ పాలనలో ప్రజలు విసిగిపోయారని, తాము అధికారంలోకి వస్తామన్న ధీమాను వ్యక్తం చేశారు. తాము పార్టీ బలోపేతంపై మాత్రమే చర్చించామన్నారు.

# మద్యం స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట

## కఠినంగా వ్యవహరించాలని ఎక్సైజ్ శాఖ నిర్ణయం

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణలోకి వచ్చే మద్యం స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట వేయాలని ఎక్సైజ్ శాఖ నిర్ణయించింది. ఇందుకు కఠినంగా వ్యవహరించనుంది. కొన్ని గ్యాంగ్‌లు పక్కా పథకం ప్రకారం తెలంగాణలో కన్నా తక్కువ ధరలకు మద్యం దొరుతున్న రాష్ట్రాలకు వెళ్లి అక్కడ నుండి వ్యాన్లు తదితర వాటి ద్వారా పెద్ద ఎత్తున రాష్ట్రానికి స్మగ్గింగ్ చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రధానంగా కేంద్రపాలిత ప్రాంతం యానంతో పాటు, గోవా, కేరళ, కశ్మీర్ తదితర ప్రాంతాల నుండి మద్యం బాటిళ్లను తక్కువ ధరలకు కొనుగోలు చేసి రాష్ట్రానికి తీసుకువస్తున్నారు. దీని వల్ల రాష్ట్ర ఖజానాకు పెద్ద ఎత్తున ఆదాయం గండి పడుతోంది. పైగా మద్యం స్మగ్లింగ్ చేస్తున్న వారిలో కొందరు వాటిని కల్తీ చేసి ఇక్కడ అమ్ముతున్నట్లు కనుగొన్నారు. ఈ పరిస్థితిని గమనించిన ప్రభుత్వం ఇటీవల ఎక్సైజ్ చట్టానికి సవరణలు చేసింది. దీని ప్రకారం ఏ రాష్ట్రం నుండి కూడా ఒక్క మద్యం బాలిల్‌ను కూడా తెలంగాణకు తీసుకువచ్చ అవకాశం ఉండదు. ఈ క్రమంలో రాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టుల్లో, శంషాబాద్ విమానాశ్రయంలో ఎక్సైజ్ అధికారులు కట్టుదిట్టమైన నిఘా ఉంచారు. ఈ నేపథ్యంలో మద్యం స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్ వర్గాలు వెల్లడించాయి.

# కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిపై కేసు నమోదు

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త :** బిఆర్‌ఎస్ కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. సామ ఇంద్రపాల్‌రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. బాదితుడు ఫిర్యాదులో పేర్కొన్న వివరాలిలా ఉన్నాయి. 2018లో ఉప్పరపల్లిలో ఓ స్థలాన్ని కొనుగోలు చేసేందుకు సామ ఇంద్రపాల్‌రెడ్డి ప్రయత్నించారు. అదే సమయంలో మధ్యవర్తులుగా ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డిలు అతనికి పరిచయమయ్యారు. తమకు తెలిసిన మరికొందరు భూస్వాములు ఉన్నారని వీరిద్దరు శ్రీరామ్‌రెడ్డి అనే మరో వ్యక్తిని ఇంద్రపాల్‌రెడ్డికి పరిచయం చేశారు. స్థలం కమీషన్‌తో కలిపి మొత్తం రూ.3.65 కోట్లకు భూమి అమ్ముతామన్నారు. కమీషన్ ఇచ్చేందుకు ఇంద్రపాల్ కూడా అంగీకరించారు.

ఈ క్రమంలో 2018 మే 24న రూ.90 లక్షలు చెల్లించాడు. తర్వాత విడతల వారీగా మొత్తం రూ.3.05 కోట్లు చెల్లించారు. సెక్యూరిటీ కింద ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డిలు బాధితుడి వద్ద బ్లాంక్ చెక్కులు తీసుకున్నారు. మిగిలిన రూ.60 లక్షల కోసం లోన్‌కు ఆప్లై చేశానని, అది రాగానే చెల్లిస్తానని చెప్పాడు. ఈ సొమ్ము చెల్లించడానికి ఆలస్యం అవుతుందని, ఎమ్మెల్యే తరపున అనుచరులు ఇంద్రపాల్‌రెడ్డిపై బెదిరింపులకు పాల్పడ్డారు. గతేడాది జూన్‌లో తన ఇంటికి వచ్చి భార్యను బెదిరించారని, తనను గదిలో బంధించి తీవ్రంగా కొట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎమ్మెల్యే తన గన్‌మెన్‌ను పంపించి చంపేందుకు ప్రయత్నించారని తెలిపారు. వారి చెర నుంచి తప్పించుకొని ఇంద్రపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయినా పోలీసులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాదితుడు ఫిర్యాదులో తెలిపారు. తాను పోలీసులను ఆశ్రయించినప్పటి నుంచి రూ.2.5 కోట్లు ఇస్తేనే గతంలో తాను ఇచ్చిన బ్లాంక్ చెక్కులపై ఎలాంటి చర్యలు తీసుకోమని డిమాండ్ చేసిన డబ్బును చెల్లించకపోతే చెక్ బౌన్స్ కేసు పెడతామని బెదిరించారని ఇంద్రపాల్ ఫిర్యాదులో వెల్లడించారు.

తాను ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకపోవడంతో నేరుగా హైదరాబాద్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడానికి వెళ్లానని, అక్కడి నుంచి కేసును పశ్చిమ మండల డిసిపికి రిఫర్ చేశారని బాధితుడు తెలిపారు. కానీ డిసిపి కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కోర్టును ఆశ్రయించానని చెప్పాడు. కోర్టు ఆదేశాల మేరకు బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డిపై పలు సెక్షన్లపై కేసు నమోదు చేశారు. ఈ ఘటన ఫిల్మ్‌నగర్ పరిధిలో జరిగిన దృష్ట్యా అనంతరం కేసు ఫిల్మ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. ప్రస్తుతం ఈ కేసుపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ఆదివారం కొత్తగూడెంలో ఎస్పీని తనిఖీ చేస్తున్న సిబ్బంది

## గ్రూప్1 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, జూన్ 11 - ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రూప్1 పరీక్షా కేంద్రాలను ఎస్పీ వినీత్ సందర్శించారు. మొత్తం 22 కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఆ సమయంలో పరీక్షా కేంద్రంలోకి వెళ్తుండగా పోలీసు సిబ్బంది ఆయనను తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. చట్టం ముందు అందరూ సమానమే అని ఎస్పీ అన్నారు.

# జగన్ పాలన అంతా అవినీతిమయం






ఆదివారం సాయంత్రం విశాఖలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, హాజరైన జనసందోహం

**రైతు ఆత్మహత్యల్లో ఎపిది మూడోస్థానం**

**ప్రధాని మోడీ ఇస్తున్న బియ్యానికి జగన్ తన ఫోటో పెట్టడమేమిటి?**

**10 లక్షల కోట్లు ఇచ్చాం.. ఏదీ అభివృద్ధి**

**విశాఖ బహిరంగసభలో అమిత్‌షా**

**విశాఖపట్నం, జూన్ 11, ప్రభాతవార్త :** విశాఖలోని రైల్వేస్టేషన్ సమీపంలో గల రైల్వే గ్రౌండ్‌లో ఆదివారం సాయంత్రం భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సోము వీర్రాజు అధ్యక్షతన బహిరంగ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి మోడీ సర్కారు గత తొమ్మిదేళ్లలో 8 లక్షల కోట్లు కేటాయించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మోడీ పాలనలో ఒక్క అవినీతి ఆరోపణ లేదని వివరించారు. ఎపి ప్రభుత్వం నాలుగేళ్ల పాలన అంతా అవినీతిమయం అని తెలిపారు. రైతులు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ 3 స్థానంలో ఉంది ఈ విషయంలో జగన్ సిగ్గుపడాలని మండిపడ్డారు. ప్రధాన మంత్రి మోడీ ఇస్తున్న ఉచిత బియ్యానికి జగన్ ఫోటో పెట్టుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వారు దోపిడీ చేస్తున్నారని అన్నారు. 25 పార్లమెంటు జిల్లాలో సభలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని తెలిపారు. 10 లక్షల కోట్లు ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చాము ఆ అభివృద్ధి ఎక్కడ కనబడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కి కేంద్రం నుంచి రెండు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్లను ఇచ్చామని తెలియజేశారు. అనంతరం గడిచిన కాంగ్రెస్ పాలనలో 12లక్షల కోట్ల అవినీతి జరిగింది. జగన్మోహన్‌రెడ్డి పాలన అవినీతి ఆరోపణలు కుంభకోణాలు తప్ప ఏమిలేవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు, బిజెపి రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్, ఎంపిలు జివిఎల్ నరసింహారావు, సిఎం రమేష్, సుజనాచౌదరి, టిజి వెంకటేష్, పురందేశ్వరి, విష్ణుకుమార్‌రాజు, సోము వీర్రాజు, పివిఎన్ మాధవ్, కాశీవిశ్వనాథ్‌రాజు, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెంచ్ ఓపెన్ విజేత నొవాక్ జెకోవిచ్

## 23 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్‌తో నంబర్‌వన్ టైటిల్



**పారిస్, జూన్ 11 :** సెర్బియా టెన్నిస్ యోధుడు, నొవాక్ జొకోవిచ్ కొత్తరికార్డు సృష్టించాడు. ఫ్రెంచ్ ఓపెన్‌ను మూడోసారి సాధించాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్‌లోనొవాక్ జొకోవిచ్ 7-6, 6-3, 7-5తో నార్వే ఆటగాడు క్యాస్పర్ రూడ్‌పై ఘనవిజయం సాధించాడు. మూడు గంటల 13 నిమిషాలపాటుసాగిన ఈ పోరులో నొవాజ్ జొకోవిచ్ వరుస సెట్లలో క్యాస్పర్‌రూడ్‌పై గెలిచాడు. దీనితో పురుషుల సింగిల్స్ విభాగంలో అత్యధిక గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన ప్లేయర్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌ముందువరకూ కూడా అత్యధిక గ్రాండ్ స్లామ్ టైటిల్స్ నెగ్గిన పురుషుల జాబితాలో స్పెయిన్ బుల్‌రాఫెల్ నడాల్‌తోకలిసి సంయుక్తంగా తొలిస్థానంలో నిలిచాడు. అయితే ఫ్రెంచ్ ఓపెన్ 2023ని నెగ్గడంతో 23 గ్రాండ్‌స్లామ్‌టైటిల్స్‌తో జొకోవిచ్ కొత్తచరిత్ర లిఃంచాడు. నాడాల్ 22 టైటిల్స్‌తో రెండోస్థానంలోను, ఫెదరర్ 20 టైటిల్స్‌తోమూడోస్థానంలోను ఉన్నాడు. టైటిల్‌పోరును క్యాస్పర్ దూకుడుగా ఆరంభించాడు. ఆరంభంలోనే జొకోవిచ్‌సర్వీస్‌ను బ్రేక్‌చేసి లీడ్‌లోకి వచ్చాడు. అయితే తర్వాత జొకోవిచ్‌కూడా రూడ్‌సర్వీస్‌నుబ్రేక్‌చేసి స్కోరును సమంచేసాడు. తర్వాత ఇరువురుకూడా తమ సర్వీస్‌లను నిలుపుకోవడంతో మ్యాచ్‌టైబ్రేక్‌కు దారితీసింది. తొలిసెట్‌లో రూడ్ అద్భుతంగా ఆడాడు. అయితేబ్రేక్‌పాయింట్స్‌ను సాధించలేకపోయాడు. టైబ్రేక్‌లో జొకోవిచ్ అదరగొట్టాడు. రూడ్‌కు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా గెలిచి తొలిసెట్‌ను సొంతంచేసుకున్నాడు. టోర్నీలో జొకోవిచ్ ఒక్క అనవసర తప్పిదం కూడా చేయలేదు. ఇక రెండోసెట్‌నుంచి జొకోవిచ్ అదరగొట్టాడు.

తొలిగేమ్‌లోనే రూడ్ సర్వీస్‌నుబ్రేక్‌చేసాడు. తర్వాత తన సర్వీస్‌లను నిలబెట్టుకుంటూ రెండోసెట్ సొంతంచేసుకున్నాడు. ఇక మూడోసెట్‌లోనూ ఇదే దూకుడుచూపించి ఫ్రెంచ్ ఓపెన్ విజేతగా నిలిచాడు. క్యాస్పర్‌రూడ్‌కు ఇది మూడో ఫైనల్ ఓటమికావడం గమనార్హం. రెండుసార్లుఫ్రెంచ్‌ఓపెన్; ఒకసారి యుఎస్ ఓపెన్ ఫైనల్‌లోరూడ్ తన ప్రనత్యర్థుల చేతుల్లో ఓడిపోయాడు. ఇక జెకోవిచ్ ఆస్ట్రేలియా ఓపెన్‌ను పదిసార్లు గెలిచాడు. ఫ్రెంచ్‌ఓపెన్‌ను మూడుసార్లు గెలిస్తే వింబుల్డన్‌ను ఏడుసార్లు గెలుచుకున్నాడు. యుఎస్ ఓపెన్‌ను మూడుసార్లు సొంతంచేసుకున్నాడు. ఓవరాల్‌గా 23 టైటిల్స్‌తో పురుషుల సింగిల్స్ విభాగంలో అత్యధిక గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన ప్లేయర్‌గా నిలిచాడు. ఓవరాల్‌గా అత్యధిక గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన రెండోప్లేయర్‌గా సెరెనా విలియమ్స్‌తోకలిసి సంయుక్తంగా ఉన్నాడు. సింగిల్స్ విభాగంలో ఆస్ట్రేలియా దిగ్గజ ప్లేయర్ మార్గరెట్ కోర్ట్ 24 గ్రాండ్ స్లామ్ టైటిల్స్‌తో అత్యధిక టైటిల్స్ నెగ్గిన ప్లేయర్‌గా ఉన్నాడు.

# 'బంగారు తాపడం' ఇంకా ఎప్పటికి?

## బ్రహ్మోత్సవాలకు మరో మూడు నెలలే వ్యవధి

**తిరుమల:** శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయం విమాన గోపురం బంగారుతాపడం చేయాల్సిన పనులు ఈఏడాది ఇక ఎప్పుడు మొదలవుతాయనే అనుమానాలు అటు వెంకన్న భక్తుల్లో ఇటు టిటిడి వర్గాల్లో మొదల య్యాయి. ఈ పనులు ముందుగానే అనుకున్న ప్రకారం ఈ ఏడాది ఫిబ్రవరిలోనే చేపట్టేందుకు శ్రీకారం చుట్టాల్సి ఉంది. అయితే తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయ గోపురం బంగారుతాపడం పనులు చేపట్టే కాంట్రాక్టర్ నిర్ణయించిన గడువులోపు పూర్తిచేయలేదనే ఒకే కారణంతో తిరుమల ఆనందనిలయం బంగారు తాపడం పనులు వాయిదావేశారు. గత ఏడాది డిసెం బర్‌లో జరిగిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సమావేశంలో ఆనందనిలయం బంగారు తాపడం పనులు చేపట్టే అంశంపై ఆలయ అర్చకులు, ఆగమపండితులు, టిటిడి ఉన్నతాధికారులు సంయుక్తంగా సుదీర్ఘంగా చర్చించారు. బంగారుతాపడం పను లకు సంబంధించి విధివిధానాలపై ఆలయ అర్చకులు, జియ్యంగార్లు, ఆగమపండితులు అధ్యయనం చేశారు. ఇందుకు అవసర మైన బంగారు కూడా దాతల నుంచి సేకరించడంతోబాటు టిటిడి వద్ద ఉన్న బంగారును విని యోగించుకోవాలని నిర్ణయించారు. దీనిపై అటు ఆగమ పండితులు, టిటిడి పాలకమండలి కూడా ఆమోదం తెలి పింది. అయితే ఈ పనులు మొదలుపెడితే ఆరునెలలు సమయం పట్టే అవకాశం ఉంటుంది. ఇందుకు తగ్గట్లు తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య కూడా అనూహ్యంగా రెట్టింపడం, రోజువారీగా లక్షమంది వరకు వస్తుండటం జరుగుతుంది. అంతేగాక ఏప్రిల్ నెలనుంచి జూన్ 30వరకు దేశవ్యాప్తంగా వేసవిసెలవులు నేపథ్యంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని అంచనాతో ఈ పనులు మరింత ఆలస్యం చేశారు. దీంతో ఈ ఆనందనిలయం బంగారుతాపడం పనులు మళ్ళీ కొంతకాలం ఆలస్యం జరిగే సూచనలు లేకపోలేదు. ఈ ఏడాది అధికమాసం కావడంతో కలియుగ వైకుంఠవాసుడు...ఏడుకొండల వేంకటేశ్వరునికి రెండు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.

**దేశ ప్రజలకు పేర్లతో పనిలేదు..**

# పనిచేయగలిగిన వాళ్లతోనే పని

## సిఎం కెసిఆర్ సమక్షంలో మధ్యప్రదేశ్ నుంచి బిఆర్‌ఎస్‌లోకి నేతల చేరిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 11:** డెబ్బయిదేండ్ల స్వతంత్ర భారత దేశంలో కేంద్రంలోని పాలన ఇంకా లక్ష్యాన్ని విస్మరించి నిర్లక్ష్యంగానే కొనసాగుతున్నదని, దశ దిశలోని పరిపాలన దేశ భవిష్యత్తుకు గొడ్డలిపెట్టుగా పరిణమించిందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దిశగా చైతన్యమై, పార్టీలను కాకుండా తమ ఆకాంక్షలను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని కెసిఆర్ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. పార్టీ ఫౌండర్లు, సిద్ధాంతకర్తలు, తాతలు తండ్రుల పేర్లు చెప్పుకొని రాజకీయాలు చేసే పరిస్థితులు చెల్లవని, ఇప్పుడు దేశ ప్రజలకు పేర్లతో పనిలేదని, పని చేయగలిగిన వాళ్ళతోనే పని(నామ్ దారీ నహీ కామ్ దారీ హోనా చాహియే) అని స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్ బిఆర్‌ఎస్ సమన్వయకర్తగా మాజీ ఎంపీ బుద్ధసేన్ పటేల్ ఆధ్వర్యంలో ఆ రాష్ట్రానికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు సహా మరో 200 మంది కీలక రాజకీయ నేతలు ఆదివారం సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి గులాబీ కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బిఆర్‌ఎస్‌ను గెలిపిస్తే గెలిచిన రెండేళ్లలో భారతదేశ ప్రజలకు రైతాంగానికి అవసరమైన విద్యుత్‌ను 24 గంటలు అందచేస్తామని కెసిఆర్ పునరుద్ఘాటించారు. బిఆర్‌ఎస్ కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదని, భారతదేశాన్ని మార్చడానికి ఏర్పాటు చేసిన మిషన్ అన్నారు. మన ఓటును పనిచేయని వారికి కాకుండా మన కోసం పనిచేసేవారికి వేసుకుంటేనే మన ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు.

ప్రస్తుతం తెలంగాణలో దశాబ్ది ఉత్సవాలు కొనసాగుతున్నాయని సిఎం కెసిఆర్ తెలంగాణలో అమలు చేస్తున్న దళితబంధు, రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, ఆసరా ఫింఛన్లు తదితర పథకాలపై వివరించారు. తెలంగాణలో అమలవుతున్నప్పుడ9ఉ మధ్యప్రదేశ్‌లో ఎందుకు అమలు కావని ప్రశ్నించారు. ఇదే ప్రశ్నను కేంద్రాన్ని అడగాలని పిలుపునిచ్చారు. మన కష్టాలను ఇతరులు తీర్చరని, మనమే తీర్చుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ దేశంలో ఏడు దశాబ్దాలు దాటినా ఆదివాసీలు, దళితులు బహుజనులు పీడితులుగానే కొనసాగాల్సిన దుస్థితి ఇంకెన్నాళ్లు అంటూ ప్రశ్నించారు. భారత దేశం మార్పు కోరుకుంటుందని, ఈ దిశగా బుద్ధిజీవులు ఆలోచన చేయాలన్నారు. మేధావి వర్గం ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా కలిసి రావాలన్నారు. 'దిల్ వాలే దిమాఖ్ వాలే' ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. తప్పుడు వాగ్దానాలతో విద్వేషాలు రెచ్చగొడుతూ ఏమైనా చేసి ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా కొనసాగుతున్న దుర్మార్గాలను నిలవరించడంతో ఎలక్షన్ కమిషన్ వైఫల్యం చెందిందని దుయ్యబట్టారు. త్వరలోనే మధ్యప్రదేశ్ భోపాల్‌లో బిఆర్‌ఎస్ పార్టీకి సొంత కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుందామని తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని అన్ని నియోజకవర్గాల్లో వాహనాలను ఏర్పాటు చేసుకుని పార్టీ భావజాలాన్ని ప్రచార సామాగ్రిని గ్రామ గ్రామాన తిప్పాలని ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో జున్నార్ దేవ్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రాందాస్, సర్వజన్ కళ్యాణ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, గోండ్వానా పార్టీ అధ్యక్షుడు శోభారామ్ బాలావి తదితర కీలక నేతలు ఉన్నారు.



## ఓజి కొత్త షెడ్యూల్‌లో పవర్‌స్టార్

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ తాజాగా నటిస్తున్న సినిమాల్లో 'ఓజి' కూడ ఉంది.. పవన్‌కు పెద్ద అభిమాని అయిన సుజీత్ తీస్తున్న ఈ భారీ యాక్షన్ గ్యాంగ్‌స్టర్ మూవీలో కోలీవుడ్ స్టార్ నటిప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఆర్ఆర్ఆర్ మూవీ ప్రొడ్యూసర్ డివివి దానయ్య దీన్ని భారీస్థాయిలో అత్యధిక వ్యయంతో నిర్మిస్తున్నారు.. ఈ మూవీకి థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇందులో పవన్‌కల్యాణ్ పపవర్‌ఫుల్ పాత్రలో కన్పించను న్నారు. ప్రస్తుతం వేగంగా షూటిగ్ జరుపుకుంటున్న ఓజీ మూవీ తాజాగా షెడ్యూల్ హైదరాబాద్‌లో ఇటీవల ప్రారంభమైంది.. అయితే ఇప్పటిక ఇతర నటీనటులతో పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. కాగా పవన్ ఈ షెడ్యూల్‌లోకి ఎంట్రీ ఇచ్చారు.. ఈచిత్రంపై అటు పవన్ ఫ్యాన్స్‌లోనూ, ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుందని తెలుస్తోంది.

## భారీమొత్తంలో 'జైలర్' కేరళ రైట్స్

సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మాణంలో తెరకెక్కుతున్న చిత్రం జైలర్. .ఈ మూవీని సెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కిస్తున్నారు.. దీనికి అనిరుధ్ రవిచందర్ స్వరాలు సమకూరుస్తున్నారు.. ఈ భారీ యాక్షన్ మాస్‌మూవీలోతమన్నా హీరోయిన్‌గా నటిస్తుండగా, మోహన్‌లాల్, నాగబాబు, శివరాజ్‌కుమార్, సునీల్, జాకీష్రాఫ్ తదితరులు కీలకపాత్రలు చేస్తున్నారు. ఇటీవల షూటింగ్ మొత్తం పూర్తిచేసుకున్న జైలర్ ఆగస్టు 10న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.. తాజాగా జైలర్ మూవీ యొక్క కేరళ రైట్స్‌ను భారీమొత్తంలో శ్రీ గోకులం మూవీస్ దక్కించుకున్నట్టు తెలిసింది.. రజనీకాంత్ మార్క్ యాక్షన్ తో ఆకట్టుకునే కథ, కథనాలతో దర్శకుడు నెల్సన్ ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కిస్తున్నారని , త్వరలోనే మూవీ నుంచి ఒక్కొక్కటిగా అప్‌డేట్స్‌ను రిలీజ్ చేస్తామని మేకర్స్ తెలిపారు.



## రోజురోజుకీ భారీ అంచనాలు!



పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్‌తో బాలీవుడ్ దర్శకుడు ఓంరౌత్ తెర కెక్కించిన భారీ మైథలాజికల్ మూవీ 'ఆదిపురుష్'. ఈ చిత్రంలో కృతిసనోన్ హీరో యిన్‌గా నటించింది.. ఈ మూవీ భారతీయ ఇతిహాస గాథ రామాయణం ఆధారంగా తెరకెక్కింది.. ఇక ఆదిపురుష్ లో ప్రభాస్ రాఘవగా కృతి సనన్ జానకిగా నటిస్తు న్నారు.. శేషుగా సన్నీసింగ్, భజరంగీగా దేవదత్త నాగే కన్పించనున్నారు.. కీలకమైన లంకేశ్ పాత్రలో సైఫ్ ఆలీ ఖాన్ నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని రెట్రో ఫైల్స్, టిసిరీస్ ఫిలింస్ సంస్థలు నిర్మించాయి.. ఆదిపురుష్ నుంచి ఇటీవల రిలీజ్ అయిన సాంగ్స్, టీజర్, రెండు ట్రైలర్లు అందరినీ ఆకట్టుకున్నాయి.. ముఖ్యంగా తాజాగా రిలీజ్ చేసిన ఫైనల్ ట్రైలర్‌లో యాక్షన్, విజువల్ అంశాలు మరింతగా ఆకట్టుకోవటంతో అవి మూవీపై ఉన్న అంచనాలు అమాంతం పెంచేశాయి.. మొత్తంగా అయితే ఆదిపురుష్ మూవీపై ప్రస్తుతం అంచనాలు అంతకంతకూ పెరగ టంతో జూన్ 16న భారీస్థాయిలో ఆడియెన్స్ ముందుకు రానున్న తమ మూవీ తప్పకుండా అంచ నాలకు మించి అందరికీ ఆకట్టుకుంటుందని యూనిట్ నమ్మకంగా చెబుతోంది.

## ఓటిటిలో ఆకట్టుకుంటున్న 'కస్టడీ'

అక్కినేని యంగ్ హీరో అక్కినేని నాగచైతన్య హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ కృతిసనన్ హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం 'కస్టడీ' వెంకట్ ప్రభు ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. తెలుగుతోపాటు తమిళలోకూడ ఏకకాలంలో విడుదలైంది.కాగా ఈసినిమాఓటిటి రిలీజ్‌కోసం




ఎదురుచూసిన ప్రేక్షకులకు ఫైనల్‌గా బిగ్‌డేవచ్చేసింది.. తాజాగా ఈచిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోది.. ఒరిజినల్ తెలుగు, తమిళ్ సహా మలయాళ,కన్నడ భాషల్లో డబ్అయ్యి మొత్తం నాలుగు భాషల్లో ఈచిత్రం ఇపుడు ఓటిటి ప్రేక్షకులకు అందుబాటులోకి వచ్చింది.. ఈచిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. అరవింద్‌స్వామి, వెన్నెల కిశోర్ తదితరులు కీలకపాత్రల్లో నటించిన సంగతి తెలిసిందే.

## విజయ్ 'లియో'లో బాలీవుడ్ స్టార్?

కోలీవుడ్‌లో భారీ అంచనాలు ఉన్నమోస్ట్ అవైటెడ్ సినిమా ఏదన్నా ఉందంటే అది దళపతి విజయ్ నటిస్తున్న లియో.. అనే చెప్పాలి.. ఈ సాలిడ్ ప్రాజెక్టును దర్శకుడు లోకేష్ కనగరాజ్ తన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా సినిమాగా చేస్తున్నారు. దీనిపై మంచి హైప్ నెలకొంది..




లోకేష్ తన గత చిత్రం విక్రమ్‌లో క్రేజీ క్యాస్టింగ్‌ను పెట్టిన ఆయన ఈసినిమాలో కూడ ఊహించని నటులను తీసుకుంటున్నారు.. ఈచిత్రానికి ఆల్‌రెడీ బాలీవుడ్ నుంచి స్టార్ నటుడు సంజయ్‌దత్‌ను కీలకంగా తీసుకోగా, తాజాగా మరో ప్రముఖ బాలీవుడ్ స్టార్‌ను కూడ తీసుకుంటున్నట్టు తెలిసింది.. ఆయన ఎవరో కాదు. ఎన్నోచిత్రాలు హాలీవుడ్ నుంచి డైరెక్టర్ క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన చిత్రం టెనెట్‌లో కన్పించిన నటుడు డెంజిల్ స్మిత్ అని తెలిసింది. ఆయన ఈచిత్రలో కీలకపాత్ర చేస్తున్నట్టు తెలిసింది. మొత్తానికి లియో మాత్రం అంతకంతకూ భారీగా వెళ్తోందని అంటున్నారు.

## పఠాన్: రష్యాలో రికార్డు రిలీజ్‌కు రెడీ



బాలీవుడ్ బాద్షా షారూఖ్‌ఖాన్ హీరోగా స్టార్ హీరోయిన్ దీపికాపదుకొనే హీరోయిన్‌గా దర్శకుడు సిద్దార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం పఠాన్.. షారూఖ్ నుంచి సెన్సేషనల్ కంబ్యాక్‌గా నిలిచిన ఈచిత్రం బాలీవుడ్ హిస్టరీలోనే భారీ హిట్ అయ్యింది.. ఇక అక్కడ నుంచి మాసివ్ కంబ్యాక్‌గా ఈ సినిమా నిలిచింది. ఈ ఏడాది ఫస్ట్ రూ.వెయ్యి కోట్ల గ్రాసర్‌గా కూడ నిలిచింది.. ఈ భారీ హిట్‌మూవీని వరల్డ్‌వైడ్‌గా మరింతస్థాయిలో రిలీజ్ చేస్తున్న సంగతి తెలిసిందే. మెయిన్‌గా రష్యా సహా పలు కామన్వెల్త్ దేశాల్లో ఈచిత్రం ఇపుడు రికార్డు రిలీజ్ కి రాబోతోందని తెలిసింది. మరి ఈ జూలై 13న ఈచిత్రం రష్యాలో ఏకంగా 3వేల స్క్రీన్స్‌కు పైగా రిలీజ్ చేస్తున్నట్టు తెలిసింది.




## హిందీ వెర్షన్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ డేట్

నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా మల్లిడి వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కిన టైంట్రావెల్ సోషియో ఫాంటసీ మూవీ 'బింబిసార'.. గత ఏడాది మంచి అంచనాలతో రిలీజ్ అయి బాక్సాఫీసు వద్ద మంచి విజయం అందుకుంది. ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకంపై కళ్యాణ్‌రామ్ స్వయంగా ఈచిత్రాన్ని నిర్మించారు.. కేథరిన్ థ్రెస్సా, సంయుక్తా మీనన్ హీరోయిన్స్‌గా నటించారు. అటు ఓటిటిలోకూడ అందరి నుంచి మంచి స్పందన అందుకుందీ చిత్రం. కాగా ఈ సోషియో ఫాంటసీ డ్రామా హిందీ



వెర్షన్ జూన్25న జీ సినిమాలో రాత్రి 8గంటలకు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రదర్శితం కానుంది..ఈ విధంగా డబ్బింగ్ వెర్షన్ల ద్వారా తెలుగు నటీనటులకు ఉత్తరాదిలో మంచి గుర్తింపు వస్తోందని అంటున్నారు.. ఈ బ్లాక్‌బస్టర్ సీక్వెల్‌పై ఇప్పటికే ఆడియెన్స్‌లో మంచిక్రేజ్ ఉంది.. ఈ సీక్వెల్‌ను తెరకెక్కించిన అనంతరం ఇతర భాషల్లో కూడ విడుదల చేస్తారేమో తెలియాల్సి ఉంది.. ఈచిత్రానికి కీరవాణి సంగీతం అందించారు.

## అనుకున్న షెడ్యూల్ ప్రకారమే రిలీజ్‌కు సన్నాహాలు

టాలీవుడ్ టాలెంటెడ్ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో బాలీవుడ్‌స్టార్ హీరో, రణ్ బీర్ కపూర్‌నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ యానిమల్.. ఈచిత్రం ఈ ఏడాది ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోవిడుదల కానున్నట్టు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే.. అయితే ఈసినిమా వాయిదా పడుతున్నట్టు గత కొద్దిరోజులుగా టాక్ విన్పిస్తోంది. తాజాగా దీనిపై



మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈచిత్రం అనుకున్న టైమ్‌కి థియేటర్లలోవిడుదల కానుంది.. అందుకు అనుగుణంగా షూటింగ్‌ను వేగవంతంగా పూర్తిచేస్తున్నారు. ఈచిత్రంలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది. అనిల్‌కపూర్, బాబీ డియోల్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రాన్ని టి.సిరీస్, భద్రకాళి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తెలుగుతోపాటు ప్రధాన భారతీయ భాషల్లో మేకర్స్ విడుదల చేయనున్నారు.

## ఎన్టీఆర్ 'దేవర' ముచ్చట్లు

టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివతో భారీ పాన్ ఇండియా సినిమా 'దేవర' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.. ఈచిత్రం నుంచి వచ్చిన ఫస్ట్‌లుక్ పోస్టర్ కు మంచి స్పందన వచ్చింది. మేకర్స్ పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో సినిమా షూట్‌ను శరవే గంగా కంప్లీట్ చేస్తున్నారు.. ఇక ఈసినిమా షూట్‌పై లేటెస్ట్ అప్‌డేట్ అయితే తెలుస్తోంది. ఈసినిమాలో ఓ భారీ షెడ్యూల్ అయితే ఇపుడు స్టార్ట్ అయ్యింది.. ఇక ఈ షెడ్యూల్ యాక్షన్ షెడ్యూల్‌కాగా, ఇందులో ఎన్టీఆర్ సహా బాలీవుడ్ నటుడు సైఫ్ ఆలీఖాన్‌పై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఈ సినిమాయాక్షన్ సీక్వెన్స్‌లను హాలీవుడ్ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇపుడు అలాగే ఓ స్టన్నింగ్ సీక్వెన్స్‌ను అయితే డిజైన్ చేశారని తెలిసింది. ఈచిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.. ఎన్టీఆర్ ఆర్ట్స్ సహా యువసుధ ఆర్ట్స్ భారీ బడ్జెట్‌తో ఈసినిమాను నిర్మిస్తున్నాయి.



## ప్రభాస్‌కు 'బుజ్జిగాడు' మాదిరిగా నాకు 'రంగబలి' నిలుస్తుంది: నాగశౌర్య

టాలీవుడ్ యువ హీరో నాగశౌర్య హీరోగా ప్రస్తుతం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న తాజాచిత్రం 'రంగబలి'.. నూతన దర్శకుడు పవన్ బాసంశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో నూతన నటి యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి పవన్ సిహెచ్ సంగీతం అందిస్తున్నారు.. ఈ చిత్రం గురించి హీరో నాగశౌర్య చేసిన కొన్ని వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.. హీరో ప్రభాస్‌కు 'బుజ్జిగాడు' మూవీ ఒకింత ప్రత్యేకమని చెప్పాలని, అందులో ఆయన ప్రత్యేకమైన, సహజమైన బాడీ లాంగ్వేజ్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే అన్నారు. అదేవిధంగా రంబలి మూవీలో నా పాత్రకు కూడ విభిన్నమైన బాడీ లాంగ్వేజ్ చూపించానని ఆయన అన్నారు.మేం అందరం ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డామని, తప్పకుండా రిలీజ్ తర్వాత రంగబలి మీ అందరినీ ఆకట్టు కుంటుందనే నమ్మకం ఉందని అన్నారు.



## యువహీరో కిరణ్ అబ్బవరం న్యూలుక్

టాలీవుడ్ యువ నటుల్లో కిరణ్ అబ్బవరం ఒకరు. ఇటీవల వినరోభాగ్యము విష్ణు కథ. మీటర్ వంటిసినిమాలతో మంచి సక్సెస్‌లు అందుకున్నారాయన.. ప్రేక్షకుల నుంచి బాగా క్రేజ్ కూడ సొంతం చేసుకున్నారు. ఇక ప్రస్తుతం ఆయన చేస్తున్న మూవీ రూల్స్ రంజన్. 'నీ మనసునాకు తెలుసు', 'ఆక్సిజన్' వంటి సినిమాలకు పనిచేసిన రథీనం కృష్ణ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇక ఈసినిమాలో నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. స్టార్ లైట్ ఎంటర్‌టైన్‌మెంట్స్, సాయి సూర్య మూవీస్ బ్యానర్లపై ఎఎం రత్నం ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. విషయం ఏంటంటే.. తాజాగా కిరణ్ అబ్బవరం ఒక డిఫరెంట్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. ట్రీమ్ చేసిన గడ్డం , స్టైలిష్ హెయిర్‌తో ఎంతో కూల్‌గా అందంగాకన్పించారు. కాగా ఆయన తన



సోషల్‌మీడియా హ్యాండిల్స్‌లో ఈసరికొత్త పిక్స్‌ను పోస్ట్‌చేశారు.. ఈ పిక్స్‌కి అందరి నుంచి మంచి స్పందన వస్తోంది.. ఆయన రాబోయే సినిమాల కోసం ఈ విధంగా డిఫరెంట్ లుక్‌లో సిద్ధమవుతున్నట్టు తెలిసింది.

## బిడ్డలతో స్టార్‌భామ ఫొటోలు వైరల్

దక్షిణాది స్టార్ హీరోయిన్ నయనతార, ఆమె కవలలు ఉయిర్, ఉలాగ్‌లు కలిసి ఉన్న ఫొటోలు చాలా ముచ్చట గొలుపు తున్నాయి. నయనతార తన పిల్లలను చూస్తూ ఆనందంతో ఉంది. నయన్ భర్త, ప్రముఖ దర్శకుడు విఘ్నేష్ శివన్ తాజాగా వారి మొదటి వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. ఈసందర్భంగా ఫొటోలను అభిమా నుల తో పంచుకున్నారు.. ఎన్ ఉయిగోడా ఆధారం నీంగాల్ధనేయ్యుయ్.. (నా జీవితానికి నిదర్శనం నువ్వే) అంటూ నోట్ పెట్టా రాయన.. నయన్‌న ఉద్దేశించి విఘ్నేష్ ఇలా రాశారు. హ్యాపీ ఫస్ట్ ఇయర్ మ్యారేజ్ యానివర్సరీ.. లవ్‌యు తంగమే (బంగారం) అందరి ప్రేమ, ఆశీర్వాదాలతో మా జీవితాన్ని ప్రారంభించాం.. చాలా దూరం వెళ్లాఇ.. 2022లో ఈ రోజున మహాబలిపురంలో నయన్, విఘ్నేష్ పెళ్లిచేసుకున్నారు. గత ఏడాది అక్టోబర్ లోఈ జంట తమ కవలలు పుట్టినట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే.. సరో గసీ ద్వారా ఈ కవలలకు జన్మనిచ్చిందామె.



# మస్కారాని ఇలా వాడండి !



పండగే కానక్కర్లేదు.. ఇంటినుంచి బయటకు వెళ్లిన ప్రతిసారీ అందానికి మెరుగులద్దుకోవడం సహజమే. అలాగని ప్రతిసారీ మేకప్ రొటీన్ మొత్తం అనుసరించక్కర్లేకుండా కళ్లకు కాజల్, మస్కారాలు చాలు ముఖాన్ని మెరిపించడానికి. మరి ఇందులో మస్కారాని ఎలా వాడాలో తెలుసుకుందామా!

- మస్కారా పెట్టుకునే ముందు చాలా మంది ఆ సీసాను పైకీ, కిందకు కదుపుతుంటారు. దానివల్ల రంగు చక్కగా అంటుకుంటుదనుకుంటే పొరపాటే. గాలి బుడగలు ఏర్పడి తొందరగా ఎండిపోవడం, పెచ్చులుగా విడిపోవడం జరుగుతుంది. రంగు సరిగ్గా రావట్లేదనుకుంటే రెండు అరచేతుల మధ్య సీసా ఉంచి నెమ్మదిగా ముందుకూ, వెనక్కి దొర్లిస్తే ఆలు. చక్కగా వస్తుంది.
- నిద్రపోయే ముందు మస్కారా తప్పక శుభ్రం చేసుకోవాలి. ఎక్కువసేపు అలాగే ఉంచుకుంటే గట్టిపడి కనురెప్పలకు హాని కలుగుతుంది. కొన్నిసార్లు కంటికీ ముప్పు ఏర్పడొచ్చు.
- ఒకసారి మస్కారా రాసుకున్నాక కాసేపు ఆరనిచ్చి మరో కోటింగ్ వేయొచ్చు. ఇలా రెండు సార్లు చేస్తే ఆలు. అంతకుమించి ఎన్నిసార్లు వేసినా ప్రయోజనం లేదు. కనురెప్పలు ఒత్తుగా కనిపించాలంటే ముందు కాస్త బేబీపౌడర్ అద్ది ఆ తర్వాత మస్కారా రాసుకుంటే సరి. ఐల్యాష్ కర్లర్‌తో రెప్పలను నొక్కి ఆ తర్వాత మస్కారా రాసుకుంటే రెప్పలు విడివిడిగా, చక్కగా కనబడతాయి.
- ఎట్టి పరిస్థితుల్లోనూ మరొకరి మస్కారా వాడకూడదు. ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం. అలాగే గడువుతేదీ గుర్తుంచుకోవడం కూడా ముఖ్యమే. ఎంత ఖరీదు పెట్టి కొనుక్కున్నదైనా సరే మూడు నుంచి ఆరు నెలలకు మించి వాడకూడదు. ❑

# మహిళలకు మేలు చేసే పరిశోధనలు ..



**సిస్టులు, పిసిఒడి, ఎండోమెట్రియోసిస్.. ఏ నాలుగురు మహిళలని పలకరించినా వీటిల్లో ఏదో ఒక సమస్య చెప్పుకొని బాధపడేవాళ్లే ఎక్కువ! డాక్టర్ శిల్ప పోతాప్రగడని ఆలోచింప చేసిన విషయం కూడా ఇదే. సుమారుగా కోటిన్నర రూపాయల ష్మిత్ ఫౌండేషన్ ఉపకార వేతనాన్ని మన దేశం నుంచి తొలిసారి అందుకున్నారామె. తన పరిశోధనలు మహిళలకు ఎలా మేలు చేస్తాయో వివరించారు ఆమె.**

పిసిఒడి ఉంది. నెలసరి రావడానికి మందులు ఇస్తున్నా. వాడాక చూద్దాం. ఇలాంటి సంభాషణ మనలో చాలామంది వినే ఉంటాం. కానీ ఈ సమస్యలు కచ్చితంగా ఎందుకు వస్తున్నాయి? వస్తే సరైన మందు ఏంటి? అనే దానిపై ఇంకా లోతుగా పరిశోధనలు జరగలేదు. అందుకే నేనీ అంశాన్ని ఎంచుకున్నా. సైన్స్‌పై ఇష్టం పెరగడానికి మా కుటుంబమే కారణం. మా తాతగారిది విశాఖ పట్నం. ఆయన ఉద్యోగరీత్యా కోల్‌కతాలో స్థిరపడ్డాక.. నేను పిజికి వచ్చేంతవరకూ అక్కడే ఉండిపోయాం. అమ్మ సుజాత టీచర్. ఆమే నన్ను సైన్స్ వైపు నడిపించింది. నాన్న వెంకటరమణ వ్యాపారవేత్త. నేను జెనెటిక్స్‌లో పరిశోధనలు చేయాలనుకున్నారు. డిగ్రీ వరకూ కోల్‌కతాలో చదివాక.. హైదరాబాద్ వచ్చి కేంద్రీయ విశ్వవిద్యాలయంలో బయో కెమిస్ట్రీలో పిజి చేశా. ఆ తర్వాత టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్ (టిఐఎఫ్ఆర్)లో పిహెచ్‌డి చేశా. మన వెలుపలి శరీరంపై ఒత్తిడి ఉన్నట్టుగానే. శరీరంలో అంతర్గతంగా కూడా ఒత్తిడి ఉంటుంది. అంటే రక్తకణాలు ఒకదానిపై ఒకటి చూపించే బలం లాంటిది. కణాల ఈ అంతర్గత బలాల్నే మెకనో బయాలజీ అంటారు. ఈ ప్రక్రియే మనలో క్యాన్సర్ కణాలు పెరగడానికి కారణం అవుతోందా? పిహెచ్‌డిలో ఇదే నా పరిశోధనాంశం. ఈ పరిశోధనలు చేస్తున్నప్పుడే ష్మిత్ ఫౌండేషన్ నుంచి పోస్ట్ డాక్టొరల్ అవకాశం వచ్చింది. కాకపోతే సరికత్త అంశాన్ని రిసెర్చ్ కోసం ఎంచుకోవాలి. అప్పుడే మహిళల్లో నేను గమనించిన అనారోగ్య సమస్యలపై పరిశోధన చేయానలుకున్నా. అన్నట్టు మావారు కూడా టాటా ఇన్‌స్టిట్యూట్‌లో పరిశోధనలు చేసి తర్వాత మైక్రోసాఫ్ట్‌కి వచ్చేశారు. దాంతో ఆయన ప్రోత్సాహం కూడా దొరికింది నాకు.

**ఎలుకలపై వద్దని....** ష్మిత్ ఫౌండేషన్ టాటా ఇన్‌స్టిట్యూట్‌నే నా పేరుని నామినేట్ చేసింది. ఈ ఉపకారవేతనానికి ఎంపిక కావడానికి సుదీర్ఘమైన ప్రక్రియ ఉంటుంది. గత ఏడాది జులైలో దరఖాస్తు చేసుకుంటే ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇంటర్వ్యూలు అయ్యాయి. నేను ఈ అంశాన్నే ఎందుకు ఎంచుకున్నాను. ఈ పరిశోధనలతో మానవాళికి జరిగే మేలు గురించి చెప్పి ఒప్పించాలి. ఫోన్, ఆన్‌లైన్‌లో జరిగే ఇంటర్వ్యూల్లో అంతర్జాతీయస్థాయిలో పనిచేసే పరొశోధకులు, ప్రొఫెసర్లకు అవి వివరిచాల్సి ఉంటుంది. సాధారణంగా కొత్త ఔషధాల తయారీ, జబ్బులను గుర్తించడం ఆరోగ్య సమస్యలను తెలుసుకోవడానికి ఎలుకలపై ఔషధ పరీక్షలు జరుగుతుంటాయి. కానీ ఆడవాళ్లలో ఉండే రుతుక్రమం, గర్భధారణం ఎలుకలతో పోలిస్తే భిన్నంగా ఉంటాయి. అందుకే వాటిపై పనిచేసిన మందులు మనపై సమర్థంగా పనిచేయవు. వందశాతం ఫలితాలుండాలన్న లక్ష్యంతో జంతువుల్ని కాకుండా మానవ జీవకణాలనే తీసుకోవానలుకున్నా. ఈ కణాలను 'ఆర్గాన్ ఆన్ చిప్' ద్వారా అభివృద్ధి చేయాలనుకున్నా. అంటే ల్యాబులో చిప్‌పై మానవ అవయవాల అభివృద్ధిని పరిశీలించడం. ఇప్పటికే ఇలా ఊపిరితిత్తులపై పరిశోధించారు. అదే పద్ధతిలో గర్భసంచి, అండం పెరుగుదల దశల్లో ఉత్పతన్నమయ్యే ఇబ్బందులు, పిండదశలోనే కలిగే అనారోగ్య సమస్యలను తెలుసుకోవచ్చని వివరించా. అనేక వడపోతల తర్వాత ప్రపంచవ్యాప్తంగా 32 లక్షల రూపాయల చొప్పున ఉపకారవేతనం ఇస్తారు. అమెరికా, ఐరోపా సహా ఎక్కడైనా సరే ప్రయోగశాలను ఎంచుకుని పరిశోధనలు చేయొచ్చు. జులై నుంచి పని మొదలుపెట్టాల్సి ఉంటుంది. రెండేళ్లు పూర్తయ్యాక కూడా ప్రపంచ వ్యాప్తంగా ఈ ఉపకారవేతనం అందుకున్న వారితోపాటు, నోబెల్ బహుమతి విజేతలూ, సైంటిస్టులు, రాజకీయ నాయకులు వివిధ రంగాల నిపుణులతో మాకు సమావేశాలు ఉంటాయి. మా పరిశోధనలు సమాజానికి ఉపయోగపడేలా చేయడం, మంచి కెరియర్‌ని ఎంచుకోవడం ఈ ఉపకారవేతనం లక్ష్యం. నా పరిశోధనలు మహిళలకు మేలు చేయాలన్నదే నా లక్ష్యం. ❑



**చెలి చిట్కా**

కొబ్బరిచిప్ప నుంచి కొబ్బరి సులభంగా రావాలంటే.. చిప్పని కాసేపు గ్యాస్ మంటపై అన్నివైపులా దోరగా కాల్చి చూడండి.

# చామదుంప కచ్లు చాట్



**కావలసినవి :** చామదుంపలు–కేజీ, ఉప్పు–రుచికిసరిపడా, చింతపండు –అరకప్పు, వాము –టీస్పూనుఆమ్‌చూర్‌పొడి–టీస్పూను, బ్లాక్ సాల్ట్ టీ స్పూను, కారం టీస్పూను, పచ్చిమిర్చి– ఐదు (మెత్తగా దంచాలి), నిమ్మకాయ–ఒకటి.

**తయారీ :** చామదుంపలను శుభ్రంగా కడిగి కుకర్‌గిన్నెలో వేసి, టీస్పూను ఉప్పు, ఏడుకప్పులు నీళ్లుపోసి మూడు విజల్స్ రానివ్వాలి.

- మరీ ఎక్కువగా ఉడికించకూడదు. చింతపండుని శుభ్రంగా కడిగి కప్పు వేడినీటిలో నానబెట్టాలి.
- నానిన చింతపండుని బాగా పిసికి గుజ్జుని వేరుచేసి రసాన్ని విడిగా తీసుకోవాలి.
- ఇప్పుడు ఉడికిన చామదుంపల తొక్కతీసి చిన్న ముక్కలుగా తరిగి ఒక గిన్నెలో వేయాలి.
- దీనిలో చింతపండు రసం, ఆమ్‌చూర్ పొడి, టీస్పూను ఉప్పు, బ్లాక్ సాల్ట్, కారం, దంచిన పచ్చిమిర్చి, నిమ్మరసం పిండాలి.
- చివరిగా వాము నల్లగా వేయించి వేయాలి.
- ఇవన్నీ చక్కగా కలుపుకుంటే ఎంతో రుచికరమైన కచ్లు చాట్ రెడీ. ❑

# తలనొప్పిని తగ్గించే పానీయాలు..

మనం ఎక్కువగా ఎదుర్కొనే ఇబ్బందుల్లో తలనొప్పి ఒకటి. దీనికి ఒత్తిడి, అలసట, విటమిన్ల లోపం నిద్రలేమి. లాంటి కారణాలెన్నో! ఇదిగో ఈ పానీయాలతో దానికి ఉపశమనం లభిస్తుందట.



**తులసి టీ...** విటమిన్ కె,ఎలు పుష్కలంగా ఉంటాయి. గుప్పెడు తులసి ఆకుల్ని రెండు కప్పుల నీటిలో వేసి కప్పు నీరు అయ్యేంత వరకూ మరిగించాలి. ఈ పానీయాన్ని టీ లా తాగాలి. ఇది తలనొప్పిని తగ్గించడంలో ఉపయోగపడు తుంది.

**చామంతి టీ ...** ఔషధ గుణాలు అధికం. చామంతి ఒత్తిడి తగ్గిస్తుంది. వివిధ రకాల డైట్‌లలోనూ దీనిని ఉపయోగిస్తారు. కొన్ని చామంతి పూలను మూడు గ్లాసుల నీటిలో వేసి మరిగించాలి. దింపాక నిమ్మ రసం పిండి తాగితే సరి.

**పుదీనా టీ ...** సహజంగానే ఔషధాలు మెండుగా ఉండే పుదీనాను. ఈ వేసవిలో చలువచేసే పానీయాల్లో వాడుతుంటారు. అలాగే మరిగించిన వేడి నీటిలో కొన్ని పుదీనా ఆకులను వేసి మూతపెట్టి, పది నిమిషాల తర్వాత తాగితే తలనొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది.

**లావెండర్ టీ...** ఈ పూలల్లో డై మిథెల్ రసాయనాలు ఉంటాయి. ఇవి నాడీవ్యవస్థపై పనిచేసి నిద్రలేమిని తగ్గించి, ఒత్తిడికి గురైన నరాలను ఉత్తేజపరుస్తాయి. 15 గ్రాముల లావెండర్ పొడిని లీటర్ వాటర్‌లో వేసి మరిగించి సేవిస్తే మంచి ఫలితం ఉంటుంది.

5. సోంపు టీ .... దీనిలో విటమిన్ బి1, బి2, బి3, కాల్షియం, జింక్ ఐరన్ పొటాషియం ఉంటాయి.సోంపును నీళ్లలో వేసి మరిగించి టీలా సేవిస్తే తలనొప్పి నుంచి ఊరట కలుగుతుంది.

**అల్లం వెల్లుల్లి కషాయం..** ఆరోగ్యానికి దివ్యౌషధం మనం రోజూ వంటల్లో ఉపయోగించే అల్లం. దీనిలో విటమిన్ సి, ఇ కాల్షియం, జింక్ ఉంటాయి. మూడు గ్లాసుల నీటిలో చిన్న అల్లంముక్క, నాలుగు వెల్లుల్లి రెబ్బలు వేసి ఒకటిన్నర గ్లాసు అయ్యేవరకు మరిగించాలి. తర్వాత వడపోసి ఈ కషాయాన్ని తాగాలి. అల్లంలో ఉండే సి విటమిన్ రోగనిరోధక శక్తిని పెంచి తలనొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది. ❑

# అందమైన పటచిత్ర పాత్రలు !







కళలకు కాణాచిలాంటి ఒడిశా పేరుచెబితే.. గుర్తొచ్చే అనేక కళల్లో పటచిత్ర కూడా ఒకటి. ఈ అందమైన కళ ఇప్పుడు పాత్రలపైనా సందడిచేస్తోంది. నీళ్లతాగే ముగ్గులు. గ్లాసులు బాక్సులపై పటచిత్ర అందాలు తోడై వంటింటికి అందం తెచ్చి పెడుతున్నాయి.














# ఓంకారం

ఆధ్యాత్మికం



ఓంకారం అనేది ఓ నినాదం. అంతకు మించి ఓం అనుకుంటూ ఉంటే ఆ సదా శివుణ్ణి సేవించినట్లు, ఓం అంటూ మనసు లో మననం చేసు కోవాలి. దేవాలయం లో శివ విగ్రహం కానీ లింగం కానీ కని పిస్తే ముందు గా మనం ఓం నవశ్శివాయ అంటాం మంచిదే అలాగే ఓం అనుకుంటూ ఉంటు భక్తి పారవష్యంతో తేలిపోతాం. మన శిరస్తు లింగానికి ఆనించి రెండు హస్తాలతో లింగాన్ని తడుముతు ఆనందిస్తూ వుంటాం. ప్రతిరోజు ఓం అని ఉదయం, రాత్రి విశ్రమించే ముందు పలికేతే చెడు దూరమవుతుంది. ఎటువంటి ప్రాణాసాయం ఉండదు. అంతటి విశిష్టత ఉంది ఓంకారానికి. ఓం అనే మాట శివయ్యకు చాలా ప్రీతి పాత్రం. అందుకే శివాలయాలలో ఎప్పుడూ ఓం అనే మాట ప్రతి ధ్వనిస్తూ ఉంటుంది. ఆ మాటను మనకు శ్రవణానందము గా ఉంటుంది. ఓం అంటూనే శివయ్యను ప్రసన్నం చేసుకోవాలి.

– కనుమ ఎల్లారెడ్డి

# జ్ఞాపకశక్తి పెరగడానికి..

కొందరు పిల్లలు చదువు మీద ధ్యాస పెట్టలేదు. కష్టపడి నేర్చుకున్నా గుర్తుండటం లేదు.. మర్చిపోతున్నాం అంటూ బాధపడు తుంటారు. అందుకు ఏకాగ్రత లేకపోవడం, జ్ఞాపకశక్తి తగ్గడం కారణాలు.

ఈ సమస్యలను నివరాఇంచడానికి త్రాటకం బాగా ఉపయోగపడుతుంది. దీన్ని జ్యోతిత్రాటకం, జ్యోతిత్రాటక ధ్యానం అని కూడా అంటారు.

**ఎలా చేయాలంటే..** పద్మాసనం వేసుకుని నిటారుగా కూర్చోవాలి. మెడ, భుజాలు బిగపట్టకుండా రిలాక్స్‌డ్‌గా ఉండాలి. కళ్లజోడు కానీ కాంటాక్ట్ లెన్స్ కానీ పెట్టుకోకూడదు. తలను పైకీ కిందికీ, పక్కలకు లేకుండా తిన్నగా ఉంచాలి. స్టూలు మీద కళ్లకు ఎదురుగా ఉండేంత ఎత్తులో దీపాన్ని అమర్చాలి. ఆ జ్యోతిని కనురెప్ప వేయకుండా దీక్షగా చూడాలి. అలా కొంతసేపు చూసినప్పుడు కళ్లలోంచి నీళ్లు వస్తాయి. కేవలం తడి ఏర్పడట కాదు, కళ్లలోంచి నీళ్లు కిందికి జారాలి. అప్పుడు

**కళ్లు మూసి..** రెండు చేతులనూ ఒకదానికొకటి రుద్ది అరచేతులను దోసిపలిలా ముడిచి కాసేపు కళ్ల మీదుంచాలి. కళ్లు మూసినా దీపం ఎరుపు, పసుపు, నారింజ తెలుపు రంగుల్లో కనిపిస్తూ కాసేపటికి కనుమరుగౌతుంది. అప్పుడు మెల్లగా కళ్లు తెరవాలి. ఇలా రోజూ ఐదు నిమిషాలు చేయాలి. ఇందుకోసం ఆముదంలో వత్తి వేసి వెలిగిస్తే చాలా మంచిది. కంటికి చలవ లేదంటే నూనె దీపం. అదీ లేకుంటే క్యాండిల్ వెలిగించవచ్చు.

**ఇవీ ప్రయోజనాలు..** ఒక వస్తువుని తదేకంగా చూడటం వల్ల సాధారణ కళ్ల సమస్యలు తలెత్తవు. చూపు తగ్గదు. కళ్లు శక్తిమంతం అవుతాయి. కంటి నరాలు బలోపేతం అవు తాయి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మెదడు పనితీరు మెరుగవుతుంది. దాంతో మంచి విషయాలు తెలుసుకోవాలనే జిజ్ఞాస, చదవాలనే ఆసక్తి, కలుగుతాయి. కళ్లు పొడి బారడం తగ్గుతుంది. ఎక్కువ చదివేవాళ్లు, కంప్యూటర్ వాడేవాళ్లు మొబైల్ చూసేవాళ్లు ఇది తప్పక చేయాలి. ముఖ్యంగా పిల్లలకి చాలా అవసరం. ఏకాగ్రత పెరుగుతుంది. కొందరు పిల్లలు




మాట వినరు, కుదురుగా ఉండరు. అశాంతిగా ఉంటూ విసిగిస్తారు. వెంటవెంటనే ఆలోచనలు మారిపోతుంటాయి. దేనిమీదా ధ్యాస నిలవదు. మనసు కేంద్రీకరించి దేనినీ చదవలేరు. అలాంటి వారందరికీ త్రాటకం అద్భుత ప్రక్రియ. ఇది అన్ని వయసుల వారూ చేయొచ్చు.

**ఎవరు చేయకూడదు..** గ్లూకోమా లాంటి సమస్యలు ఉన్నవాళ్లు, శుక్లాల (కాటరాక్ట్ సర్జరీ) ఆపరేషన్ చేయించుకున్నప్పుడు చేయకూడదు. మూడు నెలల తర్వాత చేయొచ్చు. ❑

# ప్రతి రాత్రీ ఇలా చేస్తే.. అందం మీ సొంతం !

సాధారణంగా మనకొచ్చే మొటిమలు, బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్, కంటి కింద నల్లని వలయాలు. ఇలాంటి సమస్యలన్నింటికీ కారణాలేంటో మీకు తెలుసా? మనచర్మంపై పడిన దుమ్ము–ధూళి అలాగే ఉండిపోవడం, మేకప్ తొలగించక పోవడం ఈ రెండింటి కారణంగా మన చర్మ రంధ్రాలు మూసుకుపోతాయి. అందుకే రాత్రి పూట చర్మం విషయంలో కాస్త శ్రద్ధ చూపిస్తే అందాన్ని దివ్వగుణీకృతం చేసుకోవచ్చుంటున్నారు నిపుణులు.

**మేకప్‌ని ఇలా తొలగించుకోవాలి. ...** మన శరీరం కణాలను రిపేర్ చేస్తుంది. మేకప్ తొలగించకపోవడం వల్ల లోపలికి



వెళ్లిన దుమ్ము కణాలను అది బయటకు పంపించడానికి వీలు పడదు. అయితే చాలా మంది మేకప్ తొలగించకోవడానికి క్లెన్సర్‌ని మాత్రమే ఉపయోగిస్తుంటారు. కానీ మేకప్ రిమూవర్‌ని వాడడం తొలగించుకోవడానికి క్లెన్సర్‌ని మాత్రమే ఉపయోగిస్తుంటారు. కానీ మేకప్ రిమూవర్‌ని వాడడం మంచిది. దీనివల్ల చర్మపు పిహెచ్ మారకుండా ఉంటుంది. మేకప్ తొలగించుకోవడానికి ఒక కాటన్ బాల్‌ని తీసుకొని దాన్ని రిమూవర్‌లో ముంచి మసాజ్ చేస్తున్నట్లుగా తొలగించుకుంటే. మేకప్ పూర్తిగా తొలగిపోతుంది. చర్మ ఆరోగ్యం తగ్గకుండానూ జాగ్రత్తపడచ్చు.

**ఐ క్రీమ్...** ఒక్క కంటి కింద తప్ప. ముఖంపై అన్ని భాగాల్లో నూనె గ్రంథులుంటాయి. అందుకే ఈ ప్రదేశం చాలా సున్నితంగా ఉంటుంది. కళ్ల కింద చర్మాన్ని కాపాడుకోవడానికి రోజూ రాత్రి ఐ క్రీమ్‌ని ఉపయోగించడం మంచి పద్ధతి. దీనివల్ల కంటికింది భాగంలో తేమ పెరిగి నల్లటి వలయాలు తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ముందు కంటి కింద క్రీం అప్లై చేసి తర్వాత నెమ్మదిగా మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ కూడా బాగుంటుంది. నల్లటి వలయాలు తొందరగా తగ్గుతాయి.

**స్క్రబింగ్ చేయాలి..** రోజూ కాకపోయినా. అప్పుడప్పుడైనా మన చర్మాన్ని స్క్రబింగ్ చేస్తూ ఉండాలి దీనివల్ల చర్మం మీద పేరుకున్న మృతకణాలు ఎప్పటికప్పుడు తొలగిపోతాయి. ఫలితంగా చర్మరంధ్రాలు మూసుకుపోకుండానూ జాగ్రత్తపడచ్చు. అలాగే బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్ వంటివి రాకుండా ఉంటాయి. అలాగని మరీ రోజూ స్క్రబింగ్ చేసేయకండి. దీనివల్ల చర్మం గరుకుగా తయారవుతుంది. దీంతో పాటు మీ చర్మ తత్వానికి సరిపడే స్క్రబ్‌ని ఎంచుకోవడం కూడా ముఖ్యమే!

**ఇవి కూడా...** ● కంటి కింది భాగం లాగే పెదాలు కూడా సున్నితంగా ఉంటాయి. అందుకే పెదాలపై స్క్రబింగ్ చేయకూడదు. పెదాలను గోరువెచ్చని నీటితో కడిగి ఓ శుభ్రమైన బట్టతో తుడవాలి. మరీ గట్టిగా కాకుండా నెమ్మదిగా రుద్దడం వల్ల అక్కడ ఏర్పడిన మృతకణాలు తొలగిపో తాయి. తర్వాత లిప్‌బామ్ పూయడం వల్ల వాటికి తేమ అందుతుంది. దీనివల్ల పెదాలు పొడిబారకుండా ఉంటాయి. ● ఇవన్నీ చేసినా మాయిశ్చరైజర్ రాసుకోవడం చాలా అవసరం తద్వారా చర్మానికి తేమ అంది సున్నితంగా మారుతుంది. కాంతివంతంగా తయారవుతుంది. చర్మానికి కావాల్సిన విటమిన్లు, ఇతర పోషకాలు అంది.. చర్మం పిహెచ్ స్థాయులు అదుపులో ఉంటాయి. ❑



## జూనియర్ ఆసియాకప్ భారత్ కైవసం

### దక్షిణకొరియాకు షాక్ ఇచ్చిన భారత్ హాకీ జట్టు

**టోక్యో:** జపాన్‌లోజరిగిన మహిళల జూనియర్ ఆసియాకప్ హాకీ ఫైనల్లో భారత్ సంచలనం నమోదుచేసింది. అండర్‌డాగ్స్‌గా బరిలోకి దిగిన భారత బాలికలు ఫేవరెట్‌గా భావించిన దక్షిణకొరియాకు షాక్ ఇచ్చారు. తుదిపోరులో టీమిండియా 2-1 గోల్స్‌తేడాతో దక్షిణకొరియాను కంగుతినిపించి తొలిసారి ఆసియాకప్ టైటిల్‌ను సొంతంచేసుకుంది. అన్నూ 22వ నిమిషంలో గోల్‌చేసి భారత్‌కు ఆధిక్యం అందించగా తర్వాత దక్షిణకొరియా తరఫున 25వ నిమిషంలో పార్క్ సియో యెయోన్ గోల్‌చేసి స్కోరును సమంచేసింది.తర్వాత రెండో అర్ధభాగం 41వ నిమిషంలో నీలమ్‌డ్రాగ్‌ఫ్లిక్‌ద్వారా గోల్‌చేసి మరోసారి భారత్‌కు ఆధిక్యం అందించింది. దీని తర్వాత దక్షిణకొరియా విశ్వప్రయత్నాలుచేసినా భారత్ బాలికలు మంచి డిఫెన్స్‌తో వారిని కట్టడిచేశారు. రెండో అర్ధభాగం చివరినిమిషం వరకూ మ్యాచ్ రసవత్తరంగాసాగింది. అయినా సౌత్‌కొరియా బాలికలు ఫలితం దక్కలేదు. దీనితో జూనియర్‌విభాగంలో భారత్ అమ్మాయిలు తొలిసారి ఆసియా ఛాంపియన్స్‌గా నిలిచారు. డబ్ల్యుటీసి 2023 ఫైనల్‌లోభారత్‌క్రికెటర్లు ఓటమితో దిగాలుగా ఉన్న అభిమానులకు హాకీ అమ్మాయిలు ఊరటనిచ్చారు. భారత్ మహిళల జూనియర్ హాకీ టీమ్‌పై ప్రశంసలు వెల్లువెత్తాయి.

## ఇవేం కెమెరాలు.. ఐపిఎల్ ఎంతో బెటర్

### గిల్ ఔట్‌కావడంపై స్పందించిన రోహిత్

**లండన్:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లోశుభమన్‌గిల్ ఔట్ అయిన తీరుపై టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశాడు. అంపైర్ తప్పుడు నిర్ణయం కారణంగానే గిల్ ఔట్ అయ్యాడని తెలిపాడు. డబ్ల్యుటీసి ఫైనల్‌లో ఉపయోగించిన కెమెరాల్లో అల్ట్రామోషన్, జూమ్ యాంగిల్స్ చూపించే టెక్నాలజీ లేకపోవడం ఏమిటని అసహనం వ్యక్తంచేశాడు. ఆదివారంముగిసిన ఫైనల్‌లో సమిష్టిగా విఫలం అయిన టీమిండియా 209 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలై రన్నరప్‌గా నిలిచింది. ఈ మ్యాచ్ తర్వాత మీడియాతో మాట్లాడిన రోహిత్ గిల్ వివాదాస్పద రీతిలో ఔట్ కావడంపై స్పందించాడు. ఐపిఎల్‌లో 10 భిన్న కోణాల్లోచూపించే కెమెరాలున్నాయని,గిల్‌క్యాచ్‌ను అల్ట్రామోషన్, జూమ్ యాంగిల్స్‌లో ఎందుకు చూపించలేదో ఇప్పటికీ అంతుబట్టడంలేదని రోహిత్ అసహనం వ్యక్తంచేశాడు. డబ్ల్యుటీసి విజేతను ఒక్కమ్యాచ్‌తో నిర్ణయించడం సరికాదన్నాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌తో ఈ ఛాంపియన్‌షిప్ విజేతను తేల్చడమే సరైన పద్ధతి అని అన్నాడు,, మూడు మ్యాచ్‌ల సిరీస్‌తో డబ్ల్యుటీసి ఫైనల్‌నిర్వహించడం సరైన పద్ధతి. గడచిన రెండేళ్లలో మేం విదేశాల్లో మంచి విజయాలుసాధించాం. కనీసం 20 నుంచి 25రోజులు శిక్షణకు అవసరం అవుతుందని రోహిత్ పేర్కొన్నాడు. గతంలో ఇంగ్లండ్‌పర్యటనలో ఈవ్యవధి లభించడంతో విజయాలు రాబట్టామని, డబ్ల్యుటీసి ఫైనల్‌కు జూన్ నెల ఒక్కటే కీలకం, ఇంగ్లండ్‌లోనే నిర్వహించాలని రూల్‌కూడా ఏమీలేదన్నాడు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా ఈమ్యాచ్‌నిర్వహించవచ్చన్నాడు. ఐసిసి ట్రోఫీ గెలవడంకంటే గొప్ప విషయం మరోటిలేదని, ఈ ఓటమితో జట్టులో ఉన్న ప్రతి ఒక్కరూ తీవ్రనిరాశకు గురయ్యారన్నాడు. గత తొమ్మిదేళ్లుగా కీలకమ్యాచ్‌ల్లో ఓటమి పాలవుతున్నామని, వన్డేప్రపంచకప్ కోసం భిన్నంగా ఆలోచించాలని, టీమ్ ఎంపికపై సీరియస్‌గా ఫోకస్‌పెట్టాల్సిన అవసరం ఉందని రోహిత్‌శర్మ అన్నాడు.

# ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌గా ఆస్ట్రేలియా

ఆట

## 209 పరుగుల తేడాతో భారత్ ఓటమి



**లండన్:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారత్‌పై ఆస్ట్రేలియా ఘనవిజయం సాధించింది. అనేక మలుపులు తిరుగుతూ కొనసాగిన ఓవల్ టెస్టు చివరిరోజు భారత్ విజయానికి 280 పరుగులు అవసరం కాగా ఆస్ట్రేలియా విజయానికి ఏడు వికెట్లు అవసరం అయ్యాయి. మూడు వికెట్ల నష్టానికి 164 పరుగులతో ఐదోరోజు ఆటప్రారంభించిన టీమిండియా 234 పరుగులకే కుప్పకూలింది. దీనితో 209 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించిన ఆస్ట్రేలియా డబ్ల్యుటిసి టైటిల్ గెలుపొందిన రెండోజట్టుగా రికార్డులకెక్కింది. తొలిసెషన్‌లోనే భారత బ్యాటర్లు చేతులెత్తేయడం గమనార్హం. చివరిరోజు టీమిండియా విజయానికి 280 పరుగులు అవసరం కాగా కోహ్లీ, అజింక్యరహానె క్రీజ్‌లో ఉండటంతో భారత్ విజయంపై ధీమాతో ఉంది. పోరాడితే కనీసం మ్యాచ్‌డ్రా అవుతుందనిభావించారు. కానీ తొలిగంటలోనే భారత్ ఓటమి ఖాయం అయింది. ఒకే ఓవర్‌లో విరాట్‌కోహ్లీ 49 పరుగులవద్ద, రవీంద్రజడేజాను ఎలాంటిపరుగులు చేయనీయకుండానే స్కాట్ బోలాండ్ ఔట్‌చేసి భారత్‌ను దెబ్బతీసాడు. అజింక్య రహానె క్రీజులో ఉండటం ఓవల్‌లో అర్థసెంచరీల హ్యాట్రిక్‌సాధించిన శార్దూల్‌ఠాకూర్ బ్యాటింగ్‌కు రావాల్సి ఉండటంతో భారత అభిమానుల్లో ఏదో మూలన ఆశలున్నాయి. కానీ స్టార్క్ బౌలింగ్‌లో రహానె 46 పరుగులవద్ద వికెట్‌కీపర్ అలెక్స్ కేరీకి క్యాచౌట్ అయ్యాడు. ఆ కాసేపటికే శార్దూల్‌ఠాకూర్‌కూడా డకౌట్‌గా వెనుదిరగడంతో ఆసీస్ విజయం ఖాయమైంది. లియాన్ బౌలింగ్‌లో బంతిని గాల్లోకి లేపిన భరత్ (23) ఆతడికే రిటర్న్ క్యాచ్ ఇచ్చి తొమ్మిదో వికెట్‌గా వెనుదిరిగాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ లియాన్‌నాలుగు వికెట్లు పడగొట్టగా స్కాట్‌బోలాండ్‌కు మూడు, మిచెల్‌స్టార్క్‌కు రెండు వికెట్లు దక్కాయి.

ఓవల్ టెస్టులో టాస్ గెలిచిన రోహిత్‌శర్మ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఒదశలో 73 పరుగులకే మూడు వికెట్లు నష్టపోయిన ఆస్ట్రేలియాను స్మిత్ 121, ట్రావిస్ హెడ్ 163 పరుగులతోభారీ భాగస్వామ్యం తెచ్చారు. దీనితో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 469 పరుగులుచేసింది. బదులుగా భారత్ 296 పరుగులకే కుప్పకూలింది. ఒదశలో 71 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన టీమిండియాను జడేజా 48, రహానె 89, శార్దూల్‌ఠాకూర్ 51 పరుగులతో ఆదుకున్నారు. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 270/8వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. దీనితో భారత్‌ముందు 444 పరుగుల లక్ష్యం వచ్చిపడింది. భారీ లక్ష్యఛేదనలో టీమిండియా ఘోరంగా విఫలం అయింది. దీనితో ఐసిసి ట్రోఫీలన్నీ నెగ్గిన తొలిజట్టుగా ఆసీస్ రికార్డు సాధించింది. ఇప్పటికే ఐదుసార్లు వన్డేప్రపంచకప్ గెలిచిన ఆస్ట్రేలియా, రెండు ఛాంపియన్స్ ట్రోఫీలను, ఒక టి20 ప్రపంచకప్‌ను గెలిచింది. తాజాగా డబ్ల్యుటిసి ట్రోఫీ కూడా గెలిచి మొత్తం తొమ్మిది ఐసిసి టోర్నీల్లో ఛాంపియన్‌గా నిలిచింది. క్రికెట్ చరిత్రలోనే అత్యంత సక్సెస్‌ఫుల్ జట్టుగా నిలిచింది. ప్యాట్ కమిన్స్ టెస్ట్‌కెప్టెన్సీ తీసుకున్నాక ఆసీస్ వరుస విజయాలతో దైసుకెళ్లింది. యాషెస్ సిరీస్‌ను 4:0తో కైవసంచేసుకున్న ఆసీస్ టెస్ట్‌ల్లో నంబర్‌వన్ టీమ్‌గా నిలిచింది. డబ్ల్యుటిసి టైటిల్ గెలవడంతోపాటు పాకిస్థాన్‌ను తన సొంతగడ్డపై ఓడించింది. ఇక భారత్‌పరంగా చూస్తే తొమ్మిది ఐసిసి టోర్నీల్లో ఘోరంగా ఓటమి పాలయింది. వీటిలో నాలుగుసార్లు ఫైనల్‌లో ఓడిన భారత్, మరో నాలుగుసార్లు సెమిఫైనల్‌లో వెనుదిరిగింది. ఒక్కసారే లీగ్‌దశలో ఇంటిదారిపట్టింది.

## హైబ్రిడ్‌మోడల్‌కు అంగీకారం

### శ్రీలంకలో పాక్,భారత్ మ్యాచ్‌ల నిర్వహణ

### ఐసిసి ప్రతిపాదనకు తలొగ్గిన పాక్‌బోర్డు



**దుబాయి:** ప్రపంచ క్రికెట్‌లో భారత్ పాకిస్థాన్‌మ్యాచ్‌లకు ఎంతోక్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది రెండు ఈవెంట్లలో ఈ రెండు జట్లమ్యాచ్‌లను చూసే ఛాన్స్ ఉంది. కానీ ఇరుదేశాల క్రికెట్‌బోర్డుల సందిగ్ధత వల్ల వేదిక మారాల్సి వస్తోంది. తమ దేశంలోని వేదికలపై ఆసియా కప్‌లో భారత్ ఆడకపోతే తాము ప్రపంచకప్‌కోసం భారత్‌లోపర్యటించబోమని పాకిస్థాన్ పేర్కొంది. పాక్‌ప్రతిపాదించిన హైబ్రిడ్‌మోడల్‌ను బిసిసిఐ అంగీకరించలేదు. దీనితో ఇరుజట్లమధ్య మ్యాచ్‌ను చూడలేమన్న భావన ఫ్యాన్స్‌లో కలిగింది. అయితే వాటన్నింటినీ పటాపంచలుచేస్తూ ఆసియా కప్, ప్రపంచకప్ టోర్నీల్లో ఇరుదేశాలపోరును చూసేఛాన్స్ కలిగింది. ఆసియా కప్‌కోసం పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు ప్రతిపాదించిన హైబ్రిడ్‌మోడల్‌కు ఆసియా క్రికెట్‌కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. దీనిపై ఎసిసి ఛైర్మన్, బిసిసిఐ కార్యదర్శి జైషా మంగళవారం అధికారికంగాప్రకటిస్తారని అంచనా. ఆసియాకప్‌లో భారత్ ఆడే మ్యాచ్‌లు శ్రీలంక వేదికగాను, మిగిలిన మ్యాచ్‌లనుపాకిస్థాన్‌లోను నిర్వహించేలా పిసిబి ప్రతిపాదనను తొలుత భారత్ సహా అన్నిదేశాలు వ్యతిరేకించాయి. పాక్‌లేకుండానే ఎలంకలో అన్ని మ్యాచ్‌లు నిర్వహించేందుకు బిసిసిఐ మొగ్గుచూపించింది. అదేవిధంగా ప్రపంచకప్‌కోసం భారత్‌లోపర్యటించేందుకు పాక్‌కుఎలాంటి ఇబ్బందులు లేవని పిసిబి వర్గాలుతెలిపాయి. ఐసిసి సిఇఒ జెఫ్ అలార్డిస్ ఛైర్మన్‌గ్రెగ్ బార్క్లే ఇటీవల పిసిబిఛైర్మన్ నజంసేథీతో భేటీ అయిన సంగతి తెలిసిందే.ఎలాంటి షరతులులేకుండా ప్రపంచక ప్‌లో పాల్గొనేలా పిసిబిని ఒప్పించడంలో ఐసిసి సఫలీకృతం అయింది. హైబ్రిడ్‌మోడల్‌ను తొలుత పాక్‌మినహా ఎక్కువదేశాలు ఆమోదించలేదు. ఒమన్‌క్రికెట్‌బోర్డు చీఫ్ పంకజ్ ఖిమ్జి ఆధ్వర్యంలో పరిష్కారం లభించింది. పాకిస్థాన్,నేపాల్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌మ్యాచ్‌లను లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో జరుగుతాయి. అలాగే భారత్ పాకిస్థాన్‌పోరుతోపాటు సూపర్‌ఫోర్‌లోని మ్యాచ్‌లను శ్రీలంకలోని పల్లెకేలె లేదా గాలె మైదానంలో నిర్వహించేందుకు అంగీకారం లభించిందని ఆసియా క్రికెట్‌బోర్డు ప్రతినిధులు వెల్లడించారు. ఈ పోటీలు సెప్టెంబరులో జరుగుతాయి.

## ఇంత చెత్తగా ఆడితే ఎలా గెలుస్తాం?

### హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్



**లండన్:** ఆస్ట్రేలియాతో ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఓటమికి ఎలాంటి సాకులు లేవని టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ అన్నాడు. మ్యాచ్‌జరిగిన ఐదురోజులు టీమిండియా బెస్ట్‌క్రికెట్ ఆడలేకపోయిందన్నాడు. జట్టు చెత్తప్రదర్శనే ఓటమికి ప్రధాన కారణం అన్నాడు.మ్యాచ్ తర్వాత తమ ఓటమిపై స్పందించిన ద్రవిడ్ ఓటమికి ఎవరినీ నిందించాల్సిన పనిలేదని, ఆస్ట్రేలియా మంచి ఆటతీరుతో ఛాంపియన్నగా నిలిచిందని అన్నాడు. తమ జట్టు అన్నివిభాగాల్లో ఫెయిల్ అయిందన్నాడు. ఈ వికెట్‌పై 444 పరుగుల లక్ష్యం ఛేదించడం చాలా కష్టం అని అయితే గత రెండేళ్లలో కఠినపరిస్థితులనుంచే పుంజుకుని విజయాలందుకున్నామని ద్రవిడ్ పేర్కొన్నాడు. ఈ తరహా భారీ లక్ష్యాలను ఛేదించాలంటే భారీ భాగస్వామ్యంకూడా అవసరమని, మాజట్టులో పెద్దప్లేయర్లు ఉన్నా ప్రత్యర్థి ఏమాత్రం ఛాన్స్ ఇవ్వలేదన్నాడు. ఓవల్‌పిచ్ 469 పరుగులుచేయాల్సిన పిచ్ ఏమాత్రం కాదని, తొలి ఇన్నింగ్స్‌లో బౌలింగ్ సక్రమంగా లేదని, సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బౌలింగ్‌చేసినా కాస్త వైడ్‌గా వ్యడం ప్రత్యర్థికి కలిసొచ్చింది. పిచ్‌పై గడ్డి ఉండటంతో పాటు మైదానాన్ని మబ్బులు కమ్మేయడంతోనే టాస్‌గెలిచి బౌలింగ్ ఎంచుకున్నట్లుచెప్పాడు. మంచి ఆరంభంమే వచ్చిన ఆ తర్వాతనే చేతులెత్తేసినట్లు చెప్పాడు. మాస్థాయికి తగ్గట్టు ఈ మ్యాచ్‌లో ఆడలేకపోయామని గత ఐదురోజుల్లో అత్యుత్తమ ప్రదర్శన చూపించలేకపోయామని హెడ్‌కోచ్ అన్నాడు.

# వ్యయభారం తగ్గించే పనిలో కంపెనీలు..

**ముంబై, జూన్ 11:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థిక అనిశ్చితి వల్ల లేఆఫ్‌లు ఎక్కువయ్యాయి. ఆయా సంస్థలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఉద్యోగాల్లో కోతలు విధించడం, సిబ్బందిపై వేటు వేయడం చేస్తున్నాయి. వీటికి తోడు కొత్త వారి నియామకాలను కూడా దాదాపుగా స్తంభింపచేశాయి. ప్రెషర్స్ ఏమి చేయాలో అర్థంకాని స్థితిలో ఉన్నారు. గత యేడాది మే నెలతో పోలిస్తే ఈ సారి హైరింగ్ కార్యకలాపాలు 7శాతం మంగించాయని ఫౌండ్‌ఇట్ ఇన్‌సైట్స్ ట్రాకర్ నివేదిక తెలిపింది. ఆర్థిక మందగమనం నేపథ్యంలో కంపెనీలు ఖర్చులను తగ్గించుకుంటూ, జాగ్రత్త వహించే విధానాన్ని అవలంబిస్తున్నాయని పేర్కొంది. ఈ మేరకు నెలావరీ నియామకాల ట్రెండ్‌పై ఫౌండ్‌ఇట్ తన తాజా అన్వేషణలను విడుదల చేసింది. సాధారణ క్షీణత ఉన్నప్పటికీ అహ్మదాబాద్, జైపూర్ వంటి టైర్ 2 నగరాల్లో మాత్రం సానుకూల ధోరణి కనిపించినట్లు నివేదిక పేర్కొంది. అయితే 4శాతం ఎంఐఎం క్షీణతతో అన్ని పరిశ్రమల్లో నియామక కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయని వెల్లడించింది. నైపుణ్యాల అంతరం వల్ల అర్హత కలిగిన అభ్యర్థులను గుర్తించడం సవాలుగా మారడమూ నియామక ప్రక్రియను క్లిష్టతరం చేసినట్లు అభిప్రాయపడింది. ప్రస్తుత నియామకాల ట్రెండ్, భారత దేశ జాబ్ మార్కెట్ ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రతిబింబిస్తుంది. అయితే వీటి మధ్య ఉద్యోగార్థులకు అవకాశాలు అందించే పరిస్థితులూ ఉన్నాయి. సమీప భవిష్యత్తులో హైరింగ్ సవాలుగా ఉన్నప్పటికీ ఆర్థిక వ్యవస్థ బల పడుతున్నందున పరిశ్రమల అంతటా నియామకాలు పెరుగుతాయని అంచనా వేస్తున్నాము. ఉద్యోగార్థులు కూడా మారుతున్న లేబర్ మార్కెట్‌కు అనుగుణంగా ఉండడం చాలా కీలకం. నిరంతరం నేర్చుకోవడం, కొత్త నైపుణ్యాలను పొందడం చాలా ముఖ్యం అని మే 2023 ట్రెండ్ గురించి ఫౌండ్‌ఇట్ సిఇఒ వ్యాఖ్యానించారు. అనేక ప్రధాన నగరాల్లోని ఐటి హబ్స్ నియామకాల్లో భారీ క్షీణతను చవిచూశాయి. బెంగళూరు అత్యధికంగా 24శాతం, ఢిల్లీ, ముంబై, పుణె, హైదరాబాద్‌లు 9నుంచి 16శాతం వరకు గణనీయమైన క్షీణతను నమోదు చేశాయి. అయితే అంచనాలను తలకిందులు చేస్తూ అహ్మదాబాద్ ప్రత్యేకంగా నిలిచింది. ఇక్కడ మాత్రం నియామకాల్లో 8శాతం పెరుగుదల కనిపించింది. జైపూర్ కూడా ఒకశాతం స్వల్ప వృద్ధిని ప్రదర్శించింది.



## నోట్ల మార్పిడి కంటే డిపాజిట్లకే మొగ్గు..

**న్యూఢిల్లీ, జూన్ 11:** రూ.2వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ఇటీవల రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటించిన విషయం విదితమే. దీనితో పలువురు బ్యాంకులకు పరుగెత్తగా, మరికొందరు పెట్రోల్ బంకులు, ఫుడ్ డెలివరీ యాప్స్ ద్వారా తమ వద్దనున్న నోట్లను మార్చుకునేందుకు పరుగులు తీస్తున్నారు. తాజాగా మరో విషయం బయటకు వచ్చింది. దాదాపు నాలుగింట మూడొంతుల మంది భారతీయులు ఇటీవల ఉపసంహరించుకున్న రూ.2వేల నోట్లను చిన్న డినామినేషన్లకు మార్చుకోవడం లేదట. అందుకు బదులుగా బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేయడాన్ని ఎంచుకుంటున్నారనీ, ఈధోరణి వల్ల డిపాజిట్లు పెరిగే అవకాశం ఉందని బ్యాంకర్లు తెలిపారు. ప్రతిసారి కేవలం రూ.20వేల వరకు మాత్రమే మార్పిడికి అనుమతి ఉంది. అయితే నోట్లను డిపాజిట్‌చేయడానికి మాత్రం పరిమితి లేదు. పైగా దీనిపై వడ్డీ కూడా లభిస్తుండడంతో బ్యాంకుల్లో డిపాజిట్ చేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. చెలామణిలో ఉన్న రూ.2వేల నోట్ల విలువ 3.6 లక్షల కోట్ల రూపాయలు అని ఆర్‌బిఐ తెలపగా, 6ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో మొత్తం 80 శాతం జమ అయ్యాయని బ్యాంకర్లు చెప్పినట్లు వెల్లడించింది. మే 23న ఈ కసరత్తు ప్రారంభించినప్పటి నుంచి మొదటి వారంలోనే సుమారు 170 బిలియన్ రూపాయలను స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వద్ద డిపాజిట్ అయినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఇందులో 140 బిలియన్లు అంటే 82శాతం ఖాతాల్లో జమ కాగా, మిగిలినవి మార్చుకున్నట్లు వెల్లడించారు. బ్యాంకు ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు కూడా 80-90శాతం డిపాజిట్ చేసినట్లు చెప్పారు.



## గూగుల్ డ్రైవ్ సేవలు నిలిపివేత

**న్యూయార్క్, జూన్ 11:** సాఫ్ట్‌వేర్ దిగ్గజం గూగుల్ కీలక నిర్ణయం తీసుకుంది. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా యూజర్లకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో గూగుల్ సంచనల ప్రకటన చేసింది. ఆగస్టు 2023 నుంచి విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ ఉపయోగిస్తున్న యూజర్లకు గూగుల్ డ్రైవ్ సేవలు నిలిపివేయనున్నట్లు వెల్లడించింది. ఇందులో భాగంగా విండోస్ 8, విండోస్ 8.1, విండోస్ సర్వర్-2012 యూజర్లకు ఇకపై గూగుల్ డ్రైవ్ సేవలు ఈ యేడాది ఆగస్టు నుంచి అందుబాటులో ఉండవని స్పష్టం చేసింది. ప్రస్తుతం విండోస్ 8 ఓఎస్ ఉపయోగి స్తున్న యూజర్లు తమ కంప్యూటర్లలో ఓఎస్‌ను విండోస్ 10కు అప్‌గ్రేడ్ చేసు కోవాలని సూచించింది. అయితే గూగుల్ బ్రౌజర్ ద్వారా యూజర్లు డ్రైవ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చని తెలిపింది. సైబర్ దాడులు, యూజర్ డేటా భద్రత వంటి వాటి దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు గూగుల్ తెలిపింది. కాగా ప్రస్తుతం డ్రైవ్ యాప్, డెస్క్‌టాప్ వెర్షన్లలో అందుబాటులో ఉంది. ఈ యేడాది ఏప్రిల్‌లో డ్రైవ్‌లో కొత్త ఫైల్స్ క్రియేషన్, స్టోరేజీపై గూగుల్ పరిమితి విధించింది. దీంతో గతంలో మాదిరిగా యూజర్లు అపరిమిత ఫైల్స్ క్రియేట్ చేసుకునే అవకాశం లేదు. కేవలం ఐదు మిలియన్ ఫైల్స్‌ను మాత్రమే క్రియేట్ చేసుకునే అనుమతి ఉంటుంది. దీంతో పాటు డ్రైవ్‌లో సెర్చ్ చిప్స్ పేరుతో కొత్త ఫీచర్‌ను గూగుల్ ప్రవేశపెట్టింది. ఈ ఫీచర్ సాయంతో యూజర్లు తమకు అవసరమైన ఫైల్స్‌ను ఫిల్టర్ల సాయంతో వేగంగా గుర్తించవచ్చని గూగుల్ పేర్కొంది.

## హిందుస్థాన్ ఏరోనాటిక్స్‌తో జనరల్ ఎలక్ట్రిక్ టైఅప్

**వాషింగ్టన్, జూన్ 11:** ఇండియాలో ఫైటర్ జెట్ ఇంజిన్‌లను తయారు చేయడానికి అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రిక్, భారత్‌కు చెందిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ మధ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఈ ఒప్పందం ద్వారా అమెరికా, భారత్ మధ్య సంబంధాలపై పెద్ద ప్రభావాన్ని చూపుతుందని పరిశ్రమ నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జూన్ 22న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికాకు వెళ్లనున్న నేపథ్యంలో ఈ ఒప్పందం గురించి అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఇంజిన్లను భారత యుద్ధ విమానాల్లో ఉపయోగిస్తారు. ఈ విషయంపై యుఎస్ ఇండియన్ బిజినెస్ కౌన్సిల్ ప్రెసిడెంట్ అతుల్ కేశప్ మాట్లాడుతూ, ఈ ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి రెండు ప్రభుత్వాలు అపారమైన ప్రయత్నాలు చేస్తున్నాయి. అమెరికా, భారతీయ రక్షణ పరిశ్రమలలో ముఖ్యంగా ప్రైవేట్ రంగ సంస్థలలో ఇది గొప్ప అవకాశాన్ని ఇస్తోందని చెప్పారు. గత కొన్నేళ్లుగా భారత్ తన రక్షణ అవసరాల కోసం రష్యాపై ఆధారపడింది. అయితే ఇటీవల కాలంలో అమెరికా, చైనా నుంచి వస్తున్న పోటీని ఎదుర్కోవడానికి భారత్‌తో మంచి సంబంధాలను కొనసాగించడానికి రక్షణ పరికరాల సామర్థ్యాన్ని, టెక్నాలజీని భారత్‌కు బదిలి చేసి మిలిటరీ సామర్థ్యాన్ని బలోపేతం చేయాలని చూస్తోంది.

## వాణిజ్యం

## ఈ యేడాది చివరికల్లా ఓలా ఐపిఒ!

**ముంబై, జూన్ 11:** ఈ సంవత్సరం చివరలో ఓలా ఐపిఒ వచ్చే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి ఓలా ఎలక్ట్రిక్ పెట్టుబడిదారుల సమావేశాన్ని వచ్చే వారం నిర్వహించనుంది. భారతీయ ఇ-స్కూటర్ తయారీదారు సింగపూర్, యుఎస్‌ఎలోని పెట్టుబడిదారులతో ఒక బిలియన్ డాలర్ల ఐపిఒ కోసం చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆగస్టు నాటికి కంపెనీ ఐపిఒ కోసం రెగ్యులేటరీ పత్రాలను దాఖలు చేయాలని ఓలా 2023 చివరిలో ప్రారంభ పబ్లిక్ ఆఫర్ ద్వారా 600 మిలియన్ డాలర్ల నుంచి ఒక బిలియన్ డాలర్ల మధ్య సమీకరించాలని యోచిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ కంపెనీలో సాఫ్ట్‌బ్యాంకు, టెమాసెక్ వంటి విదేశీ పెట్టుబడిదారులకు వాటాలు ఉన్నాయి. రాబోయే రెండు వారాల్లో ఓలా వ్యవస్థాపకుడు భవిష్ అగర్వాల్ సింగపూర్, యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్ కింగ్‌డమ్‌లకు వెళ్లి పెట్టుబడిదారులను కలవనున్నారు. ఈ పర్యటనలో భవిష్ అగర్వాల్ బ్లాక్‌రోక్స్, సింగపూర్ సావరిన్ వెల్త్ ఫండ్ జిఐసి, టి రోవ్ ప్రైస్ వంటి మ్యూచువల్ ఫండ్స్ వంటి పెట్టుబడిదారులతో సమావేశమవుతారని కూడా నివేదిక తెలిపింది. ఇటీవల కంపెనీ ఐపిఒలో ప్రధాన మేనేజర్లలో ఒకరిగా బ్యాంకు ఆఫ్ అమెరికాను కూడా నియమించింది. అయితే బ్యాంకు ఆఫ్ అమెరికా కూడా ఓలా ఐపిఒ ప్లాన్‌లపై ఎలాంటి అధికారిక వ్యాఖ్యలను అందించలేదు. ఓలా తన ఐపిఒతో మార్కెట్ లీడర్‌గా అవతరించాలని యోచిస్తోంది. నెలకు దాదాపు 30వేల వాహనాలు విక్రయిస్తున్నట్లు కంపెనీ పేర్కొంది. ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న ఇ-స్కూటర్ తయారీదారు ప్రస్తుతం టివిఎస్ మోటార్స్, ఏథర్ ఎనర్జీ, హీరో ఎలక్ట్రిక్ వంటి పెద్ద కంపెనీలతో పోటీపడుతోంది.




## కస్టమర్లపై ఆన్‌లైన్ మింత్రా కొత్తరకం ఛార్జీలు

**ముంబై, జూన్ 11:** ఇ-కామర్స్ సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత షాపింగ్ సరళి పూర్తిగా మారిపోయిందనే చెప్పాలి. ఫ్యాషన్ విభాగమూ ఇందులో రాకెట్ వేగంతో దూసుకుపోతోంది. నచ్చని,లోపం ఉన్న ప్రొడక్టులు రిటర్న్‌ఇచ్చేందుకు ఆయా సంస్థలు గతంలో అంగీకరించాయి. కానీ కాలక్రమేణా అదికాస్తా రిప్లేస్‌మెంట్‌కు మారింది. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి డెలివరీ ఛార్జీలు, కన్వేయెన్స్ ఫీజు వసూళ్లకు సిద్ధమవుతు న్నాయి. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన బట్టలు, ఉత్పత్తులను రిప్లేస్ లేదా రిటర్న్ చేసేముందు ఇకపై మరోసారి ఆలోచించాల్సిన సమయం వచ్చింది. ఎందుకంటే ఇప్పుడు ఇ-కామర్స్ సైట్‌లు ఈ ఎక్స్ఛేంజీలు మరియు రిటర్న్‌లపై అనుకూల ఛార్జీలను అమలు చేస్తున్నాయి. దేశంలోని రెండు అతిపెద్ద ఇ-కామర్స్ సైట్ మింత్రా విలువతో సంబంధం లేకుండా ప్రతి ఆర్డర్‌పై 10ఛార్జీని అమలుచేసింది. అన్ రిజిస్టర్డ్ యూజర్స్, వెయ్యి కంటే తక్కువ ఆర్డర్ చేసే వారికి విధించే 99 రుసుముకి ఇది అదనం. మింత్రా వెబ్‌సైట్‌లో ఎఫ్ఎక్యూ విభాగంలో ఈ రుసుముపై కంపెనీ వివరణ ఇచ్చింది. 'సాంకేతిక నైపుణ్యం, బ్రాండ్ అగ్రిగేషన్, వినియోగదారుల మద్దతు మరియు ఎస్కలేషన్‌ల వంటి పోస్ట్-సేల్స్ సేవలను అందించడం కోసం మింత్రా సౌకర్యరుసుమును విధిస్తుంది. తద్వారా వివిధ ఖర్చులను తగ్గించుకుంటూ, సజావుగా సమర్థవంతమైన కస్టమర్ సేవను అందిస్తుంది అని పేర్కొంది. ఇ-కామర్స్ వెబ్‌సైట్‌వినియోగదారులు వారి రిటర్న్ ఆర్డర్ వాల్యూమ్‌ల థ్రెషోల్డ్‌ను అధిగమించడంపై మొదటగా కంపెనీ హెచ్చరిస్తుంది. అనంతరం ఈ ఛార్జీలు వసూలు చేస్తుంది. దీని తర్వాత వారికి 149చొప్పున అధికరుసుము వసూలుచేయబడుతుంది. అదనంగా కంపెనీ దాని రిటర్న్ విండోను 30 రోజుల నుంచి 14 రోజులకు తగ్గించింది.

## ముడి శనగల పప్పు తయారీకి నాఫెడ్!



**న్యూఢిల్లీ, జూన్ 11:** ప్రభుత్వం వద్ద భారీ మొత్తంలో శనగలు నిల్వలు ఉన్న కారణంగా వాటిని పప్పుగా మార్చి రిటైల్ మార్కెట్లో సరఫరా చేయాలని ఆలోచిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. నేషనల్ అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (నాఫెడ్) వద్ద ఉన్న నిల్వల్లో 20శాతం ముడి శనగలను పప్పుగా మార్చడం ద్వారా భారీ ఆదాయం సమకూరుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ప్రస్తుతానికి నాఫెడ్ వద్ద సుమారు 3.6మిలియన్ టన్నుల శనగలు నిల్వ ఉన్నాయి. ఇవి రికార్డుస్థాయిలో ఉత్పత్తి కావడం, అలాగే గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ సేకరణ ఎక్కువగా ఉండడం వల్ల శనగల నిల్వలు భారీ స్థాయిలో పేరుకున్నాయి. ఈ సంవత్సరం కూడా శనగల అధిక ఉత్పత్తి కారణంగా, వాటి ధరలు క్వింటాల్‌కు రూ.5,355 కనీస మద్దతు ధర కంటే తక్కువగా ఉండడంతో రైతులు తమ ఉత్పత్తులను ప్రభుత్వ సేకరణ ఏజెన్సీ నాఫెడ్‌కు విక్రయించారు. ప్రభుత్వ అధికారులు పేర్కొన్న దాని ప్రకారం, ముడి శనగలను రాష్ట్రాలకు కేటాయిస్తున్నాం. వారు దానిని మార్కెట్లో ముడి రూపంలో అందిస్తున్నారు. కానీ నాఫెడ్ ఇలా ముడి శనగలను కాకుండా వాటిని మిల్లుల ద్వారా పప్పు రూపంలోకి మార్చి బహిరంగ మార్కెట్లో లేదా రిటైలర్లకు విక్రయించాలని చూస్తున్నట్లు తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.